మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 16 సోమవారం | డిసెంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 91

Navabhoomi daily fallows..




## గేమ్ ఛేంజ్..!!

- జమిలిపై కేంద్రం అనూహ్య నిర్ణయం -
- బిల్లు ప్రతిపాదించే విషయంలో కేంద్రం సందిగ్ధం
- ఇప్పుడు బిల్లు ఆమోదించకపోతే మళ్లీ కుదరదు
- 20న ముగియనున్న శీతాకాల సమావేశాలు

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

కేంద్రం జమిలి దిశగా కసరత్తు చేస్తున్న వేళ అనూహ్య నిర్ణయం తీసుకుంది. జమిలి ఎన్నికల నిర్వహణకు వీలుగా కేంద్ర మంత్రివర్గం ఇప్పటికే జమిలి బిల్లు ఆమోదించింది. రెండు సభల్లోనూ జమిలికి సంబంధించి రెండు బిల్లుల ఆమోదం పైన ఇప్పటికే కేంద్రం కసరత్తు చేసింది. సభలో పరిస్థితికి అనుగుణంగా అవసరమైతే జేపీసీకి ఇచ్చేందుకు సిద్దమైందని తెలుస్తోంది. చివరి నిమిషం లో కేంద్రం ఆలోచన మారింది. ఇంతకీ ఏం జరుగుతోంది. కేంద్రం తాజా నిర్ణయంతో మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ నాయకత్వం మరో సంచలన నిర్ణయం తమ హాయంలోనే అమలు కావాలని కోరుకుంటోంది. అయోధ్య, ట్రిపుల్ తలాక్, మహిళా రిజర్వేషన్, ఆర్టికల్ 370 రద్దు, నూతన పార్లమెంట్ తరహాలోనే జమిలి ఎన్నికల రికార్డు తమ ఖాతాలోనే జమ కావాలని భావిస్తోంది. ఆ దిశగానే అడుగులు వేస్తోంది. రామనాథ్ గోవింద్ జమిలి ఎన్నికల పైన ఇచ్చిన నివేదిక ఆమోదించిన కేంద్రం.. తాజాగా జమిలి ఎన్నికల బిల్లును ఆమోదించింది. రేపు (సోమవారం) పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టేందుకు సిద్దమైంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసారు. కానీ, చివరి నిమిషంలో కేంద్రం అనూహ్య నిర్ణయం తీసుకుంది. మార్పు వెనుక జమిలి ఎన్నికల బిల్లుపై కేంద్రం చివరి నిమిషంలో వెనక్కి తగ్గిందా.. వ్యూహం మార్చిందా అనే ఆసక్తి కర చర్చకు తాజా నిర్ణయం కారణమవుతోంది. రేపు (సోమవారం) బిల్లు సభలో ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించిన కేంద్రం.. రేపటి లోక్‌సభ బిజినెస్‌లో బిల్లును పొందు పర్చింది. కానీ, ఇప్పుడు ఆకస్మికంగా చివరి నిమిషంలో లోక్‌సభ బిజినెస్‌లో నుంచి

## సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి హవా

- 95 శాతం సాగునీటి సంఘాలు ఏకగ్రీవం
- దాదాపు అన్ని స్థానాల్లోనూ గెలుపొందిన కూటమి నేతలు
- సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించిన వైసీపీ

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీలో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి హవా చాటింది. రాష్ట్ర వ్యాప్తంగా 6,149 సాగునీటి సంఘాలకు గాను 5,946 సంఘాలకు ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. వీటిలో 95 శాతానికి పైగా అధ్యక్ష ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దాదాపు అన్ని సంఘాలలో కూటమి నేతలు ఎన్నికయ్యారు. మరో 103 సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయి.

కొన్ని గ్రామాల్లో అధికార పార్టీ నేతల మధ్య అంతర్గత సమస్యలు, కూటమి నేతల మధ్య అభిప్రాయాల భేదాలతో పాటు కొన్ని చోట్ల వైసీపీ నేతలు రంగప్రవేశం చేయడంతో పలు ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలకు పోటీ అనివార్యమయింది. కొన్ని సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయి. శనివారం మొత్తం 6,149 సాగునీటి సంఘాలకు, 49,020 ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యులకు ఎన్నికలు జరిగాయి. ఆయా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు సాగునీటి సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు.

ఈ సాగునీటి సంఘాల అధ్యక్షులు డిస్ట్రిబ్యూటరీ

## తెలంగాణలో డేంజర్ బెల్స్!

- తెలంగాణలో విజృంభిస్తున్న డయాబెటిస్
- దేశంలోనే వేగంగా విస్తరిస్తున్న వ్యాధుల్లో తెలంగాణకు నాల్గోస్థానం
- వ్యాధి నిర్ధారణలో స్క్రీనింగ్ చేయించుకున్న వారిలో 14% మందికి వ్యాధి
- తమిళనాడు అత్యధికంగా 81లక్షల మంది డయాబెటీస్ పేషంట్లు
- మహారాష్ట్ర రెండో స్థానంలోనూ, కర్నాటక మూడో స్థానంలోనూ నిల్చింది..
- 4వస్థానంలో ఉన్న తెలంగాణలో 24.5లక్షల మంది వ్యాధిగ్రస్తులకు చికిత్స
- తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లోనే అత్యధికంగా వ్యాధిగ్రస్తులు

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

దేశంలో ప్రస్తుతం డయాబెటిస్ డేంజర్ బెల్స్ మోగిస్తున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. మారుతున్న జీవనశైలి విధానం కారణంగా దేశంలో చాలామంది దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. అలాంటి వాటిలో డయాబెటిస్ ఒకటి. దేశవ్యాప్తంగా డయాబెటిస్ రోగాల సంఖ్య రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో తాజా గణాంకాలు దేశంలో ఏ ఏ రాష్ట్రాలలో అత్యధికంగా డయాబెటిస్ బాధితులు ఉన్నారు అన్న విషయాలను వెల్లడించాయి. తెలంగాణా ప్రజలకు షాకింగ్ న్యూస్ ఈ క్రమంలో తెలంగాణా ప్రజలు షాక్ అయ్యే ఒక అధ్యయనం తాజాగా వెల్లడైంది. మధుమేహ బాధితుల సంఖ్య విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలలో నాలుగవ స్థానంలో నిలిచింది అని తాజా అధ్యయనం వెల్లడించింది. మధుమేహ వ్యాధి నిర్ధారణలో స్క్రీనింగ్ చేయించుకున్న వారిలో 14 శాతం మంది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధుమేహ వ్యాధిగ్రస్తులుగా మారారని, తాజాగా లోక్సభ ప్రవేశపెట్టిన నివేదికలో వెల్లడైంది. దేశంలో మధుమేహ బాధితులలో నాలుగవ స్థానంలో తెలంగాణా ఉంది. అత్యధికంగా తమిళనాడు రాష్ట్రంలో 80.90 లక్షల మంది రోగులు మధుమేహ వ్యాధిగ్రస్తులుగా నివేదించగా, మహారాష్ట్రలో 40 లక్షల మంది కి పైగా మదిమేహ వ్యాధిగ్ర స్తులు ఉన్నారు. ఆ తర్వాత స్థానంలో కర్ణాటక రాష్ట్రంలో 28 లక్షల మంది మధుమేహరోగులు ఉన్నట్టు తేలింది. ఇక తెలంగాణ రాష్ట్రంలో ఈ సంవత్సరం నవంబర్ వరకు 24. 5 లక్షల మంది మధుమేహ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్టు తేలింది. ఇలా దేశంలో తెలంగాణా నాలుగవ స్థానంలో ఉంది. తెలంగాణాలో డయాబెటిస్

## మనోజ్- మౌనిక పొలిటికల్ ఎంట్రీ?

- మనోజ్,మౌనిక రాజకీయాల్లో చేరుతున్నట్లు ప్రచారం
- పవన్‌తో సన్నిహితంగా ఉన్న మనోజ్ జనసేనలో చేరేందుకు ఆసక్తి
- పవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే పార్టీలో చేరనున్న మనోజ్
- భూమా కుటుంబ మద్దతుదారులకు సమాచారం
- వారి సమక్షంలో జనసేనలో చేరికపై ప్రకటన

2



**కర్నూలు-నవభూమిబ్యూరో**

మంచు ఇంట వ్యవహారాలు కొత్త టర్న్ తీసుకుంటున్నాయి. మోహన్ బాబు వివాదం సంచలనంగా మారింది. కేసులు..విచారణ.. బైండ్ ఓవర్లు చోటు చేసుకున్నాయి. ఆ తరువాత క్రమేణా వివాదం సర్దుమనిగింది. మనోజ్ తిరిగి సినిమా షూటింగ్‌లో బిజీ అయ్యారు. ఇదే సమయంలో మనోజ్ - మౌనిక దంపతులు సంచలన నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు. ఆళ్లగడ్డ వేదికగా తమ పొలిటికల్ ఎంట్రీ పైన ప్రకటన చేయనున్నట్లు ప్రచారం సాగుతోంది. పొలిటికల్ ఎంట్రీ మోహన్ బాబు నివాసంలో వివాదంతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరిగింది. మనోజ్ పై దాడి .. మోహన్ బాబు ఆస్పత్రిలో చేరిక...పోలీసు కేసులు...మీడియా పై దాడిలో మోహన్ బాబు పై హత్యాయత్నం కేసు నమోదు అయ్యాయి. ఈ వివాదం సర్దుమనిగింది. ఎవరి పనుల్లో వారు బిజీ అవుతున్నారు. ఈ సమయంలోనే మనోజ్ - మౌనిక ఇద్దరూ ఆళ్ళగడ్డకు వెళు న్నారు. వారిద్దరూ ఆళ్ళగడ్డకు భారీ కార్ల ర్యాలీతో బయల్దేరుతున్నారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న భూమా కుటుంబ మద్దతు దారులకు సమాచారం ఇచ్చారు. వారంతా ఆళ్ళగడ్డకు చేరుకుంటున్నట్లు తెలుస్తోంది. వీరితో సమావేశం ద్వారా మనోజ్ - మౌనిక కీలక ప్రకటనకు సిద్ధం అయినట్లు సమాచారం. వీరి పొలిటికల్ ఎంట్రీకి వేదికగా ఆళ్ళగడ్డను ఎంచుకున్నట్లు చెబుతున్నారు. గతంలోనే భూమా మౌనిక ఎన్నికల్లో పోటీ చేసే అంశం

## జర్నలిస్టులకు మోహన్‌బాబు క్షమాపణ

- యశోదాలో చికిత్స పొందుతున్న టీవీ9 జర్నలిస్టు రంజిత్‌కు పరామర్శ
- ఉద్దేశపూర్వకంగా దాడి చేయలేదు..కోపంతో ఉండి అలా ప్రవర్తించా
- త్వరగా కోలుకోవాలని సాయినాథుడిని కోరుకుంటున్నా
- జర్నలిస్టులందరికీ క్షమాపణ చెప్పాలని కోరిన రంజిత్..
- రంజిత్‌తో పాటు అందరికీ క్షమాపణలు చెప్పిన మోహన్‌బాబు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

జల్‌పల్లిలోని తన నివాసం వద్ద జరిగిన ఘటనపై సీనియర్ నటుడు మోన్ బాబు మరోసారి స్పందించారు. తాను ఉద్దేశపూర్వకంగా మీడియా ప్రతినిధిపై దాడి చేయలేదని తెలిపారు. జర్నలిస్టులకు ఆయన క్షమాపణలు చెప్పారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు రంజిత్‌ను మోహన్ బాబు, మంచు విష్ణు పరామర్శించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కుటుంబానికి క్షమాపణ చెప్పారు. గాయం బాధ ఏంటో తనకు తెలుసునని.. నీవు తొందరగా కోలుకోవాలని మోహన్ బాబు ఆకాంక్షించారు. ఉద్దేశపూర్వకంగా కొట్టలేదని జర్నలిస్టుతో అన్నారు. తన వల్ల జరిగిన తప్పిదానికి క్షమాపణలు చెబుతున్నానని అన్నారు. గాయం నుంచి తొందరగా బయట పడాలని షిరిడీ సాయినాథుడిని వేడుకుంటున్నా నన్నారు. కాగా, క్షమాపణలు తనకు కాదని.. జర్నలిస్టు సమాజానికి చెప్పాలని రంజిత్.. మోహన్ బాబును కోరారు. మీ దాడిలో గాయపడ్డ నాకు, మా సంస్థతోపాటు జర్నలిస్టు సమాజం అండగా నిలిచిందన్నారు.

ఈ క్రమంలో రంజిత్ తోపాటు జర్నలిస్టులంద రికీ మోహన్ బాబు క్షమాపణలు చెప్పారు. కాగా, జల్‌పల్లిలోని మోహన్ బాబు నివాసం వద్ద మంగళవారం(డిసెంబర్ 10) రాత్రి ఉద్రిక్తత చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తెలంగాణ అదనపు డీజీపీని కలిసిన అనంతరం మంచు మనోజ్.. మోహన్ బాబు నివాసానికి

## ఏపీలో తెలుగు యూనివర్శిటీ

- పొట్టి శ్రీరాములు పేరిట యూనివర్శిటీ ఏర్పాటుకు సీఎం నిర్ణయం
- తెలంగాణలో ఉన్న తెలుగు యూనివర్శిటీ పేరు మార్పు
- పొట్టి శ్రీరాములు యూనివర్శిటీ పేరు మార్పుపై చంద్రబాబు ఆవేదన
- దాంతో ఏపీలో పొట్టి శ్రీరాములు పేరిట యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన

2



సీఎం రేవంత్ ప్రకటనతో సీఎం చంద్రబాబు ఆవేదన.. ఊహించని సంచలన నిర్ణయం! తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో అనేక విషయాలలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళుతోంది. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ మార్క్ ఉండే విధంగా పలు కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది .ఇప్పటికే టీఎస్ ను టీజీ గా మార్చింది . ఇక గతంలో ఉన్న తెలంగాణ తల్లి రూపాన్ని మారుస్తూ సచివాలయంలో కొత్త తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించింది. ఆ యూనివర్సిటీ పేరు మార్చాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం అంతేకాదు నంది పేరుతో ఇచ్చే అవార్డులను గద్దర్ అవార్డులుగా మార్చాలని కూడా నిర్ణయించింది. ఇక ఇదే క్రమంలో తాజాగా పలు యూనివర్సిటీల పేర్లను కూడా మార్చాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఇక అందులో భాగంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును కూడా మార్చాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. పొట్టి శ్రీరాములు పేరు తొలగింపు నిర్ణయం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1985 డిసెంబర్ రెండవ తేదీన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు రెండు రాష్ట్రాలు విడిపోయిన నేపథ్యంలో ప్రస్తుతం మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ వైతాళికుడిగా పేరున్న సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటన చేశారు. రేవంత్ ప్రకటనపై చంద్రబాబు నిర్ణయం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. అయితే రేవంత్ రెడ్డి తీసుకున్న తాజా నిర్ణయం పైన ఏపీ సీఎం చంద్రబాబు

## బిగ్ బాస్-8 సీజన్ విన్నర్ నిఖిల్!

- ఓటింగ్ శాతంలో ముందంజలో ఉండటంతో నిఖిల్ బిగ్ బాస్-8గా విన్నర్
- రన్నరప్‌గా గౌతమ్ కృష్ణ..చివరిదాకా గట్టి పోటీ ఇచ్చిన గౌతం
- బిగ్ బాస్-8 సీజన్ గ్రాండ్ ఫినాలేకు ముఖ్య అతిథిగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్
- బిగ్‌బాస్ ట్రోఫీతో పాటు, రూ.55 లక్షల ప్రైజ్ మనీ,మారుతీ డిజైర్ కార్

2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలుగు రియాల్టీ షో బిగ్ బాస్-8 సీజన్ గ్రాండ్ ఫినాలే ఘనంగా ప్రారంభం అయింది. గత 105 రోజులుగా బిగ్ బాస్-8వ సీజన్ నిర్విరామంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. 15 మంది కంటెస్టెంట్లతో ప్రారంభమైంది ఈ షో. ఆ తర్వాత మెహబూబ్, హరితేజ, నాయని పావని, ముక్కు అవినాష్, గౌతమ్ కృష్ణ, రోహిణి, గంగవ్వ, టేస్టీ తేజ వంటి పాత కంటెస్టెంట్స్ వైల్డ్ కార్డు ద్వారా హౌస్‌లోకి రప్పించి ఈ షోని మరింత రక్తి కట్టించారు. ఆదివారం




## జకీర్ హుస్సేన్ కన్నుమూత

- అనారోగ్య కారణాలతో అమెరికా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- చాలా ఏళ్ల కిందటే శాన్‌ఫ్రాన్సిస్‌కోలో స్థిరపడిన జాకీర్ హుస్సేన్
- 2023లో పద్మవిభూషణ్,3 గ్రామీ అవార్డులందుకున్న జాకీర్
- చిన్న తనంలోనే సంగీత ప్రయాణాన్ని ప్రారంభించిన జాకీర్

2



**వాషింగ్టన్-నవభూమిబ్యూరో:** ప్రముఖ తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్(73) ఆదివారం కన్నుమూశారు. అంతకుముందు అనారోగ్య కారణాలతో ఆయన అమెరికాలోని ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూ ఆయన ఆదివారం తుది శ్వాస విడిచారు. చాలా ఏళ్ల క్రితమే అమెరికాకు వెళ్లిన జకీర్ హుస్సేన్.. అక్కడే స్థిరపడ్డారు. 'గత వారం రోజులుగా హృదయ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయనను ఆసుపత్రిలో చేర్పించాం. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యంపై మేమందరం తీవ్ర ఆందోళనతో ఉన్నాం' అని జాకీర్ హుస్సేన్ స్నేహితుడు, ఫ్లూటిస్ట్ రాకేశ్ చౌరాసియా అంతకుముందు తెలిపారు. కాగా, జాకీర్‌కు రక్తపోటు సమస్య ఉన్నట్లు సమాచారం. 9 మార్చి 1951న ముంబైలో జన్మించిన జకీర్ హుస్సేన్.. 2023లో పద్మవిభూషణ్, మూడు గ్రామీ అవార్డులతో సహా అనేక ప్రశంసలను అందుకున్న ప్రముఖ సంగీతకారుడు. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ సంగీత ప్రయాణం చిన్న వయస్సులోనే ప్రారంభమైంది. కేవలం 11 సంవత్సరాల వయస్సులో, ఆయన తన మొదటి సంగీత కచేరీని అమెరికాలో ప్రదర్శించారు. అమెరికాకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్..!" జకీర్ హుస్సేన్.. తొలి ఆల్బమ్, 'లివింగ్ ఇన్ ది మెటీరియల్ వరల్డ్,' 1973లో విడుదలైంది. జకీర్ హుస్సేన్ ప్రత్యేక ప్రతిభకు పేరుగాంచిన తవా, థాలీ వంటి వంటగది పాత్రలకు కూడా ఏదైనా చదునైన ఉపరితలాన్ని ఉపయోగించి లయల(సంగీతాన్ని)ను సృష్టిస్తారు. జాకీర్ హుస్సేన్ అల్లరక ఖురేషి 9 మార్చి 1951న భారతదేశంలోని ముంబైలో జన్మించారు . ఆయన మహిమ్‌లోని

## మరో వాయు 'గండం'

- ఏపీని వీడని వర్షాలు..రేపు మరో అల్ప పీడనం
- బంగాళాఖాతంలో వరుస అల్పపీడనాలు
- రానున్న 2రోజుల్లో భారీ వర్షాలు
- నెల్లూరు,ప్రకాశం,చిత్తూరు,తిరుపతి జిల్లాల్లో వర్షాలు

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీని వర్షాలు వీడటం లేదు. బంగాళాఖాతంలో వరుస అల్పపీడనాలు ఏర్పడుతున్నాయి. ఈ నెల 17న మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ప్రభావంతో రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అప్రమత్తం చేసింది.గత పది రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలతో పలు ప్రాంతాల్లో పంట దెబ్బతింది. తాజాగా మరో సారి వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. బంగాళాఖాతంలో అల్పపీడనాలు కొనసాగుతున్నాయి. సోమవారం ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. 2 రోజుల్లో మరింత బలపడి తమిళనాడు రాష్ట్ర తీరం వైపు ప్రయాణించనుంది. దీని ప్రభావంతో మంగళవారం, బుధవారాల్లో తమిళనాడు, ఏపీ లోని ఉమ్మడి ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి

## మోహన్‌బాబు ఎపిసోడ్‌లో బిగ్ ట్విస్ట్

**హైదరాబాద్-నవభూమి:** కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు ఎపిసోడ్‌లో ట్విస్ట్ కాదు బిగ్ ట్విస్ట్ కొనసాగుతోంది. మోహన్ బాబు నుంచి తాము ఎలాంటి స్టేట్‌మెంట్ రికార్డ్ చేయలేదని పోలీసులు స్పష్టం చేశారు. ఆయన మెడికేషన్‌లో ఉన్నట్లు తమకు సమాచారం అందించినట్లు పహడి షరీఫ్ పోలీసులు వెల్లడించారు. రెండు మూడు రోజుల్లో తానే విచారణకు వస్తానని పోలీసులకు మోహన్ బాబు చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు విచారణ సమయంలో తన గన్ సబ్ మిట్ చేస్తానంటూ పోలీసులకు మోహన్ బాబు హామీ ఇచ్చారు. అయితే మోహన్ బాబు ఎక్కడ ఉన్నాడో.. తమకు సమాచారం లేదని పహడి షరీఫ్ పోలీసులు ఆదివారం స్పష్టం చేయడం గమనార్హం. మంచు ఫ్యామిలీలో ఇటీవల కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా మోహన్ బాబు చిన్న కుమారుడు, హీరో మంచు మనోజ్ వ్యవహార శైలితో.. ఆ కుటుంబంలో వివాదాలు చోటు చేసుకున్నట్లు స్పష్టమైంది. దీంతో మంచు మోహన్ బాబు వర్సెస్ మంచు మనోజ్ అన్నట్లుగా పరిస్థితి మారింది. ఆ క్రమంలో చిన్న కుమారుడు మనోజ్‌ను ఉద్దేశించి మోహన్ బాబు ఆడియో క్లిప్ రిలీజ్ చేశారు. మరోవైపు జర్నలిస్ట్‌పై మోహన్ బాబు దాడి చేశారు. దీంతో ఆయనపై పహడి షరీఫ్ పోలీసులు హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. దాంతో ఆయన అరెస్ట్‌కు రంగం సిద్ధమైంది. ఆ తరుణంలో ముందస్తు బెయిల్ కోసం మోహన్ బాబు కోర్టును ఆశ్రయించారు. కానీ ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. ఇంతలో మోహన్ బాబు అనారోగ్యానికి గురి కావడం.. ఆసుపత్రిలో చేరడం చకచకా జరిగిపోయాయి. మరోవైపు మోహన్ బాబు అజ్ఞాతంలోకి వెళ్లారంటూ ఓ ప్రచారం అయితే శనివారం ఉదయం జోరందుకొంది. దీంతో తాను అజ్ఞాతంలోకి వెళ్లలేదని.. ఇంట్లోనే చికిత్స పొందుతున్నానని మోహన్ బాబు.. తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు.



## తెలంగాణలో చలి పులి పంజా..



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. ఉదయం, రాత్రి వేళల్లో చలిపులి పంజా విసురుతోంది. కొన్ని ప్రాంతాల్లో రికార్డు స్థాయిల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సింగిల్ డిజిట్‌కే ఉష్ణోగ్రతలు పరిమితం అవుతున్నాయి. పెరిగిన చలి తీవ్రతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే ఛాన్స్ ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు సూచిస్తున్నారు. తెలంగాణలో చలి పులి పంజా విసురుతోంది. ఉన్నట్లుండి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రజలు గజ గజ వణికిపోతున్నారు. పెరిగిన చలి తీవ్రతతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటే ప్రజలు జంకుతున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా శుక్రవారం రాత్రి సాధారణం కన్నా 5.5 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోనే తక్కువగా బేల గ్రామంలో 6.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డ్ అయింది. భీంపూర్ మండలం అర్లిలో 6.9 డిగ్రీల సెల్సియస్, పిప్పల్‌ధరి 7.1 డిగ్రీల సెల్సియస్, భరంపూర్ 7.1 డిగ్రీల సెల్సియస్, జైనథ్ మండల కేంద్రం 7.2 డిగ్రీల సెల్సియస్ , రామ్‌నగర్ 7.2 డిగ్రీల సెల్సియస్, బజార్‌హత్నూర్ మండల కేంద్రం 7.4, సోనాల 7.4 డిగ్రీల సెల్సియస్, నేరడిగొండ మండల కేంద్రం 7.8 డిగ్రీల సెల్సియస్, ఆదిలాబాద్ అర్బన్ 8.1 డిగ్రీల సెల్సియస్, లోకారి(కె) 8.9 డిగ్రీల సెల్సియస్, కుమురం భీం జిల్లా సిర్పూర్(యు) 6.7 డిగ్రీల సెల్సియస్, కెరమెరి 8.5, పెంబి 9.3 డిగ్రీల సెల్సియస్, కుభీర్ 9.8, కామారెడ్డి జిల్లా జుక్కల్ 9.4 డిగ్రీల సెల్సియస్, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లో 9.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక హైదరాబాద్ నగరంలోనూ కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 14 డిగ్రీల సెల్సియస్‌కు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో చలిపులి పంజా విసురుతోంది. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే ఛాన్స్ ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా ఆదిలాబాద్, అసిఫాబాద్ జిల్లాలో చలి తీవ్రత పెరుగుతుందని చెప్పారు. ఈ మేరకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. వేడి ఆహారం మాత్రమే తీసుకోవాలని.. వెచ్చని ఉన్ని దుస్తులు ధరించాలని చెబుతున్నారు.

## 14 ఏళ్లకు దక్కిన న్యాయం.. యాక్సిడెంట్ బాధిత కుటుంబానికి రూ.1.99 కోట్ల పరిహారం



**హైదరాబాద్-నవభూమి:** రోడ్డు ప్రమాదంలో 14 ఏళ్ల క్రితం వ్యక్తి ప్రాణాలు కోల్పోగా.. అతడి కుటుంబానికి ఇప్పుడు న్యాయం దక్కింది. హైకోర్టు లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ చొరవతో జాతీయ లోక్ అదాలత్‌లో వారికి పరిహారం అందింది. రూ.1.99 కోట్ల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. దీంతో బాధిక కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యాక్సిడెంట్ బాధిత కుటుంబానికి 14 ఏళ్ల తర్వాత న్యాయం దక్కింది. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి చనిపోగా.. అతడి భార్య, కూతురికి పరిహారం అందింది. జాతీయ లోక్‌అదాలత్‌లో వారి కేసుకు పరిష్కారం లభిచింది. హైకోర్టు లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ చొరవతో రూ.1.99 కోట్ల పరిహారం అందింది. వివరాల్లోకి వెళితే.. నగారానికి చెందిన నంద కిశోర్ రెడ్డి అనే వ్యక్తి 2010లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. లారీ యాక్సిడెంట్‌లో ఆయన కన్నుమూశాడు. కాగా.. భర్త మృతికి కారణమైన లారీ యజమాని నుంచి నంద కిశోర్ రెడ్డి భార్య పరిహారం కోరారు. రూ.2 కోట్ల పరిహారం కోసం మోటారు వాహనాల ప్రమాద కేసుల ట్రిబ్యునల్‌లో భార్య పి.శ్వేత, కుమార్తె సుదీక్షణ్ నందినీరెడ్డిలు పిటిషన్ ఫైల్ చేశారు. ఈ పిటిషన్‌పై సుదీర్ఘ కాలం విచారణ అనంతరం ట్రిబ్యునల్ ఈ ఏడాది జూన్‌లో రూ.1.08 కోట్ల పరిహారం చెల్లించాలని లారీ యజమాని, బజాజ్ ఇన్సూరెన్స్ తదితరులకు ఆదేశిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుపై బాధితులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో లోక్‌అదాలత్ నిర్వహించగా.. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద, మాజీ న్యాయమూర్తి జస్టిస్ జి.శ్రీదేవిలతో కూడిన ధర్మాసనం కేసును విచారణ చేపట్టి పరిష్కరించింది. ఇరుపక్షాల మధ్య రాజీకుదిర్చిన ధర్మాసనం బాధితులకు రూ.1.99 కోట్లు ఇచ్చేందుకు పరిష్కారం చూపింది. ఈమేరకు చెక్కును పరిహారంగా బాధితులకు ప్రకటించింది. ఈ మొత్తాన్ని న్యాయమూర్తుల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేసినట్లు హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యదర్శి ఎం.శాంతివర్ధని వెల్లడించారు. కమిటీ ఛైర్మన్ జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి సూచనల మేరకు నిర్వహించిన లోక్‌అదాలత్‌లో శనివారం 225 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు.

ఇందులో మోటారు వాహనాల యాక్ట్ కింద 169 కేసులతోపాటు బాధితులకు పరిహారం, సిటీ సివిల్ కోర్టు అప్పీళ్లు, కుటుంబ వివాదాలను పరిష్కరించి రూ.15.93 కోట్ల పరిహారాన్ని 1,100 మంది బాధితులకు అందజేసినట్లు చెప్పారు. కాగా, యాక్సిడెంట్ కేసులో దాదాపు 14 ఏళ్ల తర్వాత న్యాయం దక్కిందని బాధిత కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో 11.56 లక్షల కేసులు పరిష్కారమైనట్లు రాష్ట్ర న్యాయసేవాధికార సభ్య కార్యదర్శి వెల్లడించారు.

## అల్లు అర్జున్ కేసు విచారణలో 'వకీల్ సాబ్' సీన్ రిపీట్.. హైకోర్టులో నవ్వులు పూయించిన న్యాయవాది నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్-నవభూమి:** అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. సంధ్య థియేటర్ ఘటనలో ఆయన్ను అరెస్ట్ చేయగా.. ఆ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యారు. కాగా, బెయిల్ పిటిషన్‌పై వాదనల సందర్భంగా కోర్టులో నవ్వులు పూశాయి. పోలీసుల రిమాండ్ రిపోర్టును ప్రస్తావిస్తూ.. అల్లు తరపు న్యాయవాది నిరంజన్ రెడ్డి లాజిక్ మాట్లాడటంతో న్యాయస్థానంలో జడ్జి సహా, న్యాయవాదులు నవ్వుకున్నారు.

పుష్ప 2 మూవీ బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో హీరో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం (డిసెంబర్ 13) మధ్యాహ్నం ఆయన అరెస్ట్.., ఆ తర్వాత నాంపల్లి కోర్టుకు తరలింపు.., న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించటం.., ఇంతలో హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయటం వంటి నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. కాగా, హైకోర్టులో పిటిషన్ విచారణ సందర్భంగా అల్లు అర్జున్ తరపు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు నవ్వులు తెప్పించాయి. వకీల్ సాబ్ మూవీలోని కోర్టు సీన్ రిపీట్ అయ్యింది.

ఆ మూవీలో సూపర్ ఉమెన్ భలే పాపులర్ అవుతుంది. వకీల్ సాబ్ పవన్ కోర్టులో కేసు గెలవడానికి సూపర్ ఉమెన్ కారణం. ఆమె పెట్టిన తప్పుడు కేసుని హీరో పవన్ వాదించే తీరు ఫన్‌గా అనిపిస్తుంది. సీన్‌లో భాగంగా.. 'అల్వాల్‌లో ఉన్న ఫంక్షన్ హాల్ నుంచి మెయినాబాద్ పోలీస్ స్టేషన్‌కి 15 నిమిషాల్లో వచ్చేశావమ్మా..' అని వకీల్ సాబ్ అన్నప్పుడు.. 'సార్ అంత పెద్ద సంఘటన జరిగింది కదా.. ఏదైతే అదయ్యిందని జెట్ స్పీట్‌తో వచ్చేశా' అని ఆమె చెప్పడం... వకీల్ సాబ్ వావ్.. అని వెటకారంగా అనడం థియేటర్‌లో నవ్వులు పూయిస్తింది. తాజాగా అల్లు అర్జున్ కేసు విచారణ సందర్భంగా ఆయన తరపు న్యాయవాది నిరంజన్ రెడ్డి దాదాపు ఆ సీన్‌ను గుర్తు చేశారు. ఈ కేసులో పోలీసుల రిమాండ్ రిపోర్టుపై వాదనలు వినిపిస్తూ.. పోలీసుల నిర్లక్ష్యంతోనే ఘటన జరిగిందన్నారు. థియేటర్‌లో మూవీ చూసే సమయంలో అల్లు అర్జున్ బాల్కనీలో ఉన్నారని చెప్పారు. పోలీసులు కూడా ఆయన్ను చూడటానికే బాల్కనీలోకి వెళ్లారని.. బందోబస్తును పక్కన పెట్టారని అన్నారు.' రిమాండ్ రిపోర్టులో చెప్పినట్లు.. థియేటర్ గ్రౌండ్ ఫ్లోర్‌లో జరిగిన తొక్కిసలాటలో బాధిత మహిళ, చిన్నారి ఏడుపు వినిపించింది. దీంతో వెంటనే ఫస్ట్ ఫ్లోర్‌లో ఉన్న పోలీసులు గ్రౌండ్ ఫ్లోర్‌కు వచ్చారు. దీనర్థం గ్రౌండ్ ఫ్లోర్‌లో తొక్కిసలాట జరగుతున్న సమయంలో అక్కడ పోలీసులు లేరు. వారు కూడా అల్లు అర్జున్‌ను చూసేందుకు ఫస్ట్ ఫ్లోర్‌కు వెళ్లారు. రిపోర్టులో మాత్రం అంత క్రౌడ్‌లో తొక్కిసలాట జరుగుతుండగా.. మహిళ, చిన్నారుల అరుపులు విని కిందకు వచ్చినట్లు రాశారు.' అని న్యాయవాది నిరంజన్ రెడ్డి అనటంతో కోర్టులో నవ్వులు పూశాయి. పోలీసులు బందోబస్తు వదిలేసి అల్లు అర్జున్‌ను చూసేందుకు ఫస్ట్ ఫ్లోర్‌కు వెళ్లటంతోనే ఘటన జరిగిందని... దాంట్లో అల్లు అర్జున్ తప్పు లేదని పోలీసుల నిర్లక్ష్యం కనిపిస్తోందని అన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. కాగా, లాయర్ వాదనల వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక హైకోర్టు బెయిల్ మంజూరు చేయటంతో అల్లు అర్జున్ ఇవాళ ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. మధ్యంతర బెయిల్ కాపీని జైలు సూపరింటెండ్‌కు అందజేయడంతో ఆ వెంటనే ఆయన్ను విడుదల చేశారు. చంచల్‌గూడ జైలు వెనుక గేటు నుంచి పోలీసులు ఆయన్ను పంపించారు. ఎస్కార్ట్ వాహనం ద్వారా అల్లు అర్జున్ గీతా ఆర్ట్స్ కార్యాలయానికి చేరుకున్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి హవా

(1వపేజీ తరువాయి)కమిటీల అధ్యక్షులను ఎన్నుకుంటారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో మొత్తం 29 సాగునీటి సంఘాలనూ టీడీపీ ఏకగ్రీవంగా దక్కించుకుంది. పలు గ్రామాల్లో కూటమి నేతల మధ్య ఘర్షణల కారణంగా ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. దీంతో ఆ ప్రాంతాల్లో ఎన్నిక వాయిదా వేశారు.

కూటమిలో భాగస్వామిగా ఉన్న బీజేపీ ఈ సాగునీటి సంఘాల ఎన్నికల్లో సంతృప్తి స్థాయిలో స్థానాలు దక్కించుకుంది. ఈ మేరకు బీజేపీ ప్రకటన విడుదల చేసింది. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రాతినిధ్యం వహిస్తున్న నరసాపురం పార్లమెంట్ పరిధిలో 50 సంఘాల్లో, ఎంపీ సీఎం రమేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న అనకాపల్లి నియోజకవర్గ పరిధిలో 30 సంఘాల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు కొన్ని స్థానాల్లో గెలుపొందారని పార్టీ తెలిపింది. అలానే శ్రీసత్యసాయి, విజయనగరం, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ఒంగోలు, బాపట్ల, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు. అనంతపురం, అన్నమయ్య, వైఎస్ఆర్, నంద్యాల, కర్నూలు జిల్లాల్లోనూ పలు సంఘాల్లో బీజేపీ నేతలు గెలుపొందారు. పార్టీ తరపున ఎన్నికైన వారిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అభినందించారు. కాగా, సాగునీటి సంఘాల ఎన్నికలను వైసీపీ బహిష్కరించింది.

# రెచ్చిపోయిన ప్రేమోన్మాది..

ఏలూరు-నవభూమి: దేశవ్యాప్తంగా ఆడవారిపై ప్రతి నిత్యం దాడులు జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలు, హత్యాచారాలు చేస్తూ కామాంధులు రెచ్చిపోతున్నారు. చిన్నా, పెద్దా, ముసలి అనే తేడా లేకుండా వారిపై లైంగిక దాడులకు తెగబడుతున్నారు. మరోవైపు ప్రేమ, పెళ్లి పేరుతో ప్రేమోన్మాదులు పేట్రేగిపోతున్నారు. ఒప్పుకోకపోతే దాడులు చేస్తూ ప్రాణాలు తీస్తున్నారు. యాసిడ్ దాడులు, కత్తులతో చెలరేగిపోతున్నారు. ప్రేమోన్మాదులు ఎప్పుడు ఎటు నుంచి వచ్చి దాడి చేస్తారోనని యువతులు భయాందోళనకు గరవుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో యువతులకే కాదు.. వారి కుటుంబసభ్యులకు ప్రమాదం పొంచి ఉంటుంది. వారిపైనా కేటుగాళ్లు దాడి చేస్తూ ప్రాణాలు తీసేస్తున్నారు.

తాజాగా అటువంటి ఘటనే ఒకటి ఏలూరు జిల్లాలో వెలుగు చూసింది. కుమార్తె వెంట పడొద్దని హెచ్చరించిన ఓ తండ్రిపై ప్రేమోన్మాది రెచ్చిపోయాడు. బిడ్డను వేధించవద్దని చెప్పిన పాపానికి బాలిక తండ్రిపై ఉన్మాది కత్తితో దాడికి తెగబడ్డాడు. అత్యంత దారుణంగా పొడిచి ప్రాణాలు తీశాడు. ఈ ఘటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఏలూరు రామకృష్ణాపురం రైల్వే బ్రిడ్జి 39వ పిల్లర్ వద్ద శనివారం ఓ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో సంచలన విషయాలను పోలీసులు గుర్తించారు. హతుడు ఆటో డ్రైవర్ షేక్ వెంకట కనకరాజు అలియాస్ బెగ్గర్ రాజుగా పోలీసులు నిర్ధరించారు. వెంకటాపురం ప్రాంతానికి చెందిన కార్తీక్ అనే యువకుడు హత్యకు పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా కళ్లు బైర్లు కమ్మే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏలూరు రామకృష్ణాపురం ప్రాంతంలో వెంకట కనకరాజు అలియాస్ బెగ్గర్ రాజు అనే ఆటోడ్రైవర్ కుటుంబసభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. అయితే అదే ప్రాంతానికి చెందిన కార్తీక్ అనే యువకుడు రాజు కుమార్తె (మైనర్)ను ప్రేమ, పెళ్లి పేరుతో వేధించడం మ్మొదలుపెట్టాడు. నెలలు తరబడి అతను వెంటపడినా బాలిక మాత్రం ఒప్పుకోలేదు. ఎక్కడికి వెళ్లినా వెంటపడుతూ వేధిస్తుండడంతో తట్టుకోలేక విషయాన్ని తండ్రికి చెప్పింది. దీంతో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ తలెత్తింది. ఆ తర్వాత కార్తీక్ కుటుంబం వెంకటాపురం ప్రాంతానికి వెళ్లిపోయింది.

అయితే ప్రాంతం మారినా నిందితుడు మాత్రం రామకృష్ణాపురానికి తరచూ వస్తూ బాలికను వేధించేవాడు. ఇదే క్రమంలో ఈనెల 13న మళ్లీ బాలిక ఉంటున్న ప్రాంతానికి నిందితుడు కార్తీక్ వచ్చాడు. పెళ్లి చేసుకోవాలంటూ బాలికను వేధించడం మ్మొదలుపెట్టాడు. ఇది గమనించిన కనకరాజు వెంటనే అతన్ని మందలించాడు. తన కుమార్తె వెంట పడొద్దని హెచ్చరించాడు. ఇద్దరి మధ్య వాగ్వాదంతో కోపోద్రిక్తుడైన కార్తీక్.. తన వెంట తెచ్చుకున్న కత్తితో బాలిక తండ్రిపై దాడికి తెగబడ్డాడు. గొంతుపై పలుమార్లు పొడిచి హత్యా చేశాడు. అనంతరం మృతదేహాన్ని రైల్వే ఓవర్ బిడ్జి 39వ పిల్లర్ వద్ద పడేశాడు. కాగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనంగా సృష్టిస్తోంది.

## 'మహా' మంత్రివర్గ విస్తరణ... 39 మంది ప్రమాణస్వీకారం

**ముంబై-నవభూమి:** మహారాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ సారథ్యంలోని 'మహాయుతి' ప్రభుత్వంలో కొత్తగా 39 మంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బీజేపీ నుంచి 19 మంది, 11 మంది షిండే శివసేన నుంచి, తొమ్మిది మందిని ఎన్‌సీపీ నుంచి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. నాగపూర్‌లోని రాజ్‌భవన్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గవర్నర్ సీపీ రాధాకృష్ణ కొత్త ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయుంచారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. డిసెంబర్ 5న ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవిస్, ఉపముఖ్యమంత్రులుగా అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండే ప్రమాణం చేశారు. అనంతరం తొలిసారి ఆదివారం మంత్రివర్గ విస్తరణ జరిగింది.

బీజేపీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే, రాధాకృష్ణ విఖే పాటిల్, ఆశిష్ షెలార్, చంద్రకాంత్ పాటిల్, గిరీష్ మహాజన్, గణేష్ నాయక్ పాల్గొన్నారు.

## ముగ్గురిని బలితీసుకున్న ఇంటిస్థలం

**కాకినాడ-నవభూమి:** సామర్లకోట మండలం వేట్లపాలెంలో దారుణ ఘటన వెలుగు చూసింది. ఓ ఇంటి స్థలం వివాదం ముగ్గురి ప్రాణాలను బలితీసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురిని ప్రత్యర్థులు కత్తులతో దారుణంగా నరికి చంపారు. వేట్లపాలెం గ్రామం దళితపేటకు చెందిన బచ్చల, కార్దాల అనే రెండు కుటుంబాల మధ్య ఓ ఇంటి స్థల విషయమై ఎప్పటి నుంచో వివాదం నడుస్తోంది. ఆ స్థలం మాదంటే మాదని ఇరు కుటుంబాల సభ్యులు గత కొంతకాలంగా గొడవలకు దిగుతున్నారు. పలుమార్లు ఘర్షణలు పడ్డారు. అయితే అదే స్థలంలో ఇల్లు నిర్మించేందుకు ఓ వర్గంవారు ఇవాళ (ఆదివారం) పనులు ప్రారంభించారు. అయితే మరోవర్గం వారు దీనికి అడ్డుపడ్డారు. పనులు నిలివేయాలంటూ గొవడకు దిగారు. ఈ నేపథ్యంలో తాజాగా ఇవాళ రాత్రి మరోసారి వివాదం చెలరేగింది. ఇది కాస్త చిలికిచిలికి గాలివానలా మారి ఇరువర్గాలు దాడులకు దిగాయి. ఒకరిపై మరొకరు పిడిగుద్దులు కురిపించుకున్నారు. అనంతరం రాళ్లు, కర్రలతో దాడులు చేసుకున్నారు. కార్దాల కుటుంబాన్ని హతమార్చడమే లక్ష్యంగా బచ్చల కుటుంబ సభ్యులు విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. కత్తులు, ఇనుప రాడ్లతో కార్దాల కుటుంబ సభ్యులపై దాడికి తెగబడ్డారు. ప్రత్యర్థుల దాడిలో కార్దాల ప్రకాశం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

## ఏపీలో తెలుగు యూనివర్శిటీ

(1వపేజీ తరువాయి)తాజాగా స్పందించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన సంచలన నిర్ణయాన్ని ప్రకటించారు. పొట్టి శ్రీరాములు పేరు మార్పుపై చంద్రబాబు ఆవేదన హైదరాబాద్ లో ఉన్న తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టిన పొట్టి శ్రీరాములు పేరును మార్చే పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి పేరు మార్చడం పైన ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం తనకు బాధను కలిగించిందనే అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేశారు. సంచలన నిర్ణయం ప్రకటించిన చంద్రబాబు ఇక త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొట్టి శ్రీరాములు పేరుతో తెలుగు యూనివర్సిటీని కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాటు చేస్తామని ఆ మహనీయుని పేరు చిరస్థాయిగా ఉండేలా చూస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసిన తర్వాతనే ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం ఎగసిందని చంద్రబాబు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నంతకాలం పొట్టి శ్రీరాములు పేరు స్థాయిగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## గేమ్ ఛేంజ్..!!

(1వపేజీ తరువాయి)ఆ రెండు బిల్లులను తొలగించింది. దీనిపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నెల 20వ తేదీతో పార్లమెంట్ వర్షాకాల సమావేశా లు ముగియనున్నాయి. దీంతో, ముందుగా చెప్పినట్లుగా రేపు బిల్లును సభలో ప్రవేశ పెట్టకపోతే.. ఈ సమావేశాల్లో ఇక బిల్లు పెట్టే అవకాశం లేదనే అంచనాలు వ్యక్తం అవుతు న్నాయి. అయితే, కేంద్రం ఇంతగా కసరత్తు చేసి ఇప్పుడు అజెండా నుంచి బిల్లులను ఎందుకు తప్పించిందనేది అంతు చిక్కని విషయంగా మారుతోంది.

వాట్ నెక్స్ట్ రేపు బిల్లు ప్రతిపాదించే విషయంలో కేంద్రం ఎందుకు సందిగ్ధంలో పడిందనేది ఇతర పార్టీల్లో చర్చ మొదలైంది. కేంద్రం అన్ని లెక్కలు వేసుకొని.. ఆమోదానికి రంగం సిద్ధం చేసుకున్న తరువాతనే కేబినెట్‌లో బిల్లు ఆమోదించారు. పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టేందుకు ముహూర్తం ఖరారు చేసారు. కానీ, కేంద్రం రేపటి అజెండా నుంచి బిల్లులను తప్పించటంతో.. చివరి నిమిషంలో ఆర్టికల్ 370 రద్దు సమయంలో చేసిన విధంగా ఏదైనా షాక్ ఇస్తుందా.. లేక, జమిలి అమలు ఆలోచనలో మార్పు వచ్చిందా అనేది స్పష్టత రావాల్సి ఉంది.

## తెలంగాణలో డేంజర్ బెల్స్!

(1వపేజీ తరువాయి)వ్యాప్తికి కారణాలివే తెలంగాణ జనాభాలో దాదాపు 40 శాతం మంది హైదరాబాద్ నగరంలోనూ ఆ చుట్టుపక్కల ప్రాంతాలలోనూ నివసిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోనే అధిక సంఖ్యలో మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నట్టుగా తేలింది. పట్టణీకరణ అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జంక్ ఫుడ్స్ ఇవి ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రవేశించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో సైతం మధుమేహం వ్యాప్తి పెరుగుతుంది కేసులో నిందితులు అరెస్ట్.. కేసులో కీలక మలుపులు..తెలంగాణాలో ఆందోళనకరంగా డయాబెటిస్ తెలంగాణ రాష్ట్రంలో 2019 మరియు 2021 మధ్య నిర్వహించిన తాజా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే రాష్ట్రంలోని పురుషులలో 13.8 శాతం మరియు మహిళల్లో 10.2 శాతం మధుమేహ వ్యాధిగ్రస్తులుగా ఉన్నట్టుగా వెల్లడించింది. ఇక తాజాగా మధుమేహ వ్యాధిగ్రస్తులు పెరగటం ఆందోళన కలిగిస్తుంది.

## జర్నలిస్టులకు మోహన్‌బాబు క్షమాపణ

(1వపేజీ తరువాయి)చేరుకోగా సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. భద్రతా సిబ్బంది గేట్లు తీయకపో వడంతో మనోజ్ అక్కడి భద్రతా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గేట్లు తీసుకుని లోపలికి దూసుకెళ్లారు. మనోజ్ తోపాటు జర్నలిస్టులు కూడా మోహన్ బాబు ఇంట్లోకి వెళ్లారు. దీంతో తీవ్ర అసహనానికి గురైన మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాక, కొందరు మీడియా ప్రతినిధులపై చేయి చేసుకున్నారు. మైక్ తో కొట్టడంతో ఓ జర్నలిస్టుకు తీవ్ర గాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు పోలీసులు.

## బిగ్ బాస్-8 సీజన్ విన్నర్ నిఖిల్!

(1వపేజీ తరువాయి)అన్నపూర్ణ స్టూడియోలో గ్రాండ్ ఫినాలే ఘనంగా జరిగింది. సీజన్ చివరి దశకు చేరుకునే సరికి టాప్-5లో అవినాష్, గౌతమ్ కృష్ణ, నబీల్ అఫ్రిది, నిఖిల్, ప్రేరణ నిలిచారు. వీరిలో నిఖిల్ , గౌతమ్ కృష్ణలు ఫైనల్‌కు చేరారు. చివరకు బిగ్ బాస్-8 సీజన్ విన్నర్‌గా నిఖిల్ నిలిచారు. షో మొదటి నుంచి కూడా తన గేమ్‌తో అదరగొట్టిన నిఖిలే విజేతగా నిలిచాడు. ఓటింగ్ శాతంలో ముందంజలో ఉండటంతో నిఖిల్ బిగ్ బాస్-8గా విన్నర్ కాగలిగాడు. గౌతమ్ కృష్ణ, నిఖిల్‌కు గట్టి పోటీనిచ్చాడు. ఒకనొక దశలో గౌతమ్ కృష్ణనే విన్నర్ అనే ప్రచారం కూడా జరిగింది. కానీ ఓటింగ్ శాతం నిఖిల్‌కు ఎక్కువగా ఉండటంతో, అతనే విజేతగా నిలిచాడు. గౌతమ్ కృష్ణ రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. బిగ్ బాస్-8 సీజన్ గ్రాండ్ ఫినాలేకు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అతని చేతుల మీదుగానే నిఖిల్ బిగ్ బాస్-8 సీజన్ విన్నర్ టైటిల్‌ను అందుకోవడం జరిగింది. నిఖిల్ విన్నర్ కావడంతో ఆయన అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. నిఖిల్ బిగ్‌బాస్ ట్రోఫితో పాటు, రూ.55 లక్షలు రూపాయిలు ప్రైజ్ మనీ కూడా అందుకున్నారు.

## జకీర్ హుస్సేన్ కన్నుమూత

(1వపేజీ తరువాయి)సెయింట్ మైఖేల్స్ ఉన్నత పాఠశాలలో చదివారు. ముంబైలోని సెయింట్ జేవియర్స్ కళాశాల నుంచి పట్టభద్రుడయ్యారు.

## మరో వాయు'గండం'

(1వపేజీ తరువాయి)జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నెల 17న అండమాన్ పరిసరాల్లో మరో అల్పపీడనం ఏర్పడ వచ్చని మరో హెచ్చరిక జారీ అయింది. ఇటు రాష్ట్రంలో ఇప్పటికే చలి గాలుల తీవ్రత పెరిగింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో 16 డిగ్రీల కంటే దిగువన నమోదు అయ్యాయి. సోమ, మంగళవారాల్లో అరకు, సాలూరు తదితర ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు పది డిగ్రీల కంటే తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈశాన్య రుతు పవనాలు చురుకుగా కదులుతుండటంతో వరుసగా అల్పీ పీడనా లు ఏర్పడుతున్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు. వీటి ప్రభావంతో ఈ నెల చివరి వరకు ఏపీ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు.

## మనోజ్- మౌనిక పొలిటికల్ ఎంట్రీ?

(1వపేజీ తరువాయి)పైన చర్చ జరిగింది. అయితే, గత ఎన్నికల్లో భూమా అఖిల ప్రియ టీడీపీ నుంచి ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గెలుపొందారు. మౌనిక వివాహం చేసుకోవటంతో రాజకీయ ఎంట్రీ నిలిచిపోయింది. కాగా, తాజా వివాదంతో తాము రాజకీయంగా బలపడాలని ఈ ఇద్దరూ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ నుంచే తమ పొలిటికల్ ఇన్నింగ్స్ ను ప్రారంభించాలని డిసైడ్ అయినట్లు సమాచారం. జనసేనలో ఎంట్రీ మౌనిక - మనోజ్ ఇద్దరూ జనసేనలో చేరేందుకు సిద్దమైనట్లు భూమా మద్దతు దారుల్లో కర్నూలు జిల్లాలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. గతంలో మోహన్ బాబు టీడీపీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పని చేసారు.

అటు మౌనిక సోదరి అఖిల టీడీపీ ఎమ్మెల్యేగా ఉండటంతో.. జనసేన వైపు ఈ ఇద్దరు ఆసక్తిగా ఉన్నట్లు చెబుతున్నారు. మనోజ్ తొలి నుంచి పవన్‌తో సన్నిహితంగానే ఉంటున్నారు. అలాగే మనోజ్ పట్ల పవన్ కల్యాణ్ ఎంతో స్నేహపూ ర్వకంగా ఉంటారు. దీంతో, ఇద్దరూ జనసేన నుంచి రాజకీయ ప్రయాణం చేస్తున్నట్లుగా రేపు (సోమవారం) ప్రకటన చేస్తారనే ప్రచారం సాగుతోంది. త్వరలోనే పవన్ సమక్షంలో జనసేనలో చేరుతారనే వాదన వినిపిస్తోంది. దీంతో, నిజంగా ఈ ఇద్దరూ పొలిటికల్ ఎంట్రీ ఇస్తారా.. రాజకీయంగా ఏం చేయబోతున్నారనే ఆసక్తి ఇప్పుడు సినీ, పొలిటికల్ ఇండస్ట్రీలో కనిపిస్తోంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్ సోమవారం 16, డిసెంబర్, 2024



## సంపన్నులపై పన్నులు పెంచండి

**న్యూఢిల్లీ-నవభూమి:**భారత్‌లో ఆర్థిక అసమానతలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ధనవంతులపై ఎక్కువ పన్నులు విధించాలని ఫ్రెంచ్ ఆర్థికవేత్త, 'కాపిటల్ ఇన్ ది ట్వెంటీ ఫస్ట్ సెంచరీ' పుస్తక రచయిత థామస్ పికెట్టి సూచించారు. రీసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కంట్రీస్, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారతదేశంలోని రూ.10 కోట్ల కంటే ఎక్కువ ఆస్తులు ఉన్న సంపన్నులపై 2 శాతం సంపద పన్ను విధిస్తే దేశ జీడీపీలో 2.73 శాతానికి సమానమైన వార్షిక ఆదాయం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రూ.10 కోట్ల పైన విలువైన ఆస్తులపై 33 శాతం వారసత్వ పన్నును కూడా విధించాలని ఆయన సూచించారు.



2022-23లో జాతీయ ఆదాయంలో 22.6 శాతం వాటా దేశంలోని అత్యంత సంపన్నులైన 1 శాతం జనాభాదేనని, దేశం మొత్తం సంపదలో 40.1 శాతం వారి వద్దే ఉందని ఆయన పేర్కొన్నారు. భారతదేశ జాతీయ ఆదాయంలో అత్యంత ధనికులైన 1 శాతం మంది వాటా విలువ అమెరికా, బ్రెజిల్‌లలోని 1% ధనికుల వాటాను మించిపోయిందని ఆయన అన్నారు. అయితే, పికెట్టి సూచనను ఇదే కార్యక్రమంలో పాల్గొన్న భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్ వ్యతిరేకించారు. కాగా, భారత ప్రభుత్వం 2015లో సంపద పన్నును రద్దు చేసింది. వారసత్వ పన్నును తీసుకురావాలనే ప్రతిపాదనలను ప్రభుత్వం తిరస్కరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పన్ను విధించబోమని ఏప్రిల్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

## ఆమె హేళన.. అతడి ఆత్మహత్య



**న్యూఢిల్లీ-నవభూమి:**భార్య వేధింపులు భరించలేక బెంగళూరులో ఒక టెకీ ఆత్మహత్య చేసుకున్న ఘటన సంచలనం సృష్టించిన క్రమంలో తాను సహ జీవనం చేస్తున్న మహిళ నుంచి వేధింపులు, అవహేళనలు భరించలేక యూపీలోని నోయిడాలో నిరుద్యోగ యువకుడొకరు ఆత్మహత్య చేసుకున్నాడు. 'రోజంతా కూర్చుని ఇంట్లో తింటూ కూర్చోకపోతే ఏదైనా పని చూసుకోవచ్చు కదా' అని తనతో సహ జీవనం చేస్తున్న మహిళ నిత్యం ఈసడించేదని, దీంతో ఉద్యోగం దొరక్క, భాగస్వామి నుంచి అవహేళనలు, వెక్కిరింపుల వల్ల కలిగే తీవ్ర మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నానని ఆ యువకుడు పేర్కొన్నాడు. ఈ పరిస్థితికి తాను ఎవరినీ నిందించడం లేదని 27 ఏండ్ల మయాంక్ చాందేల్ తన ఆత్మహత్య నోట్‌లో పేర్కొన్నాడు. యూపీలోని జలాలబాద్‌కు చెందిన మయాంక్ ఒక యువతితో కలిసి చదువుకునే వాడు. తర్వాత వారి పరిచయం ప్రేమగా మారింది. ప్రైవేట్ కంపెనీలో పనిచేసే ఆమెతో అతను గత నాలుగేండ్లుగా సహజీవనం చేస్తున్నాడు. ఆ మహిళతో ఉంటున్న ఫ్లాట్‌లోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

# అల్లు అర్జున్ అరెస్టుతో వెళ్లిన సంకేతాలేంటి?



**న్యూఢిల్లీ-నవభూమి:**ఒక్క ఘటనతో లెక్కలు చాలానే మారిపోయాయి. ఇంతకాలం పెద్దగా పట్టించుకోని పెద్ద తలకాయలు మొదలు కొని ప్రభుత్వాలను ప్రభావితం చేసే వారి వరకు అందరిలోనూ తెలియని భయాన్ని.. అంతకు మించిన భక్తిని ప్రదర్శించాల్సిన అవసరం ఎంతన్న విషయం రేవంత్ సర్కారు స్పష్టం చేసిందన్న మాట వినిపిస్తోంది. అల్లు అర్జున్ అరెస్టుతో ఎలాంటి సంకేతాలు వెళ్లాయన్నదిప్పుడు చర్చగా మారింది. కొందరు నేతలు సీఎం కుర్చీలో కూర్చున్నంతనే.. ఆటోమేటిక్ అందరిలోనూ ఒకలాంటి భక్తి ఆరాధాన భావన తన్నుకుంటూ వచ్చేస్తుంది. మరికొందరు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నప్పటికీ.. ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఈ విషయాలన్నీ రేవంత్ రెడ్డికి తెలియంది కాదు. కాకుంటే.. రేవంత్ ను చాలామంది సీరియస్ గా తీసుకోలేదన్న మాటే బలంగా వినిపిస్తోంది. ఎప్పుడైతే అల్లు అర్జున్ ను అరెస్టు చేసేందుకు రేవంత్ సర్కారు ఏ మాత్రం వెనుకాడకపోవటమే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది, ఇదంతా ఒక ఎత్తు అయితే అల్లు అర్జున్ అరెస్టుపై వస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూటిగా ఎలాంటి సుత్తి లేకుండా వివరణ ఇచ్చేయటంతో పాటు పుష్ప ఏమీ అమాయకుడు కాదని.. తీవ్రమైన నేరాన్ని చేశాడన్న విషయాన్ని చెప్పటం ద్వారా.. తన రాజ్యంలో తప్పులు చేసిన వారికి శిక్షలు తప్పవన్న విషయాన్ని స్పష్టం చేసినట్లుగా చెప్పాలి. బన్నీ అరెస్టుతో రేవంత్ సర్కారు ఇచ్చిన సంకేతం ఏమిటన్నది చూస్తే.. తమకు వ్యక్తి.. అతడికి ఉండే భారీ ఇమేజ్.. రాజకీయ పలుకుబడి.. ఇతరత్రా అంశాలేమీ వర్కువుట్ కావని తప్పు చేస్తే శిక్షలు తప్పవన్న భయాన్ని ఇచ్చేసిందని చెప్పాలి. రంగం ఏమైనా కావొచ్చు.. రేవంత్ సర్కారుతో స్నేహం లేకపోవచ్చు కానీ వైరం మాత్రం పెట్టుకోకూడదన్న చర్చ బలంగా వినిపిస్తున్నట్లు చెబుతున్నారు. మొత్తంగా చూస్తే.. రేవంత్ సర్కారు ఇమేజ్ 'పుష్ప' దెబ్బకు అమాంతం పెరిగిందన్న విషయాన్ని మాత్రం ఒప్పుకోక

## రైతుల పైకి టియర్ గ్యాస్



**న్యూఢిల్లీ-నవభూమి:**పంజాబ్, హర్యానా రాష్ట్రాల సరిహద్దుల్లోని శంభూ పాయింట్ వద్ద హర్యానా భద్రతా సిబ్బంది శనివారం రైతుల పాదయాత్రపై బాష్పవాయు గోళాలు ప్రయోగించాలి. దీంతో కొందరు రైతులు గాయపడ్డారు. ఈ కారణంగా ఢిల్లీకి చేపట్టిన పాదయాత్రను తాత్కాలికంగా నిలిపివేయాలని రెండు రైతు వేదికలు నిర్ణయించినట్లు పంజాబ్ రైతు నాయకుడు స్వరణ్ సింగ్ పంధేర్ విలేకరులకు తెలిపారు. హర్యానా పోలీసుల దూకుడు వల్ల 17-18 మంది రైతులు గాయపడ్డారని ఆయన చెప్పారు. రైతులపై భద్రతా సిబ్బంది రబ్బర్ బుల్లెట్లు పేల్చారని రైతు నాయకుడు మంజిత్ సింగ్ రాయ్ ఆరోపించారు. రబ్బర్ బుల్లెట్లు తగిలి ఒక రైతు గాయపడినట్లు ఆయన చెప్పారు. రైతులను చెదరగొట్టేందుకు రసాయనాలు కలిపిన నీళ్లను ఉపయోగించారని, ఈ రోజు మరిన్ని బాష్ప వాయు గోళాలను ప్రయోగించారని పంధేర్ తెలిపారు. అయితే ఈ ఆరోపణలను అంబాలా కంటోన్మెంట్ డీఎస్పీ రజత్ గులియా తోసిపుచ్చారు. 101 మంది రైతుల పాదయాత్ర దేశ శాంతి భద్రతలకు ఏ విధంగా ముప్పు అవుతుందని పంధేర్ ప్రశ్నించారు. దేశ రాజధాని వైపు రైతులు పాదయాత్ర చేపట్టడం ఇది మూడవసారి. పంజాబ్ వెలుపల డిసెంబర్ 16న ట్రాక్టర్ మార్చ్, డిసెంబర్ 18న పంజాబ్ లోపల రైల్ రోకో నిర్వహిస్తామని రైతు నాయకుడు స్వరణ్ సింగ్ పంధేర్ ప్రకటించారు. శనివారం పాదయాత్రలో గాయపడిన రైతులకు చికిత్స అందచేయడంలో అధికారులు నిర్ల క్ష్యం చూపుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుత శీతాకాల పార్లమెంటరీ సమావేశాలలో రైతుల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించడంలో, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ రాహుల్ గాంధీ విఫలమయ్యారని ఆరోపించారు.

## బావతో ప్రేమ వ్యవహారం.. పెళ్లైన నాలుగు రోజులకే భర్తను చంపిన మహిళ



**అహ్మదాబాద్:-నవభూమి:**ఒక మహిళకు తన బావతో ప్రేమ సంబంధం ఉంది. అయితే తల్లిదండ్రుల బలవంతంతో మరో వ్యక్తితో పెళ్లి జరిగింది. ఈ నేపథ్యంలో పెళ్లైన నాలుగు రోజులకే ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయించింది. దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఈ సంఘటన జరిగింది. అహ్మదాబాద్‌కు చెందిన భావిక్‌కు, గాంధీనగర్‌కు చెందిన పాయల్‌తో ఇటీవల వివాహం జరిగింది. భార్యను తన ఇంటికి తీసుకువచ్చేందుకు శనివారం బైక్‌పై అత్తవారింటికి బయలుదేరాడు.

కాగా, భావిక్ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం, ఇంటికి చేరకపోవడంతో అతడి తండ్రికి పాయల్ తండ్రి ఫోన్ చేశాడు. తమ ఇంటికే అతడు బయలుదేరినట్లు తెలిసి ఆ కుటుంబమంతా వెతికారు. ఒకచోట రోడ్డుపై పడి ఉన్న భావిక్ బైక్‌ను గుర్తించారు. అయితే వాహనంలో వచ్చిన వ్యక్తులు అతడి బైక్‌ను ఢీకొట్టి కిడ్నాప్ చేసినట్లు స్థానిక వ్యక్తి తెలిపాడు. దీంతో పాయల్ కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. మరోవైపు పెళ్లైన నాలుగు రోజులకే భావిక్ కిడ్నాప్ కావడంతో పాయల్‌పై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఆమె మొబైల్ కాల్ డేటా పరిశీలించిన తర్వాత గట్టిగా ప్రశ్నించారు. దీంతో బావ కల్పేష్‌తో ప్రేమ వ్యవహారం ఉన్నట్లు పాయల్ తెలిపింది. తన తల్లిదండ్రులు భావిక్‌తో పెళ్లి చేయడంతో ప్రియుడితో చెప్పి కిడ్నాప్ చేయించి చంపించినట్లు చెప్పింది. కాగా, పాయల్ సమాచారంతో కల్పేష్ ఆచూకీని ట్రాక్ చేసిన పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. మరో ఇద్దరితో కలిసి భావిక్‌ను కిడ్నాప్ చేసి, వాహనంలో గొంతునొక్కి హత్య చేసినట్లు అతడు తెలిపాడు. ఆ తర్వాత సమీపంలోని కాలువలో మృతదేహాన్ని పడేసినట్లు చెప్పాడు. దీంతో భావిక్ మృతదేహాన్ని పోలీసులు వెలికి తీశారు. కల్పేష్, మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. పాయల్‌ను అదుపులోకి తీసుకున్నారు.

## ఈడీ అధికారులపై క్రూయిజ్ సిబ్బంది దాడి



**గోవా-నవభూమి:**ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బృందంపై గోవాలో దాడి జరిగింది. ఆఫ్‌షోర్ కేసినో నౌక సిబ్బంది వారిపై దాడి చేసినట్టు గోవా పోలీసులు శనివారం తెలిపారు. మనీ లాండరింగ్ కేసులో క్రూయిజ్ కేసినో ప్రైడ్‌పై గురువారం దాడి చేసిన ఈడీ అధికారులు ఒక గదిలో తనిఖీలు జరుపుతుండగా, నౌక సిబ్బంది ఆధారాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించారని పోలీసులు వెల్లడించారు. అంతే కాకుండా ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ పోలూరి చెన్నకేశవరావు, అతని బృందంపై దాడి చేశారని చెప్పారు. దీంతో కేసు నమోదు చేసిన గోవా పోలీసులు కేసినో డైరెక్టర్‌తో పాటు పలువురు సిబ్బందిపై కేసు నమోదు చేశారు.

# ఢిల్లీ ఎన్నికల కోసం ఆప్ తుది జాబితా..



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం నాలుగో జాబితా విడుదల చేసింది. తుది జాబితాలో 38 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూఢిల్లీ సీటు నుంచి అలాగే కల్కాజీ నుంచి సీఎం అతిషి పోటీ చేయనున్నారు. గ్రేటర్ కైలాష్ నుంచి మంత్రి సౌరభ్ భరద్వాజ్, బాబర్‌పూర్ నుంచి గోపాల్ రాయ్ బరిలోకి దిగుతున్నారు. శకుర్ బస్తీ నుంచి సత్యేంద్ర కుమార్ జైన్, రాజిందర్ నగర్ నుంచి దుర్గేష్ పాఠక్ పోటీ చేయనున్నారు. కాగా, తుది జాబితా ప్రకటనతో ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది. తమ పార్టీ పూర్తి విశ్వాసంతో, సన్నాహాలతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. 'బీజేపీ కనిపించదు. సీఎం ఫేస్ వ్యక్తి, బృందం, ప్రణాళిక, ఢిల్లీపై దృష్టి వారికి లేదు. వారికి ఒకే ఒక్క నినాదం ఉంది. 'కేజ్రీవాల్‌ను తొలగించండి'. ఈ ఐదేళ్లలో ఏమి చేశారో వారిని అడగండి. 'కేజ్రీవాల్‌ను మేం దుర్భాషలాడాం' అని చెబుతారు' అని విమర్శించారు. మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ప్రజాకోర్టు' తీర్పు తర్వాత మాత్రమే తిరిగి ఆ పదవి చేపడతానని అన్నారు. అలాగే కాంగ్రెస్‌తో ముందస్తు ఎన్నికల పొత్తుకు అవకాశం లేదని తేల్చిచెప్పారు. సొంత బలంతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

## తాకట్టు లేకుండా రైతులకు రూ.2 లక్షల రుణం జనవరి 1 నుంచి అమలు




**న్యూఢిల్లీ-నవభూమి:** రైతులకు తాకట్టు లేకుండా రూ.2 లక్షల వరకు రుణాన్ని అందించే నిర్ణయాన్ని వచ్చే ఏడాది జనవరి 1 నుంచే అమలు చేయాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్ణయించింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా బ్యాంకులకు మార్గదర్శకాలు జారీ చేసింది. కొత్త రుణ నిబంధనల గురించి రైతులకు అవగాహన కల్పించాలని సూచించింది. పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయిన నేపథ్యంలో చిన్న, సన్నకారు రైతులకు రుణ సదుపాయాన్ని పెంచడం కోసం వ్యవసాయ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. దేశంలో 86 శాతం మంది రైతులు చిన్న, సన్నకారు వ్యవసాయదారులేనని, రుణ పరిధిని పెంచడం ద్వారా వారికి మేలు జరుగుతుందని వ్యవసాయ శాఖ పేర్కొన్నది.

# అయ్యప్ప భక్తుల బస్సును ఢీకొట్టిన కారు.. నవ దంపతులు సహా నలుగురి మృతి



**న్యూఢిల్లీ-నవభూమి:**కేరళలో తీవ్ర విషాదం నెలకొంది. పెళ్లయిన 15 రోజులకే రోడ్డు ప్రమాదంలో నవ వధూవరులు దుర్మరణం చెందారు. శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప భక్తుల బస్సును కారు ఢీకొట్టడంతో నవ దంపతులు సహా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. కేరళలోని పథానంతిట్టకు చెందిన అను, నిఖిల్‌కు 15 రోజుల కిందట వివాహమైంది. పెళ్లి తర్వాత హనీమూన్‌కు మలేసియాకు వెళ్లి ఇవాళ తిరిగి కేరళకు వచ్చారు. ఈ క్రమంలో తిరువనంతపురంలో కొత్త దంపతులను రిసీవ్ చేసుకోవడానికి నిఖిల్ తండ్రి మథాయ్ ఈపన్, అను తండ్రి జార్జ్ బిజులు వెళ్లారు. వారంతా కారులో బయల్దేరి సొంతూరికి వెళ్తుండగా ఆదివారం ఉదయం 4.05 గంటల ప్రాంతంలో పనలూరు-మువట్టుపుజ రహదారిపై పథానంతిట్ట జిల్లా మురింజకల్ వద్ద ప్రమాదం జరిగింది. తెలంగాణకు చెందిన అయ్యప్ప భక్తులు వెళ్తున్న బస్సును కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో నిఖిల్, జార్జ్ బిజు, ఈపన్ అక్కడికక్కడే దుర్మరణం చెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అను మృతి చెందింది. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ సహా పలువురు అయ్యప్ప భక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం గురించి తెలియగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జవ్వడంతో హైడ్రాలిక్ సాయంతో మృతదేహాలను బయటకు తీశారు. కారు డ్రైవర్ నిద్ర మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

## హోదాను బట్టి బెయిల్ ఇవ్వలేం

### మాజీ మంత్రి కేసులో సుప్రీంకోర్టు స్పష్టీకరణ



**న్యూఢిల్లీ-నవభూమి:**మంత్రి అయినంత మాత్రాన బెయిల్ మంజూరు చేసే విషయాన్ని ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పశ్చిమ బెంగాల్ మాజీ మంత్రి పార్థ ఛటర్జీ బెయిల్ పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం విచారించింది. 'బెయిల్‌ను తిరస్కరించడానికి నిందితుడి అధికారిక హోదా కారణం కాకూడదు. ఇదే సమయంలో బెయిల్ మంజూరు చేసేందుకు హోదాను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవడమూ కుదరదు. న్యాయబద్ధంగా విధులు నిర్వర్తించే క్రమంలో అధికారిక హోదాలు, స్థాయికి సంబంధం ఉండదు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

## కెనడా ఆదేశం.. భారత విద్యార్థుల్లో భయం




**న్యూఢిల్లీ-నవభూమి:** తమ కీలకమైన పత్రాలను మరోసారి సమర్పించాలని అధికారులు ఆదేశించడంతో కెనడాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. తమ స్టడీ పర్మిట్లు, వీసాలు, మార్కులు, హాజరు సహా విద్యాపరమైన రికార్డులను సమర్పించాలని ఇమిగ్రేషన్, రిఫ్యూజీస్ అండ్ సిటిజెన్‌షిప్ కెనడా(ఐఆర్‌సీసీ) నుంచి అనేక మంది విద్యార్థులకు ఈ-మెయిల్స్ అందాయి. రెండేళ్ల గడువుతో వీసాలు ఉన్న చాలా మంది విద్యార్థులకు ఈ ఈ-మెయిల్స్ గుబులు రేపినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. అంతర్జాతీయ విద్యార్థుల రాకను క్రమబద్ధం చేసేందుకు ఎస్‌డిఎస్ పేరిట తన ఫాస్ట్ ట్రాక్ స్టడీ వీసా ప్రోగ్రామ్‌ను ఐఆర్‌సీసీ ముగించిన తర్వాత ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు అవసరమైన అర్హతలను కూడా కొద్దిగా కఠినతరం చేయనున్నట్లు కెనడా అప్పటికే ప్రకించింది. గతవారం కూడా ఇటువంటి పరిణామాలు కొన్ని చోటుచేసుకున్నాయి. పంజాబ్‌కు చెందిన విద్యార్థులకు కూడా ఈ తరహా ఈ-మెయిల్స్ అందాయి. తమ గుర్తింపును నిరూపించుకునేందుకు ఐఆర్‌సీసీ కార్యాలయాన్ని సందర్శించాలని కూడా వారికి ఆదేశాలు వెళ్లాయి. తాజా పరిణామాల పట్ల భారతీయ విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాగా, కెనడా ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ అక్టోబర్ 24న తమ కొత్త ఇమిగ్రేషన్ వ్యూహాన్ని వివరిస్తూ 2025లో కెనడా సుమారు 3.95 లక్షల మందిని పర్మనెంట్ రెసిడెంట్స్‌గా చేర్చుకుంటుందని చెప్పారు. ఈ ఏడాది 4.85 లక్షల మందిని చేర్చుకుంటారని అంచనా ఉండగా ఆయన లెక్క ప్రకారం 20 శాతం తగ్గే అవకాశం ఉంది.

# బెంగళూరు టెకీ కేసులో కీలక పరిణామం.. అతుల్ సుభాష్ భార్య, అత్త అరెస్టు




**న్యూఢిల్లీ-నవభూమి:** భార్య వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న బెంగళూరు టెకీ అతుల్ సుభాష్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. అతుల్ సుభాష్ భార్య నిఖితా సింఘానియా, అత్త నిషా, బావమరిది అనురాగ్‌ను కర్ణాటక పోలీసులు అరెస్టు చేశారు. అతుల్ భార్య నిఖితాను హరియాణాలోని గురుగ్రామ్‌లో అరెస్టు చేయగా.. అత్త, బావమరిదిని ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో అదుపులోకి తీసుకున్నట్లుగా పోలీసులు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరచి. జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. భార్య వేధింపుల కారణంగా బెంగళూరుకు చెందిన టెకీ అతుల్ సుభాష్ బలవన్మరణానికి పాల్పడిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆత్మహత్య చేసుకోవడానికి ముందు అతను రాసిన 24 పేజీల సుదీర్ఘమైన లేఖ, 80 నిమిషాల వీడియో అందర్నీ కదిలించింది. సూసైడ్ నోట్‌లో తన భార్యతో కొనసాగుతున్న వైవాహిక బంధ వివాదం గురించి పేర్కొన్నాడు. భరణం కోసం తమ నాలుగేండ్ల కొడుకును తన భార్య తనపైకి అస్త్రంగా ప్రయోగించిందని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ కుటుంబ న్యాయస్థానంలో తనపై తన భార్య కుటుంబం పెట్టిన కేసుల్లో హత్య, అసహజ శృంగారం, భరణం కోసం నెలకు రూ.2 లక్షల డిమాండ్ ప్రధానమైనవని వెల్లడించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, టెకీ ఆత్మహత్య నేపథ్యంలో 'మెన్‌టూ' అన్నది ఎక్స్‌లో ట్రెండింగ్‌గా మారింది. చట్టాలన్నీ మహిళలకు అనుకూలంగానే ఉన్నాయని నెటిజన్లు పోస్టులు పెట్టారు. మహిళలకు రక్షణ కల్పించేందుకు ఉన్న ఐపీసీ సెక్షన్ 498ఏను దుర్వినియోగం చేయడంపై న్యాయస్థానాలు సైతం ఆందోళనలు వ్యక్తం చేశాయి. ఈ క్రమంలోనే ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు అతుల్ భార్య, కుటుంబసభ్యులను అదుపులోకి తీసుకున్నారు.

## ఆప్ నాలుగో జాబితా... కేజ్రీవాల్ పోటీ అక్కడి నుంచే?

**న్యూఢిల్లీ-నవభూమి:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నాలుగో జాబితాను ఆమ్ ఆద్మీ పార్టీ (%ూూూా%) విడుదల చేసింది. ఇందులో 38 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ (%ూతీజఅఅఒ ఖవయితీఅఝుశ్రీ%) న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. ఇతర ప్రముఖ నేతల్లో కస్తూర్బా నగర్ నుంచి రమేష్ పహల్వాన్, ఉత్తమ్‌నగర్ నుంచి పూజా బలియాన్ పోటీలో ఉన్నారు. ఇంతకుముందు మూడు జాబితాల్లో 32 మంది అభ్యర్థులను 'ఆప్' ప్రకటించింది. దీంతో ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు పూర్తిగా అభ్యర్థులను ప్రకటించినట్టయింది. "ఢిల్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాం. పూర్తి ధీమా, పూర్తి సన్నాహకాలతో ఎన్నికల్లో ఆప్ పోటీ చేస్తోంది" అని కేజ్రీవాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. బీజేపీపై విమర్శలు గుప్పించారు. "వాళ్లకు సీఎం అభ్యర్థి లేరు, టీమ్ లేదు, ప్లానింగ్ లేదు, ఢిల్లీపై ఎలాంటి విజన్ లేదు. వాళ్లకు కేజ్రీవాల్‌ను తొలిగించాలనే ఒకే నినాదం, ఒకే విధానం, ఒకే మిషన్ ఉంది" అని వ్యాఖ్యానించారు.

## భార్య వేధింపులకు మరో భర్త బలి

బెంగళూరు-నవభూమి: భార్య వేధింపులు కారణంగా ఇటీవల బెంగళూరులో టెకీ అతుల్ సుభాష్ ఆత్మహత్య చేసుకున్న ఘటనపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ.. అదే తరహాలో బెంగళూరుకే చెందిన ఓ పోలీసు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య, మామ వేధింపులు భరించలేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న తిప్పణ్ణ (34) తనువు చాలించాడు. విజయపుర జిల్లా సింధగి తాలూకా హందిగనూరు గ్రామానికి చెందిన తిప్పణ్ణ శుక్రవారం రాత్రి 10: 45 సమయంలో రైలు కింద పడి కన్నుమూశాడు. అతని మృతదేహం వద్ద లభించిన సూసైడ్ నోట్ ఆధారంగా భార్య, మామ వేధింపులే ఆత్మహత్యకు కారణమని పోలీసులు గుర్తించారు. తన భార్య వేధింపుల గురించి తన మామకు



గురువారం ఫోన్ చేసి చెప్పానని, 'నువ్వు చస్తే నా కూతురు బాగుంటుంది' అని మామ దూషించాడని తిప్పణ్ణ సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు.



## 'ఇద్దరు పిల్లల' నిబంధనపై మేలైన చట్ట సవరణ

'దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్' అన్నాడు గురజాడ. దేశ అభ్యున్నతైనా, రాష్ట్ర అభివృద్ధయినా జనాభా మీదే ఎక్కువ ఆధారపడి ఉంటుంది. అందుకే జనాభా తగ్గుదలని గుర్తించి భవిష్యత్‌లో సంతానోత్పత్తి రేటు పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తొలి అడుగు వేసింది. ఈ మార్పుకు ప్రజాప్రతినిధులే ఆదర్శంగా నిలవాలని అసెంబ్లీ సాక్షిగా కీలక నిర్ణయాన్ని తీసుకుంది.
ఆగస్టు 7న విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన కొలువుతీరిన క్యాబినెట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేయాలని నిర్ణయించింది. నవంబర్ 13న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ తరఫున పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్ట సవరణ 2024ను, మునిసిపల్ శాఖా మంత్రి పొంగులేటి నారాయణ ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ చట్టాల సవరణ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టారు. వీటిని నవంబర్ 18న సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సవరణల ద్వారా ఇకపై ఇద్దరు కన్నా ఎక్కువ సంతానం కలిగిన వ్యక్తులు సైతం స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హులవుతారు.
1991 జనాభా లెక్కల తర్వాత పెరుగుతున్న జనాభా, 3.7కి చేరిన సంతానోత్పత్తి రేటు అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలను సందిగ్ధంలోకి నెట్టాయి. పెరుగుతున్న జనాభా, సంతానోత్పత్తి రేటు పరిష్కారం కోసం అప్పటి కేరళ ముఖ్యమంత్రి కె. కరుణాకరన్ అధ్యక్షుడిగా 1992లో కమిటీ ఆన్ పాపులేషన్‌ను జాతీయ అభివృద్ధి సంస్థ (ఎన్‌డీసీ) ఏర్పాటు చేసింది. 1993లో ఈ కమిటీ నివేదిక సమర్పించి చిన్న కుటుంబాలను ప్రోత్సహించాలని, ఆ దిశగా రాజకీయంగా కూడా పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు చిన్న కుటుంబాలకు ప్రాముఖ్యతను ఇవ్వాలని సూచించింది. దాంతో ఇద్దరు పిల్లలున్న వ్యక్తులే గ్రామ పంచాయతీల ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హులన్న నిబంధనను 1992లో రాజస్థాన్, 1993లో హర్యాణా, 1994లో ఒడిస్సాలలో అక్కడి ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయి. తర్వాత 2000లో వచ్చిన జాతీయ జనాభా విధానం (ఎన్‌పీపీ) కూడా నిర్దిష్టమైన లక్ష్యం లేకుండానే 2045 నాటికి జనాభాను స్థిరీకరించాలని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదన ఆధారంగా మహారాష్ట్ర, గుజరాత్, బీహార్, అస్సాం, ఉత్తరాఖండ్ రాష్ట్రాలతో పాటు, కేంద్రపాలిత ప్రాంతాలైన దాద్రానగర్ హవేలీ, డామన్ అండ్ దయ్యులు కూడా తమ తమ స్థానిక సంస్థలలో పోటీచేయాలంటే ఇద్దరు పిల్లలున్న వ్యక్తులే అర్హులన్న సవరణలు చేశాయి.స్థానిక సంస్థల ఏర్పాటులో, రిజర్వేషన్లు కల్పించడంలో ముందంజలో ఉన్న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ దిశగా 1994 మే 30న నారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడే ఇద్దరి కన్నా ఎక్కువ సంతానం ఉన్నవాళ్లు స్థానిక సంస్థల ఎన్నికకు అనర్హులనే చట్టాన్ని చేస్తూ ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1955కి, సెక్షన్ 21(బి)ను, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ చట్టం 1965కు, సెక్షన్ 13ను చేర్చి సవరించింది. ఈ చట్టాన్ని తీసుకురావడమే కాక అప్పటి ప్రభుత్వం ప్రజలలో అవగాహన కల్పించి జనాభా తగ్గుదలను సాధించింది. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో తగ్గిన జనాభా అప్పటి సవరణ చట్టాల పర్యవసానమే అని చెప్పవచ్చు.ఆనాడు జనాభా తగ్గించాలన్న లక్ష్యంపై అనేక విమర్శలు రాకపోలేదు. ఈ విమర్శలతో పాటు 2003%-%-05 సంవత్సరాల మధ్య జనన, లింగ నిష్పత్తి 88:100 నమోదు కావడంతో, కొన్ని రాష్ట్రాలు ఈ చట్ట సవరణల గురించి పునరాలోచించాయి. 2005లో ఛత్తీస్‌గఢ్, హర్యాణా, హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఈ చట్టాన్ని వెనక్కి తీసుకున్నాయి.ప్రపంచంలో అన్ని దేశాలు భారతదేశాన్ని మానవవనరుల హబ్‌గా పేర్కొంటున్న రోజులలో, దేశ సగటు సంతానోత్పత్తి రేటు క్షీణించడం దేశ అభివృద్ధికి గొడ్డలిపెట్టు. దేశ సంతానోత్పత్తి రేటు 1993%-%-94లో 3.7 ఉంటే, అది నేడు 2.11కు చేరింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంతానోత్పత్తి రేటు 2001లో 2.6 ఉంటే, ప్రస్తుతం 1.5కి దిగజారింది. తాజా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో పురుషుల సగటు సంతానోత్పత్తి వయసు ప్రస్తుతం 32.5 కాగా, అది 2047కి 40కి, స్త్రీల సంతానోత్పత్తి వయసు ప్రస్తుతం 29 కాగా, అది 2047 నాటికి 38కి పెరిగే అవకాశం ఉందని అంచనా. దీనివల్ల రాష్ట్రంలో యువకుల సంఖ్య బాగా తగ్గిపోతుంది. మానవ వనరులు లేక, రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి కుంటుపడిపోతుంది.ప్రభుత్వం ప్రజలు ఎక్కువ మంది పిల్లలను కనేందుకు ప్రోత్సహించే దిశగా చేసిన ఈ చట్ట సవరణ రాష్ట్ర అభివృద్ధికి పడిన ఒక అడుగని చెప్పవచ్చు. ఈ చట్ట సవరణ తిరిగి మూడవ శ్రేణి ప్రభుత్వంలో అందరికీ భాగస్వామ్యం కలిగిస్తూ, ప్రజాస్వామ్య విలువలపై ఉన్న విమర్శలకు తావు లేకుండా చేస్తుంది. ముందుచూపుతో ఆలోచిస్తే కేంద్ర ప్రభుత్వం 2026లో జనాభా ప్రాదిపదికన చేపట్టబోతున్న డీలిమిటేషన్‌లో కూడా దక్షిణ భారత రాష్ట్రాలకు చుక్కెదురయ్యే అవకాశం ఉంది. దీనిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు దక్షిణ రాష్ట్రాల రాజకీయవేత్తలు వారి అభిప్రాయాన్ని వినిపించారు. బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కేసీఆర్%-% ఒకప్పుడు కేంద్రప్రభుత్వం సూచించిన కుటుంబ నియంత్రణ విధానాన్ని అమలు చేసిన దక్షిణ రాష్ట్రాలకు రేపు చేపట్టబోయే డీలిమిటేషన్ శిక్ష కాకూడదని, అందుకు కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్‌లో జనాభాని కాకుండా, రాష్ట్రాల ఆర్థిక పనితీరును పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. తమిళనాడు ముఖ్యమంత్రి కె. స్టాలిన్ కూడా ప్రస్తుతం దక్షిణ రాష్ట్రాల్లో కుటుంబాలు పదహారు మంది పిల్లలనైనా విద్యాబుద్ధులతో పెంచగలిగే స్థాయికి చేరుకోవాలనే దిశగా పనిచేయాలని తెలియజేశారు.ప్రపంచంలో ఇప్పటికే దక్షిణ కొరియా 200 బిలియన్ డాలర్లను ఖర్చు చేసి, గత 16 సంవత్సరాలుగా జనాభా పెంచే దిశగా కృషి చేస్తోంది. సింగపూర్ 1.3 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తూ, ఆ దేశ మహిళలు తమ ఉద్యోగాలతోపాటు మాతృత్వాన్ని ఆనందించి, ఆస్వాదించే దిశగా చర్యలు తీసుకుంటోంది. చైనా కూడా ఎక్కువమంది పిల్లలు కలిగిన తల్లితండ్రులకు పన్ను రాయితీలిస్తూ, బడ్జెట్లో శిశు ఆరోగ్య సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రోత్సాహకాలు కూడా అందిస్తోంది.సంతానోత్పత్తి అనేది వ్యక్తిగత నిర్ణయమైనా దేశ సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వాలు చొరవ చేసుకోవడం ఆనాడైనా, నేడైనా వ్యక్తిగత హక్కులకు భంగమని మానవ హక్కుల నిపుణులు భావిస్తున్నారు. ఇది కుటుంబ ఆర్థిక స్థితిగతులు, ఆరోగ్యం వంటి ఇతర పరిస్థితులు, వారి వృత్తి వ్యాపారాలను బట్టి వైవాహికులు తీసుకోవాల్సిన నిర్ణయం. అంతేగాక సంతానోత్పత్తి అనేది ముఖ్యంగా మహిళలు, వారి సాధికారతపై ప్రభావం చూపించే అంశం. నగరాలలో చిన్న కుటుంబాలుగా నివసిస్తూ, వృత్తి వ్యాపారాల్లో నిమగ్నమైన దంపతులను ఇది ఒత్తిడికి గురిచేయవచ్చు. అలాగే ఇంకా జనాభా పెరగాలి అనుకుంటున్న ప్రభుత్వం, వారికోసం వైద్యం, మౌలిక వసతులు, విద్య, కనీస అవసరాలు, ఆహార భద్రతల కొరకు సంసిద్ధంగా ఉండాల్సిన అవసరం కూడా ఉంది.

# కులగణనతో దేశానికి హాని ఏమిటి?



కులగణన సమాజంలో కులతత్వాన్ని ప్రేరేపిస్తుంది. కులగణనతో కులతత్వం వికృతరూపం తీసుకుంటుందని ఓరచయిత చెప్పారు. ఇది ఒక అగ్రకుల తత్వంతో కూడిన వాదన. భారతీయ సమాజం కుల పునాదుల మీద నిర్మించబడి ఉంది. ఇందులో కొత్తగా చెప్పేది ఏమిలేదు. కులగణన వల్లనో, కులం గురించి మాట్లాడటం వల్లనో కులతత్వం పెరగదు. నా కులానికి అన్యాయం జరిగిందనటం కులతత్వం ఎట్లా ఐతది? అసలు కులతత్వం అంటే ఏమిటి? క్రింది కులాలను అవమానించి, అణగదొక్కి, దోపిడీ చేసే అగ్రకుల మనస్తత్వాన్ని కులతత్వంగా చెప్పుకోవచ్చు. ఈ దేశంలో దోపిడీ కులసంబంధాల ద్వారానే జరుగుతున్నది. ఆర్థిక సంబంధాల ద్వారా కాదు అనే విషయాన్ని అర్థం చేసుకోవాలి.
ఈ దేశ ప్రజాస్వామ్యం, అర్థిక అభివృద్ధి అగ్రకుల ఆధిపత్యం భూమికగా నిర్మించబడ్డాయి. ఈ రోజు దళిత బహుజన వర్గాలు అగ్రకుల ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తున్నాయి. దీన్నే అగ్రకులాలు కులతత్వంగా చిత్రిస్తున్నాయి. మరి అగ్రకులాలు కులాల వారి మ్యారేజీ బ్యూరోలు పెట్టుకోవటాన్ని, కులాలవారి జాబ్ మేళాలు నిర్వహించటాన్ని, చెప్పుకుంటూ పోతే ఇలా చాలానే ఉన్నాయి. మరి వీటిని ఏమనాలి? దీన్ని కులతత్వం అనరా? ఇది కదా దేశ ఐక్యతకు భంగం.
అరవిందరావు తన వ్యాసంలో కులం, హిందూ మతానికి సంబంధించి కొన్ని చారిత్రక, పురాణ విషయాల్ని ప్రస్తావించారు. అవి చాల అవగాహనరాహిత్యంగా ఉన్నాయి. మొదటిది%-% హిందూమతానికి కులంకు సంబంధం లేదనటం. హిందు శాస్త్రాల్లో కేవలం నాలుగు వర్ణాలే చెప్పబడ్డాయి, తరువాత వృత్తుల ఆధారంగా అనేక కులాలు పుట్టుకువచ్చాయి, యూరోపియన్ సమాజంలోను ఈ తరహా పరిణామాలు చూడవచ్చని చెప్పారు. ఈ వాదనను అగ్రకులాలు జాతీయ ఉద్యమ కాలం నుండి చెప్పుకుంటూ వస్తున్నాయి. వారికి అర్థం అయ్యి అర్థం కాని విషయం ఏమంటే వర్ణవ్యవస్థ అనేది ఒక భావజాలం ఈ భావజాలం కులవ్యవస్థ మొత్తానికి పునాది.
వాస్తవానికి వేదకాలంలో మూడు వర్ణాలే ఉండేవి. తరువాత ఈ వర్ణాలు కూడ కులాలుగా మారిపోయినాయి. యూరప్‌లో ఏర్పడిన వృత్తి ఆధారిత సమూహాలకు ఇండియా కులవ్యవస్థకు జమీన్ అస్మాన్‌కు ఉన్నంత ఫరక్ వుంది. అక్కడి వృత్తి సమూహాల మధ్య నిచ్చనమెట్ల వ్యవస్థ లేదు, వైషమ్యాలు లేవు, అవమానాల్లేవు, అన్నింటికీ మించి అంటరానితనం లేదు. మన కుల వ్యవస్థ ప్రత్యేక లక్షణం ఏమంటే అగ్రకులాలవారు దోపిడిదారులుగా గర్వపడుతారు. ఈ భావజాలం ఏ సమాజంలో లేదు. ఒక్క మన దేశంలోనే వుంది.
వైదిక మతస్థులు గొప్పగా చెప్పుకునే మరో విషయం ఏమంటే తమ మతం ఇతర మతాల్లా విదేశాల మీద దండెత్తలేదని, ఇతర మతస్థులను తమ మతంలోకి మార్చలేదని. ఇది వాస్తవమే. అయితే వైదిక మతం ఇతర దేశాలకు ఎందుకు విస్తరించలేదన్న ప్రశ్న ఎప్పుడైనా వేసుకున్నారా? ఈ దేశంలో పుట్టిన జైన, బౌద్ధ మతాలు ఇతర దేశాలకు ఎలా విస్తరించాయి? అంటే ఈ మతాలు సార్వజనీన మానవ విలువల మీద ఏర్పడ్డాయి కాబట్టి. వైదిక మతం సహజ ప్రకృతి ధర్మంకు వ్యతిరేకం. వైదిక మతానికి కులం మూలం. పరదేశీయులు ఈ మతంలోకి మారాలంటే అతనికి కులం ఉండాలి. సప్తమునుల్లో ఎవరో ఒకరితో జన్మ వంశం / గోత్రం సంబంధం కలిగి ఉండాలి. ఈ కారణంగానే వైదిక మతం ఇతర దేశాలకు విస్తరించలేదు.
అరవిందరావు చేసే మరో ఆరోపణ ఏమంటే బ్రిటిష్ వారి వల్లనే ఈ దేశంలో ప్రజలు కులాలుగా, మతాలుగా, విడిపోయారని. అసలు విషయం ఏమంటే ఈ రోజు మాట్లాడుకుంటున్న హిందూ మతం బ్రిటిష్‌వారు చేపట్టిన జనగణన (%జవఅంబం%) నుండి పుట్టింది. అరబిక్ రచయిత అల్ బైరుని మొదటగ 'హిందూ' పదాన్ని భౌగోళిక అర్థం స్ఫురించేట్లు వాడినారు. తరువాత కాలంలో ఈ దేశ భాష సంస్కృతులను పరంగా వాడుకలో వచ్చింది. బ్రిటిష్ పాలకులు జనాభా గణన చేసినపుడు ముస్లిం, క్రిస్టియనేతరులను హిందువులుగా గుర్తించటం జరిగింది. దానితో దేశంలోని అనేక స్థానిక మత ఆచారాలు, దేవుళ్ళు హిందూ మతం క్రిందికి తీసుకురావటం జరిగింది. 19వ శతాబ్ది వైదిక సాంస్కృతిక ఉద్యమం దానికి తోడైంది. అయితే వైదిక మతం భావజాలం హిందూమత భావజాలంగా చలామణీలోకి వచ్చింది.
వాస్తవానికి వైదికమతంకు ప్రాంతీయ దేవుళ్ళు, దేవతలకు ఎటువంటి సంబంధం లేదు. ఇక్కడి కొమురవెల్లి మల్లన్నకు, వీరభద్రుడికి, ఎల్లమ్మ, మైసమ్మలకు, గోండుల నాగోబాకు, లంబాడీల మెరామ్మకు, చెంచు మల్లయ్య (శ్రీశైలం)కు వైదిక మతంకు ఏ సంబంధం లేదు. వీరంతా దళిత బహుజనుల పక్షాన పోరాటం చేసి వీరమరణం చెందినవారు. ప్రజలు వారిని అనాదిగా పూజించుకుంటూ వస్తున్నారు.
ముస్లింల సాధికారత గురించి ప్రభుత్వాలు, పార్టీలు మాట్లాడటం పట్ల అరవిందరావు అసహనం ప్రకటించారు. ప్రధానంగా రెండు ఆరోపణలు చేశారు. ఒకటి ముస్లింల వల్లనే ఇండియా రెండుగా విడిపోయిందనిబీ రెండవది ముస్లింల పట్లా ఉదారవాదం చూయిస్తే ఈ దేశం ఏదో ఒక రోజున ఇస్లామిక్ దేశంగా మారిపోతుందని. ఈ రెండు ఆరోపణలు అవగాహనా రాహిత్యంతో చేసినవే. జాతీయ ఉద్యమంలో భాగంగా వచ్చిన హిందూ ఫాసిజమె దేశ విభజనకు కారణమని ఈ మధ్య కాలంలో వచ్చిన పరిశోధనలు వివరిస్తున్నాయి. హిందూ ఫాసిజం బెంగాల్ విభజనతో మొదలై 1920 నాటికి వికృత రూపం తీసుకుంది. ఈ పరిస్థితిలో ముస్లింలోని ఒక వర్గం హిందూ ఆధిపత్య ఇండియాలో మనుగడ సాగించలేమన్న భావానికి వచ్చింది. చివరి వరకు వారు ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న ప్రాంతాలకు ప్రత్యేక ప్రతిపత్తిని కోరుకున్నారు. కానీ, హిందూ నాయకులు ముస్లింలకు స్వయంప్రతిపత్తి ఇవ్వటం కంటే దేశ విభజనే మంచిదని భావించారు. మరి దేశ విభజనకు ఎవరు కారణం? హిందువులా? ముస్లింలా?ముస్లింలను ఒక బూచిగ చూయించి, హిందువుల్లో ఒక భయాన్ని సృష్టించి వారిని ఓటు బ్యాంకుగా మార్చుకునే విధానాన్ని బీజేపీ, దాని మాతృసంస్థలు మొదటి నుండి చేస్తున్నాయి. వాస్తవంగా ముస్లింల భయం సృష్టితోనే హిందూయిజం నిర్మాణం జరుగుతుంది. అదే ప్రయత్నాన్ని అరవిందరావు తన వ్యాసంలో చేశారు. ఒక్క విషయం ఏమంటే ఈ దేశాన్ని ముస్లింలు 550 సంవత్సరాలు పాలించారు. అయినా ఈ దేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చలేకపోయారు. ఇప్పుడు రోజువారి జీవితమే కష్టంగా గడుపుతున్న ఆ మైనార్టీ వర్గం ఎలా ఈ దేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చగలదు? అసలు ముస్లింలు ఎవరు? ఈ దేశ దళిత, బహుజన బిడ్డలు కాదా? బైటినుండి వచ్చినవారు మహా అయితే ఓ 10శాతం ఉండవచ్చు.

# సోషల్ మీడియా చట్టానికి అతీతమా?

ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా వేదికలు.. దేశీయ శాసనాలకే అతీతంగా ఉంటున్నాయా? రాజకీయ పక్షపాత వైఖరితో ఆయా దేశాల్లో పాలకపక్షంవైపు మొగ్గు చూపుతూ పాక్షికతకు ప్రాధాన్యత ఇస్తున్నాయా? దేశంలో జరిగిన కొన్ని ఘటనలు ఈ సందేహాలకు ఆస్కారమిస్తున్నాయి. కర్ణాటకలో తాజాగా జరిగిన హింసాత్మక ఘటనల నేపథ్యంలో సోషల్ మీడియా ప్రభుత్వాలకే కాకుండా, కొన్ని కమ్యూనిటీలకు కూడా అనుకూలంగా ఉంటోందా అనేది చర్చనీయాంశమైంది. భారత చట్టాలను అతిక్రమించి సోషల్ మీడియా వేదికలు సొంత నిబంధనలను అమలు చేస్తున్నాయా అనే సందేహాలు కూడా పుట్టుకొస్తున్నాయి. దేశీయ చట్టాలకు అతీతంగా కాకుండా, ఇవి ఇకనుంచైనా జవాబుదారీతనంతో, నిష్పాక్షికతతో వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందనే చెప్పాలి.
అమెరికా ఎన్నికలు తీవ్రమైన చర్చలకు, వివాదాలకు, పెడబొబ్బలకు, దూకుడుతనానికి సాక్షీభూతంగా నిలుస్తున్నాయి. మీడియా పూర్తిగా పక్షపాత వైఖ రిని చేపట్టడమే దీనికి కారణం. అలాంటి మీడియా రిపోర్టులలో ఒకటి ప్రస్తుతం ట్రంప్ వర్సెస్ బైడెన్ ప్రచార యుద్ధ పర్వంలోకి భారతదేశాన్ని, భారతీయులను కూడా లాగాలని ప్రయత్నించింది. మొదటిది. ట్విట్టర్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లతోపాటు కొత్తగా రూపొందుతున్న రద్దు సంస్కృతి (క్యాన్సిల్ కల్చర్) ప్రతిపాదకులు అతి సులభంగా బలం పుంజుకుంట ున్నారన్నది వాస్తవం. విషయాన్ని పర్యవేక్షించడంలో సోషల్ మీడియా వేదికలకు తమవైన నియమనిబంధనలు ఉండవచ్చు. అది వారి హక్కు కూడా కావచ్చు. అయితే వీరి హక్కు, వీరి నియమనిబంధనలు ప్రత్యేకించి ప్రజాస్వామిక వ్యవస్థలు ఉన్న సార్వభౌమాధికార దేశాలు రూపొంది ంచుకున్న శాసనాలనే అధిగమించేలా ఉండకూడదు. ఉదాహరణకు, భారత్‌లో ప్రస్తుతం అమలులో ఉన్న శాసనవ్యవస్థ రాజ్యాంగపరమైన, న్యాయ సృ్మతులపై ఆధారపడింది. తన భూభాగంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సోషల్ మీడియా కంపెనీల నియమ నిబంధనలన్నింటినీ ఇది తోసిపుచ్చుతుంది. తమ వ్యాపార కార్యకలాపాలను ఇక్కడ నిర్వహించాలంటే ఈ వేదికలన్నీ భారతీయ చట్టానికి అనుగుణంగా వ్యవహరించడమే కాకుండా విషయ పర్యవేక్షణ, నిర్వహణ విషయంలో కూడా భారత చట్టాలకు లోబడి ఉండాలి. వాల్ స్ట్రీట్ జర్నల్ ఇటీవల ప్రచురించిన ఒక కథనం. ఫేస్‌బుక్ లోని కొందరు ఉద్యోగులు రాజకీయ పక్షపాత బుద్ధితో బీజేపీకి అసాధారణ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించింది. నిర్దిష్టంగా తాము ఎంపిక చేసుకున్న అభిప్రాయాలను మాత్రమే తమ వేదికపై ప్రాధాన్యత ఇస్తూపోవడాన్నే కేన్సిల్ కల్చర్ అంటున్నారు. అంటే తమ వేదికలో దేన్ని అనుమతించాలి. దేన్ని అనుమతించకూడదు అనే విషయంలో ప్లాట్‌ఫామ్ స్వయం ప్రకటిత పరిపూర్ణ హక్కును కలిగి ఉంటుంది. తమకు అవసరం లేని అంశాలను వెలుగులోకి తీసుకురాకుండా తోసిపుచ్చుతుంది లేదా రద్దు చేస్తుందన్నమాట.రాబోయే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అక్కడి ప్రభుత్వానికి అనుకూలంగా లేక వ్యతిరేకంగా సోషల్ మీడియా వేదికలు పరస్పరం తలపడటానికి పూర్తి స్థాయిలో రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే భారత్‌లోనూ ఫేస్ బుక్ రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తోందన్న ఆరోపణ తీవ్రస్థాయిలో చర్చలు రేపింది. అయితే ఇది భారత్‌తో ఫేస్‌బుక్ ఇతర వేదికలను ఉపయోగిస్తున్న భారతీయులతో ముడిపడి ఉన్నందున భారతీయ నేపథ్యంలోనే ఈ అంశంపై చర్చిద్దాం. అదే సమయంలో సోషల్ మీడియా జవాబుదారీతనం, సమ్మతిపై చుట్టుముడుతున్న మూడు కీలక ప్రశ్నలపై దృష్టి పెడదాం.మొదటిది, ఆన్‌లైన్‌లో భావవ్యక్తీకరణ స్వేచ్ఛ గురించి భారత్‌లో ఉన్న ఏకాభిప్రాయం ఏమిటి? అది ఖచ్చితంగా ఫేస్‌బుక్, ట్విట్టర్ కోరుకుంటున్న ఏకాభిప్రాయానికి అనుగుణంగా ఉండదు. భారత రాజ్యాంగం తన పౌరులందరికీ ప్రాథమిక హక్కులను కల్పించింది. బాహ్య సంస్థ కాకుండా ప్రభుత్వం లేదా రాజ్య వ్యవస్థ మాత్రమే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఈ ప్రాథమిక హక్కులకు భంగం కలిగించవచ్చు. భారత సార్వభౌమాధికారం, ప్రభుత్వ భద్రత, విదేశాలతో స్నేహపూర్వక సంబంధాలు, సామాజిక శాంతి, న్యాయస్థానాల ఉల్లంఘన, పరువునష్టం, హింసకు పురికొల్పడం వంటి సందర్భాల్లో మాత్రమే వాక్ స్వేచ్ఛపై హేతుబద్ధమైన ఆంక్షలు ఉంటాయని ఆర్టికల్ 19(2) నిర్వచిస్తోంది.ఈ ఆంక్షలను వాటి అన్వయంపై ఆధారపడి తొలగించడంలో లేక విధించే విషయంలో భారత న్యాయవ్యవస్థ జోక్యం చేసుకుంటుంది. మరో మాటలో చెప్పాలంటే ఆర్టికల్ 19(2)కు మార్గదర్శకత్వం వహించే నిర్దిష్ట నిర్వచనాలు ఏవీ లేవనే. భారత న్యాయ సృ్మతిని ఉల్లంఘించకుంటే తప్ప, అన్ని రకాల ప్రసంగాలు చేయడంలో ఇక్కడ స్వేచ్ఛ ఉంటుంది. దృక్పథాలు, శాసన పరిధులూ కాలాన్ని బట్టి మారుతుంటాయి. ఉదాహరణకు, డీహెచ్ లారెన్స్ రచన లేడీ చాటర్లీస్ లవర్ నవలను ఒకప్పుడు న్యాయస్థానాలు అశ్లీలంగా భావించాయి. కానీ ఇదే నవలను ఇప్పుడు యూనివర్సిటీ పాఠ్యపుస్తకాల్లో భాగం చేశాయి. భారత రిపబ్లిక్ తొలి సంవత్సరాల్లో తప్పితే, ఇతర దేశాలతో సంబంధాలను దెబ్బతీసే ప్రసంగాలపై మన దేశంలో ఎన్నడూ ఆంక్షలు విధించలేదు. సుప్రీంకోర్టు హిందుత్వపై ఇచ్చిన తీర్పు రాజకీయ ప్రసంగాలను మరింత విస్తరించింది. విద్వేష ప్రసంగం అంటే వివిధ సామాజిక బృందాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించే ప్రసంగం అనీ, హింసాత్మక ప్రసంగం అంటే ప్రజల మధ్య తక్షణం హింసను పురికొల్పేలా చేసే ప్రసంగం అని సుప్రీంకోర్టు నిర్వచించింది. ఈ రెండు రకాల హింసలతో వ్యవహరించడంలో వేర్వేరు చట్టాలను కూడా తీసుకొచ్చారు.ఇప్పుడు వాక్ స్వేచ్ఛకు సంబంధించిన కొన్ని తాజా ఉదాహరణలపై సోషల్ మీడియా స్పందనలు, దాని పర్యవసానాలను కూడా చూశాం. గతవారం కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అఖండ శ్రీనివాస మూర్తి బంధువు పి. నవీన్ ఒక పోస్టుకు ప్రతిగా స్పందించి పెట్టిన మరో పోస్టు బీభత్సం సృష్టించింది. దాన్ని ఇస్లాం వ్యతిరేకంగా భావించిన గుంపు ఒక్కసారిగా గుమికూడి ఆ శాసనసభ్యుడి ఇంటిని, మరో రెండు పోలీసు స్టేషన్లను ధ్వంసం చేసింది. పోలీసు కాల్పుల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఫేస్‌బుక్ తన కంటెంటును పర్యవేక్షించడంలో పక్షపాతాన్ని ప్రదర్శించిందని వాదిస్తున్నారు. అంతా ముగిసిపోయిన తర్వాత తీరిగ్గా ఇప్పుడు నవీన్ రెచ్చగొట్టే స్పందనను తొలగించింది. ఇక్కడ కూడా ఫేస్ బుక్ వంచనతోనే వ్యవహరించింది. నవీన్ పోస్టుకు కారణమైన తొలి పోస్టును మాత్రం అలాగే ఉంచేసింది. అంటే భారత్‌లో కూడా ఫేస్ బుక్ ఒక ప్రత్యేక కమ్యూనిటీపట్ల పక్షపాత దృష్టితో ఉంటోందని భావించవచ్చా? ఇక్కడే జవాబుదారీతనం సమస్య ఎదురవుతుంది.అలాగే గతవారం జేఎన్‌యూ ప్రొఫెసర్, సుపరిచితుడైన ఆనంద్ రంగనాథన్ ఖురాన్ నుంచి ఒక సూక్తిని పోస్ట్ చేయగా దాన్ని ట్విట్టర్ తొలగించేసింది. కారణం. అల్లాను, ఆయన దూతను దూషించిన వారిని శిక్షించాలని ఆ సూక్తిలో ఉంది. బెంగళూరు అలజడుల నేపథ్యంలో ఈ చర్య తీసుకుంది. జాతి, మతం, లింగపరంగా, జెండర్ గుర్తింపుపరంగా, వయస్సుపరంగా, వైకల్యంపరంగా లేదా తీవ్ర వ్యాధుల పరంగా ఇతర ప్రజలను బెదిరిస్తూ, వేధిస్తూ హింసకు పాల్ప డకూడదు, రెచ్చగొట్టకూడదు అనే తమ ప్లాట్ ఫామ్ నియమాలను ఉల్లంఘించినందునే ఆయన ట్వీట్‌ను తొలగించామని ట్విట్టర్ పేర్కొంది. భారత మీడియాలో రాతపరంగా గానీ, మాట పూర్వకంగా గానీ స్వేచ్ఛగా చేసే వ్యక్తీకరణల పట్ల న్యాయపరమైన నిబంధన అంటూ ఏదీ లేనందున ఆ ప్రాతిపదికన ట్విట్టర్ ఎలా చర్య తీసుకుంటుందనేది ప్రశ్న. ఈ విషయంలో భారత చట్టాలను ట్విట్టర్ అతిక్రమించినట్లే లెక్క.



## భక్తి

## ధర్మాన్ని విస్మరిస్తున్న మనిషి

మనిషి గమ్యం చేరతాడు, ఒక లక్ష్యం ఉన్నప్పుడు. లక్ష్యం ఏర్పరచుకుంటాడు, సంకల్పం దృఢమైనప్పుడు. సంకల్పించుకుంటాడు, మంచి ఆలోచన రూపుదిద్దుకున్నప్పుడు. వీటన్నింటికీ మూలం ధర్మం. అది మనసులో పుట్టే కోరికలన్నింటికీ నిజమైన స్నేహితుడి వంటిది. తత్వోపదేశంలో గురువు వంటిది. యుద్ధరంగాన సైనికుడి వంటిది. ధనార్జనలో మంత్రి వంటిది. పోషణలో తల్లి వంటిది. ప్రయాణంలో తండ్రి వంటిది. చతుర్విధ పురుషార్థాల్లో ధర్మానిదే ప్రథమస్థానం. పోయేటప్పుడు మనిషి వెంట వచ్చేది ధర్మం ఒక్కటే!మనిషిలో ఉల్లాసం, ఉత్సాహం, ఆనందం, శాంతం, కార్యదీక్ష, సహనం తగ్గాయి అంటే- అతడు ధర్మాన్ని విస్మరిస్తున్నాడన్న మాట. ధర్మం ఒక్కటే అతడికి అపూర్వమైన శక్తినిస్తుంది. అద్భుతమైన సంతృప్తి కలిగిస్తుంది.
ఐహికమైన ఆనందాలు, సరదాలు చాలా ఉంటాయి. అవేమీ శాశ్వతాలు కావు. దైహిక వాంఛల వలలో పడితే, మనిషి అదే లోకమనుకుంటాడు. బావిలో కప్పలా మారతాడు. నశ్వర భోగభాగ్యాల్లో కొట్టుమిట్టాడుతుంటాడు. తన జీవితానికి అసలు కావాల్సిందేమిటి, ఎటు వెళ్లాలి, ఎలా వెళ్లాలి? ఈ ప్రశ్నలే ఉదయించవు అజ్ఞాని మనసులో! అటువంటి మనసు- తెగిన గాలిపటం. ఆకులు కప్పి ఉండే పూబి. వివేకం కొరవడినప్పుడు, మనసే మనిషిని సుడిగుండంలో పడేస్తుంది.
హృదయ దౌర్బల్యాన్ని పిరికితనాన్ని విడిచి, కర్తవ్యం నిర్వహించేందుకు ముందుకు నడవాలని 'సాంఖ్యయోగం'లో అర్జునుడికి గీతాచార్యుడు చెబుతాడు. ఆ 'గీత' నుంచి ప్రేరణ పొందిన జాతిపిత బాపూజీ ఓ సందర్భంలో- 'నన్ను దైన్యం, నిరాశ, నిస్సత్తువ ఆవరించినప్పుడు గీతాపారాయణం చేస్తాను. గీతలోని ప్రతి శ్లోకమూ నాకు పోరాడే శక్తినిస్తుంది' అన్నారు.సీతకు దూరమైన స్థితిలో శ్రీరాముడు ఆత్మస్థైర్యంతో వ్యవహరించి, తన ధర్మనిర్వహణ చేశాడని వాల్మీకి ప్రశంసించాడు. అశోకవనంలో తల్లడిల్లిన సీతాదేవికి త్రిజట మాటలు, రామదూతగా హనుమ ఇచ్చిన ఆనవాలు ఎంతో ధైర్యమిస్తాయి. కష్టాలకు విసిగిపోని మనిషే ఎప్పటికైనా విజయం పొందగలడన్నది అక్షరసత్యమని హనుమతో ఆమె అంటుంది.లక్షలాది జీవరాశుల్లో దేనికీ లేని బుద్ధిని, మనసును మనిషికి భగవంతుడు ప్రసాదించాడు. ఆ బుద్ధి చేసే మార్గనిర్దేశనాన్ని మనసు అనుసరిస్తే చాలు- మనిషిని మించిన శక్తిమంతుడు ఉండడు. అతడు సర్వ శక్తిమంతుడన్నది యథార్థం. ధర్మం, కరుణ, సత్యం, ప్రేమ, అహింస, ధైర్యం తోడున్నంతవరకు అతడు సాధించలేని విజయమంటూ ఉండదు. ఎక్కలేని శిఖరమంటూ ఉండదు. ఎందరో ఇది వాస్తవమని నిరూపించారు. అనాదిగా వస్తున్న ఈ ఆర్షవాణిని ఆచరించడమే మనిషికి మంచి మార్గం చూపుతుంది. వృత్తిని దైవంగా, ప్రవృత్తిని ధర్మంగా భావించి ముందుకు సాగినప్పుడు- మనిషికి పరాజయమే ఉండదు, శత్రువులు ఉండరు. జ్ఞానం, దానం, శీలం అనే గుణాలు అతడికి అంగరక్షకుల్లా ఉంటాయి.మనిషిని చెడగొట్టేవి నాలుగు. అవి 'నేను, నాది, నువ్వు, నీది' అనే మాటలు. వాటికి మనసులో స్థానం ఇవ్వనంత వరకు, అతడు అజేయుడే! ఆధ్యాత్మిక నిబద్ధత లేని జీవితం- కవచం లేకుండా యుద్ధమైదానంలో నిలుచునే సైనికుడి లాంటిది. కోరికల్ని తగ్గించుకున్న కొద్దీ మానవుడికి నిబద్ధత పెరుగుతుంది. అదే అతడికి విజయకేతనం అందిస్తుంది. మనిషి సమాజంలో జీవిస్తున్నాడు. రుషులు ఒంటరిగా అడవుల్లో కూర్చుని సామాజిక శ్రేయస్సు కోసం తపస్సు చేశారు. సమాజం మధ్యనే బతుకుతుండే వ్యక్తి ప్రతి వస్తువుకూ ఇతరుల మీద ఆధారపడుతున్నాడు. ఆ కృతజ్ఞత అతడికి ఉండాలి. అప్పుడే ప్రేమ అంకురించి మహావృక్షమై విశ్వానికి సత్ఫలాలు ఇవ్వగలుగుతుంది. మనిషి జన్మ సార్థకమవుతుంది.చేస్తున్న కొద్దీ పెరిగేది ధర్మం. ఇస్తున్న కొద్దీ పెరిగేది దానం. ఈ రెండూ మనిషి చేసే జీవనపోరాటంలో, అతడికి లభించిన దివ్యాస్త్రాలు. అప్పుడు మనిషి ఒంటరివాడు కాడు. అసహాయుడు అసలే కాడు. అనాథ అంతకన్నా కాడు. అతడికి ఎవరూ తోడు ఉండాల్సిన అవసరమూ లేదు.

## మోడ్రన్ మంగళసూత్రాలు



'మాంగల్యం తంతునానేనా మమజీవన హేతునా! కంఠే భద్నామి సుభగే త్వం జీవ శరదాం శతం'... వివాహంలో అతి ముఖ్యమైన ఘట్టమిది. మంగళసూత్రం... భార్యాభర్తల శాశ్వత అనుబంధానికి గుర్తు. తరతరాలుగా సాగుతున్న ఈ సంప్రదాయం క్రమక్రమంగా ఆధునికతను అద్దుకుంటోంది. మిగతా ఆభరణాల్లాగే మంగళసూత్రాలు కూడా మోడ్రన్‌గా మారుతున్నాయి. నవతరానికి నచ్చేట్టుగా రూపు మారుతున్న నల్లపూసల నయా ట్రెండ్ విశేషాలివి...కొత్తతరానికి మంగళసూత్రం కూడా ఓ ఆభరణం లాగే కనిపిస్తోంది. చాలామంది వివిధ కారణాల వల్ల మంగళసూత్రాన్ని తీసి పక్కన పెడుతుంటే... మరికొందరు వివిధ రూపాల్లో దాన్ని ధరించేందుకు ఇష్టపడుతున్నారు. మగువల మనసును అర్థం చేసుకుని మార్కెట్ వర్గాలు మొత్తానికి మంగళసూత్రాన్ని కూడా మోడ్రన్‌గా మార్చేశాయి. కేవలం బంగారం, నల్లపూసలతోనే కాకుండా రకరకాల మోడల్స్, మెటల్స్‌తో వీటిని తయారుచేస్తున్నారు. ఈ ట్రెండ్‌ను కొందరు విమర్శిస్తున్నప్పటికీ, మార్కెట్లో రూపుమార్చుకుంటున్న మంగళసూత్రాల హవా కొనసాగుతోంది.
– మగువలు మంగళసూత్రాన్ని మెడలో ధరిస్తారనే తెలుసు. కానీ మోడ్రన్ వివాహితల కోసం బ్రేస్‌లెట్లు, చెవి దుద్దులు, ఉంగరాలు, లాకెట్ల కాంబినేషన్ కూడా వచ్చేసింది. బంగారం లేదా వెండి, నల్ల పూసలతో బ్రేస్‌లెట్ చేయించుకొని, లక్కీస్టోన్, భర్త పేరు లేదా పేరులోని మొదటి అక్షరం, లవ్ సింబల్, స్టోన్స్ లేదా ముత్యాలు పొదిగినవి, అదృష్ట సంఖ్య, రాశి చక్రం.. ఇలా కావాల్సిన విధంగా విభిన్న రకాల లాకెట్స్‌ను దానిని జత చేసుకోవచ్చు.

# మన సాహిత్యం తెరకెక్కదా?



"మలయాళ సాహితీ దిగ్గజం వాసుదేవన్ నాయర్ రాసిన తొమ్మిది కథల ఆంథాలజీ సిరీస్ 'మనోరతంగల్'. కేరళలో సాహిత్య, సినిమా రంగాలు కలిసున్నాయనడానికి ఇదొక నిదర్శనం. తమిళంలోనూ 'పొన్నియన్ సెల్వన్' నవల సినిమాగా వచ్చిన సంగతి తెలిసిందే. అలాంటి ప్రయత్నాలు తెలుగులో మచ్చుకైనా సాగడంలేదన్నది సినీ, సాహిత్యాభిమానుల ఆవేదన. ఈ సందర్భంగా తెలుగు సాహిత్యం తెరకెక్కదా? అలాంటి ప్రయత్నాలు ఇక్కడెందుకు జరగడంలేదు? తదితర విషయాలపై ప్రముఖ సాహిత్య విమర్శకురాలు ప్రొఫెసర్ మృణాళిని చెబుతున్న అభిప్రాయమిది.

మన దర్శక, నిర్మాతలు, నటులు పెద్దగా సాహిత్యాన్ని చదవరు. కాబట్టి గొప్ప తెలుగులో సాహిత్యం ఉందనే విషయం వారికి తెలిసే అవకాశం చాలా తక్కువ. అదే తమిళం, మలయాళంలో మంత్రులతో సహా చాలామంది పుస్తకాలు చదువుతారు. నటులు ఆధారంగా కథ రాసుకోవడం మనకున్న అతి పెద్ద జాడ్యం.

గ్లోరిఫై చేసిన నెగెటివిటీని, క్రౌర్యాన్ని మాత్రమే మనవాళ్లు స్వీకరిస్తారు తప్ప... ఒక బలహీనత ఉన్న, సహజమైన వ్యక్తి కథా నాయకుడిగా ఉండే కథలను, నవలలను మనవాళ్లు స్వీకరించలేరు. సాహిత్యంలోని షేడ్స్‌ను సినిమాల్లోకి తీసురావడానికి వాళ్ళ స్టార్‌డమ్, అభిమానగణం అడ్డుపడతాయి. అలాంటప్పుడు సాహిత్యం నుంచి సినిమాకు కథ తీసుకోడానికి ఆస్కారం ఉండదు. ఉత్తమ సాహిత్యం స్టార్ డమ్‌కు లొంగదు. అదే మలయాళంలో చూడండి... మమ్ముట్టి 'కాథల్– ది కోర్' సినిమాలో హెూమోసెక్సువల్ పాత్ర పోషించారు. సూపర్‌స్టార్ స్థాయిలోని నటుడు అలాంటి పాత్రలో నటించాడంటే... నటుడిగా అతను ఎంతటి నిజాయితీపరుడు కాకపోతే అలా చేయగలడు.

ఆ నిజాయితీ మన తెలుగు నటుల్లో లేదు. ఒకప్పుడు 'దేవదాసు', 'బాటసారి', 'అర్థాంగి' లాంటి సూపర్‌హిట్ సినిమాలన్నీ నవలల ఆధారంగా వచ్చినవే.! ఇక 1960, 70 దశకాలలో కోడూరి కౌసల్యాదేవి, యద్దనపూడి సులోచనారాణి తదితరుల కథలు, నవలలు... ప్రేమ కథా, కుటుంబ కథా చిత్రాలుగా వచ్చాయి. ఆ నవలలు ఎంతగా హిట్ అయ్యాయో... సినిమాలూ అంతగా హిట్ అయ్యాయి.

ఇప్పుడు ఆ జానర్ పనికిరాదు. ఇప్పుడు మంచి క్లాసిక్ నవలలను సినిమాగా తీయాలంటే... ట్రెండ్‌కు తగినట్టు వాటిని మలచగలిగే దక్షత దర్శకులకు ఉండాలి. ఉదాహరణకు గోపీచంద్, బుచ్చిబాబు, చలం, విశ్వనాథ సత్యనారాయణ, కొ.కు రచనలు సినిమాగా తీయాలంటే దర్శకులకు సాహిత్యాభిరుచి ఒక్కటే చాలదు, తాత్విక దృక్కోణమూ ముఖ్యం.

అందుకే మనం క్లాసిక్ నవల అని చెప్పుకోదగ్గది ఏదీ సినిమాగా రాలేదు. విశ్వనాథ 'వేయిపడగలు' లాంటి క్లాసిక్స్ రచనలు కొన్ని టెలివిజన్ ధారావాహికలుగా వచ్చాయి. కొంతవరకు మంచి నవలను సినిమాగా తీసినవాటిల్లో 'బలిపీఠం', 'ఇదెక్కడి న్యాయం' లాంటివి ఉన్నాయి. చలం 'దోషగుణం' కథను 'గ్రహణం' పేరుతో ఇంద్రగంటి మోహన్‌కృష్ణ చక్కగా తీశారు. 'కన్యాశుల్కం' నాటకం తర్వాత 'దోషగుణం' క్లాసిక్స్‌కు కాస్త న్యాయం చేసిన సినిమాగా చెప్పవచ్చు.

**ఆ ట్రెండ్ కొనసాగలేదు...**

ఎంటీ వాసుదేవన్ నాయర్ మలయాళంలో మంచి రచయిత మాత్రమే కాదు, సినిమాలకు దర్శకత్వం వహించినవాడు కూడా. జయమోహన్ కూడా 'పొన్నియన్ సెల్వన్' లాంటి సినిమాలకు మాటలు రాశారు. సాహిత్య రచయితలు సినిమాలకు కూడా రాయడం, ఆ రెండూ కలిసిమెలిసి ఒకే రకమైన స్థాయిలో కొనసాగడం వేరే భాషల్లో చూస్తాం. మనదగ్గర సినిమా అన్నది వేరే స్థాయిలో ఉంటుంది.

అది సాహిత్య స్థాయికి రావడం లేదు. కొందరు ప్రముఖ రచయితలు ఆనాడు సినిమా కథలు రాద్దామని వెళ్లి భంగపడి బయటకు వచ్చారు. ఉదాహరణకు గోపీచంద్, రావిశాస్త్రి తదితరులు. మంచి రచయితలను వినియోగించుకోవడం మన సినిమా వారికి చేతకాలేదు.

అదే బుచ్చిబాబు రాసిన మూలకథకు దేవులపల్లి కృష్ణశాస్త్రి సృజన తోడవడంతో 'మల్లీశ్వరి'లాంటి కథ పుట్టింది. ఆ ట్రెండ్ తర్వాత కొనసాగలేదు. బుచ్చిబాబు 'చివరికి మిగిలేది' నవలను సినిమాగా తీస్తానని ఇంద్రగంటి మోహన్‌కృష్ణ ప్రకటించాడు. క్రిష్ కూడా కొంతవరకు ప్రయత్నిస్తున్నాడు. అయితే, 'కొండపొలం' నవలను సినిమాగా తీసే క్రమంలో కమర్షియల్ ఎలిమెంట్‌కు లొంగిపోయాడు. ఒక నవల లేదా కథను సినిమాగా తీయాలంటే, దాని ఫోకస్ పాయింట్‌ను పట్టుకోకపోతే ఆ రచనకు న్యాయం జరగదు.




# శుభ్రంగా కడుక్కోండి!



మౌత్‌వాష్‌ను ఒకప్పుడు విలాసంగా భావించేవాళ్లం. ఇప్పుడలా కాదు. నలుగురిలో మాట్లాడేటప్పుడు అసౌకర్యంగా ఉండకూడదన్నా, నోరు తాజాగా అనిపించాలన్నా%ా% మౌత్‌వాష్ తప్పనిసరి అవుతున్నది. ఫ్లోరైడ్ జోడించిన మౌత్‌వాష్‌తో దంతాలకు బలం వస్తుందని, ఆల్కహాల్ కలవని మౌత్‌వాష్ వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయని, అలోవెరా లాంటి సహజ పదార్థాలు కలిపిన మౌత్‌వాష్ ఎంతో ఆరోగ్యకరమనీ చెబుతున్నారు. ఇంకా%ా బ్యాక్టీరియాను అరికట్టి, ఎనామిల్‌ను కాపాడటంలో ఫ్లోరైడ్ మౌత్‌వాష్‌లు సాయపడతాయి. సూక్ష్మక్రిములను దూరం చేయడం వల్ల చిగుళ్లు గట్టిగా ఉంటాయి. వాపు లాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

పంటి మీద మరకల్ని పోగొట్టి, మెరిసేలా చేయడంలో మౌత్‌వాష్ పాత్ర కీలకం.

దుర్వాసనను హరించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి.

నోటిలో ఏర్పడే పుండ్లను తగ్గించడంలో మౌత్‌వాష్ ఉపయోగకరం.

..అయితే, ఏ మౌత్‌వాష్ వాడాలి అన్నది దంతవైద్యుడిని సంప్రదించిన తర్వాతే నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

# అయోధ్య.. నగరిలో!



రామచంద్రుడు పున్నమి చంద్రుడిలా వెలిగిపోయాడు. అయోధ్య కౌసల్యమ్మలా మురిసిపోయింది. కొత్త కోవెలకు దీపావళి పండుగొచ్చింది. బంగారమంటి ఆ సన్నివేశాన్ని బంగారంలోనే పొదగాలనుకున్నారు డిజైనర్లు. ఆ వైభవానికి వన్నె తెచ్చేలా పసిడి జిలుగుల్ని తీర్చిదిద్దారు. అయోధ్య రామ మందిరం థీమ్‌తో వచ్చిన నగలు భక్తులకు చిరకాల జ్ఞాపికలు.

పసిబిడ్డకు గాలీధూళీ సోకకుండా.. ఆంజనేయుడి రూపు మెడలో కడతాం. పెద్దయ్యాక జైశ్రీరాం%ా% గొలుసులూ, ఉంగరాలూ వేస్తాం. మనం కొలిచే దేవతల పేర్లు, వలచే వ్యక్తుల పేర్లు%ా%ఇలా ఎన్నో ఆభరణాలుగా మార్చి అలంకరించుకుంటాం. వాటిని చూడగానే మదిలో ఒక మధురానుభూతి మెదులుతుంది. ఇటీవల అచ్చం అలాంటి అనుభూతినే ఆస్వాదించింది భారతదేశం. రాముడికి గుండెల్లోనే గుడికట్టుకున్న వాళ్లు కూడా.. కళ్లముందు కనిపిస్తున్న మందిరాన్ని మదిలో మళ్లీ ప్రతిష్ఠించుకున్నారు. అంతటి ఆనంద క్షణాలను మరిచిపోతే ఎలా.. విలువైన ఆ జ్ఞాపకాలను మనసు పొరల్లోనే దాచేస్తే ఎలా.. అందుకే సుందర మందిరాన్నీ ఆభరణాల్లో పొందుపరిచారు. జగదభిరాముడి కోవెలను పోలిన ఈ నగలు జయపతాకతో సహా దర్శనమిస్తూజనం జేగంటలు అందుకుంటున్నాయి.

**మెడలో గుడి**

బాలరాముడి భవ్య మందిరాన్ని శిల్పులు ఎంత ఏకాగ్రతతో నిర్మించారో%ా% ఈ నగలనూ అంతే శ్రద్ధతో తీర్చిదిద్దుతున్నారు తయారీదారులు. ఆలయ గోపురాలు, ద్వారాలు, చుట్టూ ఉండే మండపాలకు చూడచక్కటి నగిషీలు అద్దుతున్నారు. ఇంపైన ప్రాకారాలను సొంపైన కెంపులతో అలంకరిస్తున్నారు. పసిడి వెలుగులకు పచ్చల సొబగులద్దుతున్నారు. ముద్దుగొలిపే ముత్యాలను ముచ్చటగా వేలాడదీస్తున్నారు. వజ్రపు కాంతుల్నీ జోడిస్తున్నారు. హారాలు, నెక్లెస్‌లు, లాకెట్ల రూపాల్లో మెడలో ధరించేలా అందంగా రూపొందిస్తున్నారు. ఒక సంస్థ అయితే ఏకంగా నగలోనే రామాయణ ఘట్టాలను పొందుపరిచింది. పాలబుగ్గల బాల రాముడు నగలతో ముస్తాబైన ఫొటో ఇటీవల వైరల్ అయినట్టే, రామ మందిరం నగలు కూడా నలుగుర్నీ ఆకట్టుకుంటున్నాయి.






# నిత్య వ్యాయామం-చక్కెర వ్యాధికి ఔషధం!



'మధుమేహం...' వ్యవహారికంగా షుగర్ లేదా చక్కెర వ్యాధిగా ప్రాచుర్యంలో ఉంది. పలు రోగాల బారిన పడటానికి కారణమవుతున్న ఈ వ్యాధి అంటేనే హడలిపోతాం.. గతంలో అక్కడక్కడ మాత్రమే దీని బాధితులు ఉండేవారు. ఇప్పుడు వీరి సంఖ్య గణనీయంగా పెరిగి ఇబ్బందుల పాలవుతున్నారు. ఒకప్పుడు దాదాపు 50 ఏళ్ల వయస్సు అనంతరం ఒకరిద్దరికి ఈ వ్యాధి లక్షణాలు కనిపించేవి. శ్రమైక జీవనం లేకపోవడం, మానసిక ఒత్తిడుల కారణంగా ప్రస్తుతం 35 ఏళ్ల వయస్సు యువకులు సైతం దీని బారిన పడుతున్నారు. మారిన జీవన విధానాల వల్ల, శరీరానికి అవసరమైన శ్రమ ఇవ్వకపోవడం వల్లనే ఈ ముప్పును కొని తెచ్చుకుంటున్నారని నిపుణులు చెబుతున్నారు. మన జీవన విధానంలో మార్పులు చేసుకొని, ముందు జాగ్రత్తలు పాటిస్తే ఈ వ్యాధికి దూరంగా ఉండవచ్చని సూచిస్తున్నారు. మంగళవారం 'మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవం' పురస్కరించుకొని ఈ వ్యాధి రావడానికి కారణాలు, నివారణ మార్గాలు, లక్షణాలు, వైద్య నిపుణుల సూచనలతో కథనం...

**ఇలా రోజూ నడకతో దూరం**

ప్రతి రోజూనడక సాధన చేస్తే మధుమేహం వ్యాధిని దూరంగా ఉంచవచ్చు. చిన్నప్పటి నుంచి మన పిల్లలకు ఈ విధంగా నడక అలవాటు చేస్తే భవిష్యత్తులో వారు ఈ వ్యాధి బారిన పడకుండా ఆరోగ్యవంతులుగా ఉండటానికి తోడ్పాటునందించిన వారమవుతాం. ప్రతి రోజు కనీసం 40 నిమిషాల నుంచి ఒక గంట పాటు శరీరానికి చెమట వచ్చేలా వేగంగా నడక సాధన చేయడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

**ఉమ్మడ్ జిల్లాలో 15 వేల మంది బాధితులు**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మధుమేహం వ్యాధిగ్రస్థుల సంఖ్య పెరుగుతోంది. వీరి సంఖ్య ప్రస్తుతం 15 వేల వరకు ఉంటుంది. ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 4 వేల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ వ్యాధిగ్రస్థుల గురించి జిల్లా వైద్యారోగ్య శాఖ ప్రస్తుతం సర్వే నిర్వహిస్తోంది. నాన్ కమ్యునికేబుల్ డీసిజెస్(ఎన్‌సీడీ) సర్వే ప్రతి ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్నారు. ఇందులో మధుమేహం, రక్తపోటు తదితర అంటువ్యాధులు కాని వాటి వివరాలు సేకరిస్తున్నారు. గతంలో వృద్ధులకు మాత్రమే వచ్చే ఈ వ్యాధి ప్రస్తుతం 35 ఏళ్ల వయస్సు గల యువత కూడా గురవుతోందని వైద్యారోగ్య శాఖాధికారులు చెబుతున్నారు.

**మధుమేహం సాధారణ స్థాయి**

భోజనానికి ముందు 60 నుంచి 110 వరకు షుగర్ స్థాయి ఉండాలి. 126 వరకు ఉన్నా సాధారణ స్థాయిగానే పరిగణిస్తారు. ఇంతకు మించితే పెరిగినట్లుగా భావిస్తారు. 60కి తక్కువగా ఉంటే తగ్గినట్లుగా పేర్కొంటారు. దీన్ని ఎఫ్‌బీఎస్ (ఫాస్టింగ్ బ్లడ్ షుగర్)గా పేర్కొంటారు.

భోజనానంతరం 80 నుంచి 160 ఉండాలి. 200 వరకు ఉన్నా ప్రమాదం ఏమీ ఉండదు. ఇంతకంటే పెరిగితే ప్రమాదమనే చెప్పాలి. దీన్ని పీఎల్‌బీఎస్(పోస్ట్ లంచ్ బ్లడ్ షుగర్)గా పేర్కొంటారు.

వ్యాధి లక్షణాలు ఇవీ..

ఎక్కువసార్లు మూత్ర విసర్జనకు వెళ్లటం. రాత్రుల్లో కనీసం మూడు సార్లకంటే ఎక్కువగా వెళ్తుంటే పరీక్షలు చేయించుకోవాలి

తరచూ దాహం వేయటం

తరచూ ఆకలి కావటం(పెరగటం) అరికాళ్లు, అరిచేతులు మంటలు పుట్టటం

తలతిరగటం, కళ్లు బైర్లు కమ్మటం

నరాల బలహీనత ఏర్పడటం

త్వరగా నీరసించిపోవడం

బరువు తగ్గిపోవటం

ఏవైనా గాయాలు అయితే త్వరగా తగ్గకుండా పెరుగుతూ ఉంటాయి

ఈ లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులు సంప్రదించి వారు సూచించిన మోతాదుల్లో మందులు వాడటం మంచిది.

**కలిగే నష్టాలు**

ఈ వ్యాధి బారిన పడితే ఎన్నో కష్ట, నష్టాలకు గురవ్వటం ఖాయం. వ్యాధి నివారణ చికిత్స తీసుకోవటంలో ఏ మాత్రం అలక్ష్యం చేసినా ప్రాణాంతకంగా మారుతుంది. మన శరీరంలోని ఎన్నో అవయాలపై ఇది దుష్ప్రభావం చూపుతుంది. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రధానంగా ఈ అవయవాలపై ప్రభావం చూపుతుంది.

కంటి చూపుపై ప్రభావం ఏర్పడి దృష్టిలోపం రావొచ్చు లేదా పూర్తిగా దృష్టి కోల్పోయే ప్రమాదం ఉంది

ఎక్కువ రోజులు నిర్లక్ష్యం చేస్తే ఏ మాత్రం నొప్పి లేకుండా గుండెపోటుకు గురవుతారు

మూత్రపిండాలపై ప్రభావం చూపి అవి పూర్తిగా పనికి రాకుండా పోతాయి

నరాలపై ప్రభావం చూపి లేవడానికి, కూర్చోవడానికి కూడా ఇబ్బందికర పరిస్థితులను కల్పిస్తుంది

శరీరంలో పలు ఇతర అవయవాలపై ప్రభావం చూపి అవి పని చేయకుండా చేస్తుంది. దీంతో పలు రకాల వ్యాధుల బారిన పడతాం.

రావడానికి కారణాలు

శారీరక శ్రమ లేకపోవడం, మానిసిక వత్తిడి

వూబకాయం ఉంటే

క్లోమగ్రంధీ సమస్యలుంటే

స్టెరాయిడ్స్ మోతాదుకు మించి వాడటం వల్ల

హోటళ్లలో ఫాస్ట్‌ఫుడ్ తినటం వల్ల

పోషకాహారలోపాల కారణంగా

సమతుల ఆహారం తీసుకోకపోవంతో..

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
6 | హైదరాబాద్ సోమవారం 16 । డిసెంబర్ । 2024



## 2025 డిసెంబరు నాటికి నిఫ్టీ @ : 26,100

**హైదరాబాద్- నవభూమి:** ఈ ఏడాది దేశీయ స్టాక్ మార్కెట్ భారీ ఒడుదుడుకులకు లోనైంది. వరుస రికార్డులు మురిపించగా.. భారీ పతనాలు కుదిపేశాయి. ఈ సెప్టెంబరులో సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయి 26,277 వద్దకు ఎగబాకిన నిఫ్టీ.. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు పోటెత్తించడంతో అక్టోబరు, నవంబరులో భారీ నష్టాలను చవిచూసింది. ప్రస్తుతం సూచీ 24,750 ఎగువ స్థాయిలో ట్రేడవుతోంది. అయినప్పటికీ, ఈ ఏడాదిలో ఇప్పటివరకు సూచీ 11 శాతం మేర వృద్ధి కనబరిచింది. అయితే, వచ్చే ఏడాదిలో మార్కెట్ పనితీరుపై కోటక్ సెక్యూరిటీస్ అప్రమత్తతతో కూడిన ఆశాభావాన్ని వ్యక్తపరిచింది. 2025 డిసెంబరు నాటికి నిఫ్టీ 26,100 వద్దకు చేరవచ్చని తాజా నివేదికలో అంచనా వేసింది. ప్రస్తుత స్థాయితో పోలిస్తే, వచ్చే ఏడాది కాలంలో సూచీ కేవలం 6 శాతం వృద్ధి కనబరిచే అవకాశం ఉంది.సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో జీడీపీ వృద్ధి రేటు రెండేళ్ల కనిష్ఠ స్థాయి 5.4 శాతానికి జారుకుంది. అక్టోబరులో రిటైల్ ధరల ఆధారిత ద్రవ్యోల్బణం 6 శాతానికి ఎగువన నమోదైంది. నవంబరులో 5.48 శాతానికి దిగివచ్చినప్పటికీ.. ఇంకా ఆందోళనకర స్థాయిలోనే ఉంది. నెమ్మదించిన వృద్ధి, దిగిరానంటోన్న ధరలతో పాటు అమెరికా కొత్త అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య విధానాలు, సుంకాల వడ్డనలు, బలోపేతమవుతున్న డాలర్ వంటి అంశాలు మార్కెట్లకు సవాళ్లుగా పరిణమించవచ్చని కోటక్ సెక్యూరిటీస్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది ఈక్విటీ రిటర్నులపై పెద్దగా ఆశలు పెట్టుకోవద్దని సూచిస్తోంది.






# గోల్డ్ ర్యాలీకి బ్రేక్?



**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ ఏడాది జోరుగా పెరిగిన బంగారం ధరలు.. వచ్చే ఏడాదిలో మాత్రం నెమ్మదించవచ్చుని చెప్తున్నది ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ). మునుపెన్నడూ లేనివిధంగా దేశంలో పసిడి ధర ఈ సంవత్సరం అక్టోబర్‌లో ఆల్‌టైమ్ హైకి చేరిన విషయం తెలిసిందే. తులం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పుత్తడి రేటు గరిష్ఠంగా రూ.82,400 పలికింది. అయితే అక్టోబర్ ఆఖరుదాకా పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. గత నెలన్నర (45 రోజులు)గా పడుతూ.. లేస్తూ.. సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డబ్ల్యూజీసీ తాజా అంచనాలు సైతం ప్రస్తుత మార్కెట్ తీరుకు అనుగుణంగానే ఉన్నాయి. కొత్త ఏడాదిలోనూ మార్కెట్ ట్రెండ్ ఇదే రీతిలో ఉండవచ్చన్న అభిప్రాయాన్ని 2025 ఔట్‌లుక్‌లో వ్యక్తం చేసింది.

**%30 శాతానికిపైగానే..**

ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు 30 శాతానికిపైగా పుంజుకున్నాయి. సెంట్రల్ బ్యాంకులు, ముఖ్యంగా పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా బంగారం కొనుగోళ్లకు పెద్దపీట వేసింది. ఆర్బీఐ సైతం గోల్డ్ రిజర్వులకు అత్యంత ప్రాధాన్యాన్నిస్తున్న సంగతి విదితమే. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ పోరు, ఫెడ్ రిజర్వ్ ద్రవ్య విధానం వంటివి స్టాక్ మార్కెట్లను కుంగదీశాయి. ఫలితంగా మదుపరులు తమ పెట్టుబడుల రక్షణార్థం ప్రత్యామ్నాయ మార్గమైన పసిడి వైపు చూశారు. దీంతో ఈ ఏడాది గోల్డ్ మార్కెట్‌లో డిమాండ్ ఊహించనివిధంగా పెరిగిపోయింది. ఇది ధరలను పరుగులు పెట్టించింది. మరోవైపు పండుగ సీజన్లు, పెండ్లిళ్ల సీజన్ కొనుగోళ్లు కూడా కలిసొచ్చాయి.

**ఇదీ సంగతి..**

బంగారం ధరలు వచ్చే ఏడాది ఈ స్థాయిలో పెరగకపోవచ్చుని డబ్ల్యూజీసీ తాజాగా పేర్కొన్నది. జీడీపీ వృద్ధిరేటు, ద్రవ్యోల్బణం వంటి అంశాలు గోల్డ్ మార్కెట్ క్రయవిక్రయాలను ప్రభావితం చేయవచ్చని అంటున్నది. జనవరిలో అమెరికాకు రాబోయే నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు వాణిజ్య యుద్ధాలకు తెర లేపవచ్చన్న ఆందోళనల్ని కనబర్చింది మరి. పరస్పర సుంకాలతో మదుపరులు, కొనుగోలుదారులు మార్కెట్‌కు దూరం కావచ్చుని, దీంతో ఆయా దేశాల జీడీపీ, విపణిలో డిమాండ్ పడిపోవచ్చని హెచ్చరించడం గమనార్హం. కానీ ఇప్పటికైతే బంగారం ధరలు అంతర్జాతీయంగా గరిష్ఠ స్థాయిల్లోనే కదలాడుతున్నాయి. ఔన్స్ 2,700 డాలర్ల సమీపంలో ఉన్నది. ఇక గోల్డ్‌మన్ సాచ్స్ గ్రూప్ వచ్చే ఏడాది ఆఖర్లో 3,000 డాలర్లకు పోవచ్చుంటున్నది. యూబీఎస్ ఏజీ అంచనా 2,900 డాలర్లుగా ఉన్నది.

**మరో రూ.1,000 డౌన్**

బంగారం ధరలు శనివారం మరింత తగ్గుముఖం పట్టాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాములు రూ.980 దిగి రూ.77,890గా నమోదైంది. 22 క్యారెట్ రూ.900 పడిపోయి రూ.71,400 పలికింది. మార్కెట్‌లో డిమాండ్ పడిపోవడమే కారణమని వ్యాపారులు చెప్తున్నారు. కాగా, శుక్రవారం కూడా ధరలు బాగా తగ్గిన విషయం తెలిసిందే. ఢిల్లీలో ఒక్కరోజే 24 క్యారెట్ తులం రూ.1,400 క్షీణించింది. ఇక వెండి కిలో ధర ఏకంగా రూ.4,200 పతనమై రూ.92,800 వద్దకు పరిమితమైంది. ఈ ఏడాది కిలో ధర లక్షా 2 వేల రూపాయల ఆల్‌టైమ్ హైని తాకినది తెలిసిందే.

## వ్యవసాయ రుణాలు.. రైతులకు ఆర్‌బీఐ గుడ్‌న్యూస్!



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా రైతులకు ఓ గుడ్ న్యూస్ చెప్పింది. తనఖా రహిత వ్యవసాయ రుణాల పరిమితిని ప్రస్తుత రూ.1.6 లక్షల నుంచి రూ.2 లక్షలకు పెంచుతున్నట్టు పేర్కొంది. సవరించిన పరిమితి మేరకు బ్యాంకులు వచ్చే ఏడాది జనవరి 1 నుంచి రైతులకు రుణాల మంజూరు చేయనున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది రైతులకు ఈ నిర్ణయం మేలు చేకూరుస్తుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది.దేశంలోని అన్నదాతల్లో చిన్న, సన్నకారు రైతుల వాటా ఏకంగా 86 శాతం. నానాటికీ పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులకు చిన్న రైతులు అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్‌బీఐ నిర్ణయం రైతన్నలకు లాభిస్తుందని పరిశీలకులు చెబుతున్నారు. తనఖా రహిత రుణ పరిమితి పెంచడం ద్వారా రైతులకు సమాయానికి రుణాలు అందుబాటులో ఉండేలా ఆర్‌బీఐ ఈ చర్య తీసుకుంది. పెరిగిన ఈ రుణ పరిమితి వ్యవసాయ అనుబంధ రంగాలకు వర్తిస్తుంది. రైతులు తమ ఆదాయ వనరులను విస్తరించుకునే దిశగా వ్యవసాయ అనుబంధ రంగాలకూ రుణ పరిమితిని పెంచారు. ఈ మేరకు రుణ నిబంధనల్లో మార్పులు చేయాలని ఆర్‌బీఐ బ్యాంకులకు సూచించింది. సవరించిన రుణాలను వీలైనంత త్వరగా అందుబాటులోకి తేవాలని పేర్కొంది.తాజా మార్పుల గురించి రైతులకు తెలిసేలా బ్యాంకులు అనేక అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టనున్నాయి. కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ రుణాలను రైతులకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తెచ్చేందుకు బ్యాంకులు ప్రయత్నించాలని ఆర్‌బీఐ సూచించింది. తనఖా రహిత రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు, తక్కువ వడ్డీ రుణాలు కలిసి రైతులకు సమయానికి ఆర్థిక సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

## బంగారం మెరుపులు..వచ్చే ఏడాది డిసెంబర్‌కల్లా రూ.90వేల పై మాటే..?!



**న్యూఢిల్లీ-నవభూమి:** పెండ్లిండ్ల సీజన్ ప్రారంభం కావడంతో రిటైలర్లు, జ్యువెల్లర్ల నుంచి గిరాకీ పెరగడంతో కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరలు తిరిగి ధగధగ మెరుస్తున్నాయి. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.600 వృద్ధితో రూ.78,050లకు చేరుకుంది. సోమవారం తులం బంగారం ధర రూ.77,450 వద్ద స్థిర పడింది. మరోవైపు కిలో వెండి ధర బుధవారం రూ.1,500 పుంజుకుని రూ.93,500 వద్ద ముగిసింది. సోమవారం కిలో వెండి ధర రూ.92 వేలు పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం రూ.600 పెరిగి రూ.77,650 వద్ద నిలిచింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.615 వృద్ధితో రూ.75,662లకు చేరుకున్నది. అలాగే డిసెంబర్ డెలివరీ వెండి కాంట్రాక్ట్స్ ధర రూ.677 వృద్ధితో రూ.91,190 వద్ద ముగిసింది.అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 19.50 డాలర్లు పెరిగి 2,634.10 డాలర్ల వద్ద స్థిర పడింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడంతో ఇన్వెస్టర్ల పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. కామెక్స్ సిల్వర్ లో ఔన్స్ వెండి ధర 0.79 శాతం పెరిగి 31.47 డాలర్లకు చేరుకున్నది. పరిస్థితులు ఇలాగే కొనసాగడంతోపాటు యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గిస్తే 2025 డిసెంబర్ నెలాఖరు నాటికి ఔన్స్ బంగారం ధర 3000 డాలర్లకు దూసుకెళ్తుందని ప్రముఖ రేటింగ్ సంస్థ గోల్డ్ మాన్ సాచెస్ అంచనా వేసింది. వివిధ కేంద్రీయ బ్యాంకుల నుంచి డిమాండ్ రావడం కూడా బంగారం ధరల పెరుగుదలకు మరో కారణం అని పేర్కొంది.

## రూ.5 లక్షల వరకూ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీ రద్దు.. జీఎస్టీ జీఓఎం సిఫారసు..!

**న్యూఢిల్లీ-నవభూమి:** టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు, సీనియర్ సిటిజన్లకు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియంలపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి అధ్యక్షతన జరిగిన జీఎస్టీ మంత్రుల బృందం (జీఓఎం) సమావేశం ప్రతిపాదించింది. ప్రస్తుతం రూ.5 లక్షల వరకూ ఆరోగ్య బీమా పథకాలపై అందరికీ జీఎస్టీ రద్దు చేయాలని పేర్కొంది. అయితే రూ5. లక్షలు దాటిన ఆరోగ్య బీమా పాలసీలపై 18 శాతం జీఎస్టీ కొనసాగుతుంది. వచ్చేనెలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో హెల్త్ బీమా పాలసీలు, టర్మ్ జీవిత బీమా పాలసీల ప్రీమియం చెల్లింపులపై జీఎస్టీ తగ్గింపు, మినహాయింపు విషయమై తుది నిర్ణయం తీసుకోనున్నది.ఇక కొన్ని వస్తువులపై జీఎస్టీ వసూళ్లను క్రమబద్ధీకరించాలని ప్రతిపాదించింది. తాగునీరు, సైకిళ్లు, ఎక్సర్‌సైజ్ నోట్ బుక్‌లు, లగ్జరీ రిస్ట్ వాచీలు, బూట్లపై తగ్గించాలని సూచించింది. 20 లీటర్ల ప్యాకేజ్డ్ డ్రింక్ వాటర్ మీద జీఎస్టీ 18 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని జీఓఎం కోరింది. జీఎస్టీ జీఓఎం సిఫారసులను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదిస్తే సైకిళ్లపై 12 నుంచి ఐదు శాతానికి జీఎస్టీ తగ్గి రూ.10 వేల లోపు ధరకు దిగి వస్తాయి. ఎక్సర్‌సైజ్ నోట్ బుక్‌లపై జీఎస్టీ 12 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని జీఓఎం ప్రతిపాదించింది.

# పెట్టుబడుల వరద



**న్యూఢిల్లీ-నవభూమి:** పెట్టుబడులను ఆకర్శించడంలో డాటా సెంటర్లు దూసుకుపోతున్నాయి. 2027 నాటికి డాటా సెంటర్ల విభాగంలోకి 100 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్నదని సీబీఆర్ఈ అంచనావేస్తున్నది. అలాగే డాటా సెంటర్ల కెపాసిటీ 2070 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపింది. ప్రస్తుతం 1,255 మెగావాట్ల స్థాయిలో ఉన్న డాటా సెంటర్ల సామర్థ్యం..ఈ ఏడాది చివరినాటికి 1,600 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపింది. గడిచిన ఆరేండ్లలో 60 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్శించిన దేశీయ డాటా సెంటర్ల విభాగం..వచ్చే మూడేండ్లలో 100 బిలియన్ డాలర్లకు చేరుకోనున్నదని సీబీఆర్ఈ సౌత్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ప్రస్తుతం 19 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో డాటా సెంటర్లు నిర్వహిస్తుండగా, వచ్చే ఏడాది చివరినాటికి ఇది 31 మిలియన్ చదరపు అడుగులకు చేరుకునే అవకాశం ఉన్నదని పేర్కొంది. అలాగే 475 మెగావాట్ల డాటా సెంటర్లు నిర్మాణ దశలో ఉన్నాయని, వచ్చే కొన్ని నెలల్లో ఇవి అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపింది. బీఎఫ్ఎస్ఐ, టెక్నాలజీ, టెలికం రంగాల నుంచి డాటా సెంటర్లకు డిమాండ్ ఉంటుందని తెలిపింది.

**అంతర్జాతీయ సంస్థలు కూడా..**

దేశీయ డాటా సెంటర్లలోకి అంతర్జాతీయ సంస్థలు భారీగా పెట్టుబడులు పెట్టాయి. వీటితోపాటు రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ప్రైవేట్ ఈక్విటీ ఫండ్లు కూడా భారీగా నిధులుచొప్పించడానికి సిద్ధమవుతున్నాయి. డాటా సెంటర్ల నిర్వహణలో ముంబై తొలిస్థానం నిలిచింది. ఆ తర్వాతి క్రమంలో చెన్నై, ఢిల్లీ-ఎన్‌సీఆర్, బెంగళూరులు ఉన్నాయి.

## గోల్డెన్ ఇయర్




**హైదరాబాద్- నవభూమి:** ఈ ఏడాది (2024) బంగారం మదుపరులకు అద్భుతమైన రిటర్నులు అందించింది. ఈ ఏడాది ఇప్పటివరకు పసిడి ధర గ్రాముకు ఏకంగా రూ.7,300 మేర (30 శాతానికి పైగా) పెరిగింది. బులియన్ ఇన్వెస్టర్లకు దశాబ్ద కాలంలో ఇదే అత్యుత్తమ వార్షిక ప్రతిఫలమని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) తాజా నివేదిక వెల్లడించింది. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో ఇన్వెస్టర్లతో పాటు పలు దేశాల సెంట్రల్ బ్యాంకులు భారీగా బంగారం కొనుగోళ్లకు పాల్పడటం ఇందుకు కారణమైంది. అయితే, ధర అమాంతం పెరగడంతో సామాన్య ప్రజానీకం స్వర్ణభరణాల

**కొనుగోళ్లు గణనీయంగా తగ్గాయి.**

ఈ ఏడాదిలో సెప్టెంబరుతో ముగిసిన మూడు త్రైమాసికాల్లో ప్రపంచ దేశాల సెంట్రల్ బ్యాంకులు మొత్తం 694 టన్నుల బంగారం కొనుగోలు చేశాయి. అందులో భారత్ వంటి వర్ధమాన దేశాల సెంట్రల్ బ్యాంకుల కొనుగోళ్లే అధికమని రిపోర్టు పేర్కొంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) అక్టోబరులోనే 27 టన్నులు కొనుగోలు చేసింది. ఈ ఏడాది అక్టోబరు వరకు ఆర్‌బీఐ బంగారం నిల్వలను 77 టన్నుల మేర పెంచుకుంది. 2023తో పోలిస్తే ఐదు రెట్లు ఎక్కువ కొనుగోలు చేసింది. కాగా, టర్కీ 72 టన్నులు, పోలాండ్ 69 టన్నుల కొనుగోళ్లు జరిపింది. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య ఉద్రిక్తతలు, యూఎస్ ఫెడ్ రేట్ల తగ్గుదల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో బంగారంలో పెట్టుబడులకు డిమాండ్ ఊపందుకుంది. దాంతో ఈ ఏడాది ద్వితీయార్థంలో పసిడి వేగంగా పరుగు తీసింది.

**2025లో రిటర్నులు అంతంతే..**

అయితే 2025లో మాత్రం పసిడి పరుగు నెమ్మదించవచ్చని బులియన్ మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అమెరికా కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక సేవల మార్కెట్‌పై ఆయన వాణిజ్య విధానాల ప్రభావంతో పాటు బులియన్ ర్యాలీకి పలు సవాళ్లు ఎదురుకావచ్చన్నారు. ప్రపంచంలో అతిపెద్ద బంగారం వినియోగదారైన చైనా ఆర్థిక పరిస్థితులూ బులియన్ డిమాండ్‌ను ప్రభావితం చేయనున్నాయి. ధరలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో చైనాలోనూ వినియోగదారులు బంగారం కొనుగోళ్ల విషయంలో వేచి చూసే ధోరణిని కనబరుస్తున్నారని డబ్ల్యూజీసీ పేర్కొంది. సెంట్రల్ బ్యాంకులు, ఇన్వెస్టర్ల కొనుగోళ్లు అంచనాలను మించితే తప్ప వచ్చే ఏడాదీ పసిడి జోరు కొనసాగకపోవచ్చని భావిస్తున్నారు.2025 డిసెంబరు నాటికి ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ 3,000-3,150 డాలర్ల స్థాయికి చేరుకోవచ్చని అంతర్జాతీయ ఆర్థిక సేవల దిగ్గజం గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. అంటే, ప్రస్తుత 2,650 డాలర్ల స్థాయితో పోలిస్తే వచ్చే ఏడాది పసిడి 17 శాతం వరకు పెరిగే అవకాశాలున్నాయి. కాగా, వచ్చే ఏడాది డిసెంబరు నాటికి ఔన్స్ గోల్డ్ 2,900-3,000 డాలర్లకు చేరవచ్చని స్విస్ బ్యాంకింగ్ దిగ్గజం యూబీఎస్ అంచనా వేసింది.

# భూషణ్ స్టీల్‌కు భారీ ఊరట



న్యూఢిల్లీ, డిసెంబర్ 14: జేఎస్‌డబ్ల్యూ స్టీల్‌కు చెందిన భూషణ్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్‌కు భారీ ఊరట లభించింది. సుప్రీంఆదేశాలకు అనుగుణంగా ఈడీ జప్తు చేసిన రూ.4,025 కోట్ల విలువైన ఆస్తులను పునరుద్ధరించింది. కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ప్రకారం దివాలా-ఐబీసీ కింద దివాల తీసిన కంపెనీ ఆస్తులను జేఎస్‌డబ్ల్యూ సరైన పరిష్కారం చూపించడంతో ఈడీ ఈ నిర్ణయం తీసుకున్నది. భూషణ్ స్టీల్‌కు చెందిన ఈ ఆస్తులను పీఎంఎల్ఏ చట్ట ప్రకారం గతంలో ఈడీ జప్తు చేసింది. సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ సూచనల మేరకు ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది.

## ఈరోజే ఐటీఆర్ అడ్వాన్స్ ట్యాక్స్ డెడ్‌లైన్.. రేపు కూడా చెల్లించవచ్చా..




**న్యూఢిల్లీ-నవభూమి:** ఆదాయపు పన్ను శాఖ పెద్ద పన్ను చెల్లింపుదారులకు వాయిదాల పద్ధతిలో ఆదాయపు పన్ను చెల్లించే సదుపాయాన్ని అందిస్తుంది. దీని కోసం వారు ప్రతి త్రైమాసికంలో ఒక నిర్దిష్ట తేదీలోపు ముందస్తు పన్ను వాయిదాను జమ చేయాలి. ఈసారి అడ్వాన్స్ ట్యాక్స్ డిపాజిట్ చేయడానికి చివరి తేదీ డిసెంబర్ 15, 2024గా ఉంది. కానీ ఈరోజు ఆదివారం అయిన నేపథ్యంలో డిసెంబర్ 16న అడ్వాన్స్ ట్యాక్స్ డిపాజిట్ చేసుకోవచ్చా, జరిమానా చెల్లించవలసి ఉంటుందా అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

పన్ను చెల్లింపుదారులు

అడ్వాన్స్ ట్యాక్స్ మూడో విడతకు చివరి తేదీ డిసెంబర్ 15, 2024 ఆదివారం. ఈరోజు సెలవుదినం అయినందున పన్ను చెల్లింపుదారులు తదుపరి రోజు అంటే డిసెంబర్ 16న, సోమవారం ముందస్తు పన్నును జమ చేయవచ్చు. పెనాల్టీని నివారించడానికి పన్ను చెల్లింపుదారులు ఈరోజే ముందస్తు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అడ్వాన్స్ ట్యాక్స్ అనేది ఆదాయపు పన్నులో ఒక భాగం. ఇక్కడ మొత్తాన్ని ఒకేసారి చెల్లించే బదులు వేర్వేరు గడువుల్లో వాయిదాలలో చెల్లించుకోవచ్చు.

పన్ను జమ చేయాలా వద్దా..

ఆదాయపు పన్ను చట్టం 1962లోని సెక్షన్ 208 ప్రకారం రూ. 10,000 లేదా అంతకంటే ఎక్కువ పన్ను బాధ్యత కలిగిన ప్రతి పన్ను చెల్లింపుదారుడు ముందస్తు పన్నును డిపాజిట్ చేయాలి. ఇలా చేయడం వల్ల ఆర్థిక సంవత్సరం చివరిలో మీపై భారం ఉండదు. డిసెంబర్ 15, 2024 ఆదివారం (పబ్లిక్ హాలిడే) అయినందున, చాలా మంది పన్ను చెల్లింపుదారులు ఈ చెల్లింపును తదుపరి పని రోజున అంటే డిసెంబర్ 16న చేసుకోవచ్చు. మీరు ఎలాంటి జరిమానా వడ్డీ లేకుండా డిసెంబర్ 16, 2024న ముందస్తు పన్ను చెల్లించవచ్చు.

పబ్లిక్ హాలిడే నేపథ్యంలో..

ఈ సౌలభ్యం 1994లో జారీ చేయబడిన సర్క్యులర్‌పై ఆధారపడి ఉంది. ఇది ఇప్పటికీ మార్చబడలేదు. అడ్వాన్స్ ట్యాక్స్ జమ చేసుకునేందుకు ఆఖరు తేదీ పబ్లిక్ హాలిడే అయితే, ఆ తర్వాతి పనిదినం చివరి తేదీ అని సర్క్యులర్ పేర్కొంది. పన్ను చెల్లింపుదారులు గడువు తేదీకి ముందు ముందస్తు పన్ను చెల్లించడంలో విఫలమైతే, ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 234%దీ, 234జ% ప్రకారం ప్రతి నెలా 1% చొప్పున జరిమానా వడ్డీ విధించబడుతుంది. ఆదాయపు పన్ను శాఖ జారీ చేసిన ముందస్తు పన్ను చెల్లింపునకు సంబంధించిన నిబంధనల ప్రకారం ఏదైనా ముందస్తు పన్ను చెల్లింపునకు చివరి రోజు బ్యాంకులు మూసివేయబడిన రోజు అయితే, పన్ను చెల్లింపుదారులు వెంటనే తదుపరి మొత్తంపై ముందస్తు పన్ను చెల్లించాలి.

## హెచ్‌బీఎల్ ఇంజనీరింగ్‌కు రూ.1,522 కోట్ల ఆర్డర్

**హైదరాబాద్- నవభూమి:** హెచ్‌బీఎల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ (గతంలో హెచ్‌బీఎల్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్).. చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్ నుంచి రూ.1,522.40 కోట్ల విలువైన ఆర్డర్‌ను చేజిక్కించుకున్నట్లు ప్రకటించింది. ఆర్డర్‌లో భాగంగా 2,200 లోకోమోటివ్స్‌కు ఆన్-బోర్డ్ కొలిషన్ అవాయిడెన్స్ సిస్టమ్ (టీసీఏఎస్, కవచ్) పరికరాల సరఫరా, ఇన్‌స్టలేషన్, కమిషనింగ్ చేయాల్సి ఉంటుందని తెలిపింది. 12 నెలల కాలంలో ఈ ఆర్డర్‌ను పూర్తి చేయాల్సి ఉంటుందని హెచ్‌బీఎల్ ఇంజనీరింగ్ వెల్లడించింది.

HBL

## 18న ఐడెంటికల్ బ్రెయిన్స్ ఐపీఓ




**న్యూఢిల్లీ-నవభూమి:** వీఎఫ్ఎక్స్ కంపెనీ ఐడెంటికల్ బ్రెయిన్స్ స్టూడియోస్ (ఐబీఎస్).. పబ్లిక్ ఇష్యూ ఈ నెల 18న ప్రారంభమై 20న ముగియనుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా ఒక్కో షేరు ధరను రూ.51-54గా ఖరారు చేసింది. కంపెనీ ఈ షేర్లను ఎన్ఎసఈ ఎమర్జ్ ప్లాట్‌ఫామ్‌పై లిస్ట్ చేయనుంది. ఈ ఐపీఓ ద్వారా కంపెనీ రూ.19.95 కోట్లను సమీకరించాలని భావిస్తోంది.





## నగల వ్యాపారి షాపు, ఇంటిపై నకిలీ ఈడీ దాడులు..

**అహ్మదాబాద్ -నవభూమి:** నగల వ్యాపారి షాపు, ఇంటిపై నకిలీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు జరిగాయి. కొందరు మోసగాళ్లు నకిలీ ఈడీ అధికారులుగా అవతారమెత్తారు. నగల వ్యాపారి షాపు, ఇంటిపై రైడ్ చేశారు. ఆస్తులు, నగదు వివరాలు వెల్లడించాలని వ్యాపారి కుటుంబాన్ని బెదిరించారు. రూ.25 లక్షల విలువైన నగలు, నగదు అపహరించారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఆ ముఠాను అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని కచ్‌లో ఈ సంఘటన జరిగింది. డిసెంబర్ 2న గాంధీధామ్‌లోని రాధిక జ్యువెలర్స్ యాజమానికి చెందిన షాపుతోపాటు ఇంటిపై నకిలీ ఈడీ అధికారులు దాడులు చేశారు. ఈడీ అధికారిగా పేర్కొన్న ఒక వ్యక్తి ఐడీ కార్డు చూపించాడు. అకౌంట్ల వివరాలు చెప్పాలని ఆ వ్యాపారిని డిమాండ్ చేశాడు. దీని కోసం 15 నిమిషాల సమయం ఇచ్చాడు. తప్పుగా చెబితే అరెస్ట్ చేసి జైలుకు పంపుతానని బెదిరించాడు. చివరకు ఆ ముఠా సభ్యులు రూ.25 లక్షల విలువైన నగలు, నగదుతో పారిపోయారు.కాగా, బాధిత నగల వ్యాపారి దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో వారు వెంటనే స్పందించారు. పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. 12 మంది సభ్యులున్న నకిలీ ఈడీ ముఠాను అరెస్ట్ చేశారు. తాళ్లతో వారి చేతులు కట్టి వీధుల్లో ఊరేగించారు. సంఘటనా స్థలానికి తీసుకెళ్లి నేరం జరిగిన విధానాన్ని తెలుసుకున్నారు.

## బంతుల వేటతో కాసుల మూట

## నెలకు లక్షన్నర సంపాదిస్తున్న మలేషియన్



**కౌలాలంపూర్-నవభూమి:**ఒళ్లొంచి పని చేసే తత్వం ఉండాలే కానీ చేసుకునేందుకు ఈ భూమి మీద రకరకాల వృత్తులు ఉన్నాయి. ఇందులో ఒకటి 'గోల్ఫ్ బాల్ డైవింగ్'. అరుదైన ఈ వృత్తిని ఎంచుకొని నెలకు లక్షన్నర రూపాయలకు పైగా సంపాదిస్తున్నాడో మలేషియన్. సుమది ఇబ్రహీం(51) అనే వ్యక్తి 22 ఏండ్ల పాటు మలేషియా నౌకాదళంలో పని చేశాడు. పదవీ విరమణ తర్వాత కుటుంబానికి భారం కాకుండా ఉండేందుకు ఏదైనా పని చేయాలనుకున్నాడు. కానీ, ఈత కొట్టడం మినహా ఆయనకు ఇతర నైపుణ్యాలేవీ పెద్దగా లేవు.
ఈ సమయంలో స్నేహితుల ద్వారా ఇబ్రహీంకు ఈ గోల్ఫ్ బాల్ డైవింగ్ పని గురించి తెలిసింది. గోల్ఫ్ ఆడేటప్పుడు చాలా బంతులు నీటి కుంటల్లో పడిపోతుంటాయి. ఈ బంతులను వెతికి పట్టుకోవడమే గోల్ఫ్ బాల్ డైవింగ్. కౌలాలంపూర్‌లోని ఓ గోల్ఫ్ కోర్టులో ప్రతి రోజూ రాత్రిపూట ఇబ్రహీం నీటి కుంటల్లోకి దిగి బంతులు వెతికితీస్తాడు.వీటిని శుభ్రం చేసి, తెల్లవారి అక్కడే గోల్ఫ్ ఆడే క్రీడాకారులకు విక్రయిస్తుంటాడు. పదేండ్ల నుంచి ఆయనది ఇదే పని. ఈ పని చేయడం ద్వారా తనకు నెలకు లక్షన్నర వరకు సంపాదన ఉందని ఇబ్రహీం చెప్తున్నాడు. ప్లాస్టిక్, రబ్బర్‌తో కలిపి చేసే బంతులు నీటి కుంటల్లో పడిపోవడం పర్యావరణానికి హానికరం. వాటిని వెతికితీయడం ద్వారా ఇబ్రహీం పరోక్షంగా పర్యావరణానికి సైతం మేలు చేస్తున్నాడు.

## వీసా సంస్కరణలతో విదేశీ విద్యార్థులు తగ్గారు.. యూకేపై ప్రతికూల ప్రభావం




**లండన్-నవభూమి:**యూకేలో చేపట్టిన వీసా సంస్కరణలు ఆ దేశానికి వచ్చే వారిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా ఆ దేశానికి వచ్చే విదేశీ విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టినట్టు ఆఫీస్ ఫర్ నేషనల్ స్టాటిస్టిక్స్ (ఓఎన్ఎస్) తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీసాలు తగ్గడానికి ప్రధాన కారణం గతంలో లాగా యూకేలో స్థిరపడే అవకాశాలు విద్యార్థులకు తగ్గడమే అని ఇమిగ్రేషన్ నిపుణులు చెబుతున్నారు.
2024 నాటికి ముగిసే ఏడాదిలో 1.2 మిలియన్ల మంది యూకేకు వలస వచ్చారు. 2023 అక్టోబర్ నుంచి 2024 సెప్టెంబర్ వరకు విద్యార్థి వీసాల సంఖ్య 19 శాతం, డిపెండెంట్ల వీసాల సంఖ్యలో 69 శాతం తగ్గుదల నమోదైంది. ఈ ప్రభావం బ్రిటన్‌లోని యూనివర్సిటీలపై కూడా పడింది.

## దక్షిణ కొరియా అధ్యక్షుడికి పదవీ గండం

## జాతీయ అసెంబ్లీలో ఎదురు దెబ్బ



**సియోల్-నవభూమి:** దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌పై అభిశంసన తీర్మానాన్ని నేషనల్ అసెంబ్లీ 204-85 ఓట్లతో ఆమోదించింది. ఈ తీర్మానాన్ని కోర్టు 180 రోజుల్లోగా పరిశీలిస్తుంది. ఈలోగా ఆయనను పదవిలో కొనసాగించాలా? వద్దా? అనే అంశంపై న్యాయస్థానం ఆదేశాలు ఇస్తుంది.ఆయనను పదవి నుంచి తొలగించాలని ఆదేశిస్తే, 60 రోజుల్లోగా ఎన్నికలు జరగాలి. ఈ నేపథ్యంలో ఆయన అధికారాలను తగ్గించే అవకాశాలు కూడా ఉన్నట్లు మీడియా చెబుతున్నది. యూన్ సుక్ యోల్ ఇటీవల మార్షల్ లా విధించడంతో ఆయనపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.

## పెద్ద స్పీడ్ బ్రేకర్ పైనుంచి వెళ్లిన స్కూటర్.. తర్వాత ఏం జరిగిందంటే?

**డెహ్రాడూన్-నవభూమి:**వాహనాల వేగం నియంత్రణ కోసం రోడ్డుపై ఏర్పాటు చేసిన పెద్ద స్పీడ్ బ్రేకర్ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆ స్పీడ్ బ్రేకర్‌పై నుంచి వెళ్లిన వాహనాలు గాల్లో ఎగురుతున్నాయి. స్పీడ్‌గా వెళ్లిన ఒక స్కూటర్ ఎగిరిపడింది. దీంతో దానిని నడిపిన వ్యక్తి గాయపడ్డాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో ఈ సంఘటన జరిగింది. క్లాక్ టవర్ సమీపంలోని రోడ్డుపై భారీ సైజులో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేశారు. వాహన చోదకులను అప్రమత్తం చేసే సూచనలు కూడా లేవు. దీంతో వేగంగా వెళ్లే వాహనాలు గాల్లో ఎగురుతున్నాయి.కాగా, కొంచెం స్పీడ్‌తో వెళ్లిన ఒక స్కూటర్ ఊహించని విధంగా గాలిలోకి ఎగిరి పడింది. దీంతో స్కూటర్ నడిపిన వ్యక్తి గాయపడ్డాడు. గమనించిన స్థానికులు అతడికి సహాయం చేశారు. అయితే ఈ స్పీడ్ బ్రేకర్ కారణంగా ఏడు ప్రమాదాలు నమోదయ్యాయి. మూడేళ్ల చిన్నారితో సహా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు.మరోవైపు వాహనాల వేగం నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఈ స్పీడ్ బ్రేకర్ డిజైన్ లోపం కారణంగా పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ స్పీడ్ బ్రేకర్ పైనుంచి వెళ్లే వాహనాలు గాలిలోకి ఎగురుతున్నాయి. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తాయి.

# 350 సార్లు దాడి... మరో దేశంతో ఇజ్రాయెల్ యుద్ధం మొదలుపెట్టేసినట్లే..!



**ఇజ్రయెల్ -నవభూమి:**ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైన దేశాల్లో ఇజ్రయెల్ ఒకటి. ఇజ్రయెల్ పౌరులపై హమాస్ ఉగ్రవాదులు జరిపిన ఊచకోత అత్యంత భయానకంగా మారిన వేళ.. అంతక ముంచి కొన్ని వందల రెట్లు వినాశనం గాజా కేంద్రంగా సృష్టించింది ఇజ్రాయెల్! హమాస్ ఉగ్రవాదులు పశ్చాత్తప పడేస్థాయిలో విరుచుకుపడింది. ఇప్పటికే గాజా మొత్తం అల్లల్లాడిపోతోందని.. ఆ ప్రాంతం మొత్తం కూలిన భవనాలు, అవి మిగిల్చిన శిథిలాలు, వాటి కింద ఉన్న శరీర భాగాలు, చెల్లాచెదురుగా పడిఉన్న శవాలతో నిండిపోయిందని చెప్పిన అతిశయోక్తి కాదన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. ఇక హమాస్ సంస్థ తమ అధినేతనూ కోల్పోయింది. అయినప్పటికీ వారికి పశ్చాత్తాపం వచ్చినట్లు లేదు! %ూశ్రీంశీ =ముం% - బన్నీని టార్గెట్ చేయాల్సిన అవసరం రేవంత్ సర్కారుకు ఏల? ఇక అనంతరం హిజ్ బొల్లా ఉగ్రవాదులు, ఇరాన్ ఎంట్రీ తో తీవ్ర చర్చనీయాంశంగా మారిన పరిస్థితి. మరోపక్క ఇజ్రాయెల్ కు అన్ని విధాలుగానూ అగ్రరాజ్యం అమెరికా అండగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ మరోదేశంపై రివేంజ్ తీర్చుకునే పనికి పూనుకుంది. దీనిపై ఐక్యరాజ్య సమితి స్పందించింది. అవును... సిరియా రాజధాని డమాస్కస్, దాని శివారు ప్రాంతాలపై ఇజ్రాయెల్ దాడులను ఉధృతం చేసింది. ఆయా ప్రాంతాల్లో క్షిపణులు ఉన్నట్లు సిరియా సైనిక వర్గాలు వెల్లడించగా.. పర్వాతాల దిగువన ఏర్పాటు చేసిన బంకర్లలోని రాకెట్లను, ఆయుధ సామాగ్రిని ఇజ్రాయెల్ సైన్యం (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ - ఐడీఎఫ్) ధ్వంసం చేసిందని అంటున్నారు. తెలుగు విద్యార్థిని మృతి! ఈ మేరకు బ్రిటన్ కేంద్రంగా పనిచేస్తున్న ఎస్.ఓ.హెచ్.ఆర్. స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ఆయుధ డిపోలను, బాలిస్టిక్ క్షిపణి లాంచర్లను కూడా ఐడీఎఫ్ బలగాలు నాశనం చేశాయని ఎస్.ఓ.హెచ్.ఆర్. వెల్లడించింది. ఇదే సమయంలో మిలటరీ శాస్త్ర సాంకేతిక విభాగాలకు చెందిన సామాగ్రిని కూడా నాశనం చేసినట్లు పేర్కొంది. కాగా.. గతంలో ఇజ్రాయెల్ పైకి సిరియా కెమికల్ ఆయుధాలను ప్రయోగించింది. ప్రస్తుతం ఆ దేశాన్ని విడిచి అధ్యక్షుడు అసద్ పారిపోయాడు. దీంతో... ఇదే సరైన సమయమని భావించిన ఇజ్రాయెల్.. తమకు నష్టం కలిగించేలా ఉన్న సిరియా యుద్ధ సామాగ్రిని, మిలటరీ వ్యవస్థను సమూలంగా నాశనం చేసే పనికి పూనుకుందని అంటున్నారు. పైగా... ఈ విషయంలో సైన్యానికి ఇజ్రాయెల్ ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందని అంటున్నారు. అవసరమైతే అక్కడ కొన్నాళ్ల పాటు ఉండేలా ఏర్పాట్లు చేసుకుని.. పని పూర్తి చేసి రావాలని ఆదేశించినట్లు చెబుతున్నారు. మరోపక్క సిరియా స్థావరాలే లక్ష్యంగా ఇప్పటికే 350 సార్లు దాడి చేసినట్లు ఐడీఎఫ్ ధృవీకరించింది.

## భయపెడుతున్న బాబా వంగ... బలపరుస్తున్న ట్రంప్ వాగ్ధానం!



**న్యూఢిల్లీ-నవభూమి:** మరికొన్ని రోజుల్లో 2024 ఏడాది ముగిసి 2025లోకి అడుగుపెట్టబోతుంది ప్రపంచం. దీంతో... నూతన సంవత్సర వేడుకలకు సిద్ధమవు తున్నారు చాలా మంది ప్రజానికం. ఇప్పటికే వాటికి సంబంధించిన ఏర్పాట్లు మొదలయ్యాయని ఒకరంటే.. పూర్తయ్యాయని ఇంకొకరు అంటున్నారు. ఈ నేపథ్యంలో బాబా వంగ జోస్యం ప్రపంచాన్ని భయపెడుతుందనే చర్చ తెరపైకి వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన వాంజెలియా పాండేవా గుష్టెరోవా అనే బల్గేరియా అంధ ఆధ్యాత్మికవేత్త బాబా వంగ గురించి దాదాపు చాలా మందికి తెలిసిందే. ఆమె చెప్పే జోస్యాలు చాలా వరకూ నిజమయ్యాయని అంటారు. ఈ నేపథ్యంలో.. 2025 ఏడాదికి సంబంధించిన ఆమె జోస్యాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఇందులో భాగంగా... అంతర్జాతీయంగా అశాంతి.. విధ్వంసాలకు మూలాలయ్యే అంచనాలు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో... పశ్చిమ దేశాల్లో యుద్ధం పుడుతుంద్ని, పెను విధ్వంసం జర్గుతుందని బాబా వంగా అంచనా వేశారు. సిరియా పతనం ముగుసిన వెంటనే పశ్చిమ, తూర్పు దేశాల మధ్య భారీ యుద్ధం ఉండొచ్చుని అన్నారు. ఇక.. ఈ యుద్ధం వసతం కాలంలో ఆరంభమవుతుందని.. మూడవ ప్రపంచ యుద్ధం ఉంటుందని చెప్పడం గమనార్హం. ఇదే సమయంలో.. తూర్పులో మొదలయ్యే యుద్ధం పశ్చిమాన్ని నాశనం చేస్తుందని బాబా వంగ చెప్పినట్లు డైలీ స్టార్ కథనం పేర్కొంది. ఇదే సమయంలో.. సిరియా విజేత కాళ్ల మీద పడుతుందని వెల్లడించారు! ఇప్పటికే సిరియా అధ్యక్షుడు అసద్ దేశం విడిచి పారిపోవడంతో.. ఆ దేశం ఇప్పుడు తిరుగుబాటు దారుల చేతుల్లోకి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో.. గతంలో తమపై చేసిన దాడిని ప్రతీకారం తీర్చుకోవడానికి ఇదే అనుకూల సమయం అని భావించిన ఇజ్రాయెల్ దళాలు.. సిరియాపై విరుచుకుపడుతున్నాయి. మరొపక్క... 2025లో గ్రహాంతర వాసులతో మానవులకు కాంటాక్ట్ ఏర్పడవచ్చని బాబా వంగ అంచనా వేశారు. అయితే.. ఈ పరిణామం ప్రపంచ సంక్షోభానికి లేదా అంతానికి దారి తీయొచ్చని ఆమె హెచ్చరించారు. కాగా... గ్రహాంతర వాసులకు సంబంధించిన అన్ని ఫైల్స్ ను విడుదల చేస్తానంటూ ట్రంప్ ఇటీవల వాగ్ధానం చేసిన సంగతి తెలిసిందే. ఇలా ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, తర్వాత జరగబోయే పరిణామాలకు సంబంధించిన వాగ్ధానాలు వెరసి.. బాబా వంగ జోస్యానికి ప్రాధన్యత ఏర్పడిందనే చర్చ తెరపైకి వచ్చింది.

# సింహానికి ఆహారంగా ఖైదీలు..



**సిరియా -నవభూమి:**ఈ ప్రపంచంలో బయటకు కనిపిస్తూ కొంతమంది అధ్యక్షులైన నియంతలు ఉంటే... వారి ప్రయాణం పతనం అంచుకు చేరే వరకూ బయట ప్రపంచానికి కనిపించని రాక్షసులైన పాలకులు మరికొందరు! ఈ సమయంలో ఈ జాబితాలో ప్రధానంగా ఇప్పుడు చర్చకు వచ్చిన పేరు.. దేశం విడిచి పారిపోయిన సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్! దేశం విడిచి పారిపోయిన సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ పాలనలో కొనసాగిన పైశాచిక చర్యలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలో... ప్రభుత్వ వ్యతిరేకులకు ప్రత్యక్ష నరకం చూపిస్తూ.. ఒక్కసారి లోపలికి వెళ్తే ఇక బయటకు వచ్చే అవకాశం లేకుండా చేసే సైద్నాయ మిలటరీ జైలు వ్యవహారం ఇప్పటికే తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే.ఇలా అసద్ తన నియంతృత్వ పాలనలో రాక్షసంగా వ్యవహరిస్తుంటే.. తామేమైనా తక్కువ తిన్నామా అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇందులో భాగంగా... అసద్ పాలనలోని అసద్ టైగర్స్ ఫోర్స్ ఇంటెలిజెన్స్ అధికారి తలాక్ దక్కాక్ వికృత ప్రవర్తన ఇప్పుడు తెరపైకి వచ్చింది. అతడు ఖైదీలను సింహానికి ఆహారంగా వేసేవాడట. అవును... తనకు ఎదురు తిరిగిన ఖైదీలను తీసుకెళ్లి తన పెంపుడు సింహానికి ఆహారంగా వేసేవాడట తలాల్ దక్కాక్. తాజాగా సిరియా తిరుగుబాటు దారుల చేతుల్లోకి వచ్చిన నేపథ్యంలో.. తలాల్ దక్కాక్ ను హామా పట్టణంలో బహిరంగంగా ఉరితీసినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం తెలియాల్సి ఉంది! కాగా... సుమారు 1500 మంది తలాల్ దక్కాల్ ఆధీనంలో పనిచేసేవారని.. వీరిని అడ్డుపెట్టుకొని ఇతడు కీలకంగా ఎదిగాడని అంటున్నారు. ఈ సమయంలో అసద్ అండదండలు తలాల్ కు పుష్కలంగా ఉండేవని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే 2005లో జూ నుంచి ఓ సింహాన్ని తీసుకొచ్చి.. తనకు ఎదురు తిరిగినవారిని దానికి ఆహారం వేసేవాడని అంటున్నారు. అయితే ఇటీవల సిరియా తిరుగుబాటు దారుల చేతుల్లోకి వచ్చిన నేపథ్యంలో.. తలాల్ దక్కాక్ ను హామా పట్టణంలో బహిరంగంగా ఉరితీసినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో.. హామా నగరవాసులు దీపావళి తరహాలో సంబరాలు చేసుకుంటున్నారని అంటున్నారు.

# ధనవంతుల పళ్లూడగొట్టేలా 'పన్ను'..



**న్యూఢిల్లీ-నవభూమి:**సరిగ్గా ఈ ఏడాది లోక్ సభ ఎన్నికల సమయంలో తెరపైకి వచ్చింది 'సూపర్ రిచ్ ట్యాక్స్'. దీంతో పెద్దఎత్తున కలకలం రేపింది. అధిక సంపన్నుల ఆదాయం మీద పన్ను విధించడమే సూపర్ రిచ్ ట్యాక్స్. అయితే, కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ పిట్రోడా ఎన్నికల సమయంలో చేసిన ఈ ప్రతిపాదన పెను దుమారం రేపింది. చివరకు బీజేపీ దీనిని తమ ప్రచారంలోనూ వాడుకుంది. కాగా, మళ్లీ ఇప్పుడు భారత్‌లో అత్యధిక ఆదాయ అసమానతలు ఉన్నాయని.. అందకని సంపన్నులపై అధికంగా పన్నులు విధించాలని ఓ ఆర్థికవేత్త సూచించారు. ఢిల్లీకి చెందిన రీసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కంట్రీస్ (ఆర్ఐఎస్), ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నిర్వహించిన ఫ్రెంచ్ ఆర్థికవేత్త థామస్ పికెట్టీ పాల్గొన్నారు. ఈయన 'క్యాపిటల్ ఇన్ 21వ సెంచరీ' పుస్తక రచయిత కూడా. ఈ సందర్భంగా భారత ఆర్థిక వ్యవస్థపై పికెట్టి మాట్లాడారు. సూపర్ రిచ్ వీరే.. రూ.10 కోట్లు (1.18 మిలియన్) కంటే ఎక్కువ ఆస్తులు కలిగిన వ్యక్తులపై రెండు శాతం సంపద పన్ను విధించాలని పికెట్టీ సూచించారు. దీంతో భారత్ స్థూల దేశీయోత్పత్తిలో 2.73 శాతం విలువైన వార్షిక ఆదాయం పెరుగుతుందని అన్నారు. విలువైన ఆస్తిపై 33 శాతం వారసత్వ పన్ను విధించవచ్చని కూడా పికెట్టి పేర్కొన్నారు. కాగా, ప్రజల మధ్య అత్యధిక స్థాయిలో ఆదాయ అసమానతలను నివారించాలంటే సూపర్ రిచ్ వ్యక్తులపై అధికంగా పన్నులు విధించాలని పికెట్టీ సూచించారు. రూ.10 కోట్లకు మించి ఆదాయం కలిగిన సంపన్నులపై పన్ను విధిస్తే భారత్ వార్షిక ఆదాయం 2.73 శాతం పెరుగుతుందని అంచనా వేశారు. పన్ను విధించడంలో సహకరించడానికి 20 ప్రధాన ఆర్థిక వ్యవస్థల సమూహానికి చెందిన ఆర్థిక మంత్రులు జూలైలో చేసిన ప్రతిజ్ఞను అనుసరించాలని భారత్ కు పిలుపునిచ్చారు. ఒక శాతం అగ్రశ్రేణి సంపన్న భారతీయుల జాతీయాదాయ నిష్పత్తి అమెరికా, బ్రెజిల్‌లోని వారి ప్రత్యర్థులను మించిన సంగతిని పికెట్టీ ప్రస్తావించారు. 2022-23 జనాభాలో అత్యంత ధనవంతులైన ఒక శాతం మంది దేశానికి చెందిన మొత్తం సంపదలో 40.1 శాతాన్ని కలిగి ఉన్న సంగతి గుర్తుచేశారు. ఫోర్బ్స్ జాబితా భారత్ లో 100 మంది అత్యంత ధనవంతుల మొత్తం సంపద ట్రిలియన్ డాలర్లు దాటినట్లుగా వెల్లడించింది. దేశంలో అపర కుబేరుల సంపద 1.1 ట్రిలియన్ డాలర్లు ఉందని పేర్కొంది. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ 119.5 బిలియన్ డాలర్లతో, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ 116 బిలియన్ డాలర్ల సంపదతో ఒకటీ, రెండుస్థానాల్లో ఉన్నట్లు వివరించింది.

## భార్యతో కలిసి ఆప్‌లో చేరిన బీజేపీ నేత రమేష్ పెహల్వాన్

**న్యూఢిల్లీ-నవభూమి:** బీజేపీ నేత రమేష్ పెహల్వాన్ తన భార్య కుసుమలతతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో ఆదివారం చేరారు. ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకుని సభ్యత్వం తీసుకున్నారు. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నేతలు ఆప్‌లో చేరారు. 2025 ఫిబ్రవరిలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు పోటీలో ఉన్నారు.కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం నాలుగో జాబితాను ఆప్ ఆదివారం విడుదల చేసింది. తుది జాబితాలో 38 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూఢిల్లీ సీటు నుంచి అలాగే కల్కాజీ నుంచి సీఎం అతిషి పోటీ చేయనున్నారు. తుది జాబితా ప్రకటనతో ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది.మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు.

## డ్యామును నిర్మించే ఎలుకలు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇదిగో ఇక్కడ కనిపిస్తుందే ఆ డ్యామ్ కట్టేసరికి తలప్రాణం తోకకి వచ్చిందనుకోఅన్నది తోకను నిమురుకుంటూ ఓ పెద్ద ఎలుక. ముఖ్యంగా పిల్లర్ల కోసం ఆ పెద్ద దుంగలు నరికే సరికి.. సారీ కొరికే సరికి దుంప తెగిందనుకో అంది మరో మధ్య వయసు నారింజ పండ్ల ఎలుక. ఏదేమైనా అందరం కట్టగట్టుకొని ఆనకట్ట కట్టడం భలే ఆనందం అబ్బా%ొా% ఇంక మన ఇండ్లకు ఏ కాలమైనా సమస్యే లేదు అంది ఓ చిట్టి ఎలుక.
ఇదేం కార్టూన్ సినిమా కథ కాదండీ. నిజంగానే ఈ ఎలుకలు సమష్టిగా పనిచేసి నదుల దగ్గర డ్యామ్‌లు కడతాయి. జీవావరణ ఇంజినీర్లుగా వీటికి పేరుంది. ఇంతకీ ఇవి ఎందుకిలా చేస్తాయి%ొా



ఇక్కడి చిత్రాల్లో కనిపిస్తున్న ఎలుకలను బీవర్‌లుగా పిలుస్తారు. అమెరికాతో పాటు, యురేషియా ప్రాంతంలో అంటే ఉత్తరార్ధగోళంలో ఎక్కువగా నివసించే వీటి నైపుణ్యాలు అచ్చెరువొందిస్తాయి. పారే నదులు, నదీ పాయలు, సెలయేళ్లలో ఇవి నివసిస్తాయి.
డోమ్‌ల ఆకృతిలో ఉండే వీటి ఇండ్లను నిర్మించుకోవడం కోసం తామే ఆ ధారలో ఓ చోట మడుగులను ఏర్పాటు చేసుకొంటాయి. అందుకోసం నదీ ప్రవాహ వేగాన్ని తగ్గించేందుకు ముందుగా నీటి ప్రవాహం అంచున ఉన్న పెద్దచెట్లను తన బలమైన నారింజ రంగు పండ్లతో కొరికి నేల కూలుస్తాయి.
ఇవి తమ పళ్లతో 148 అడుగుల ఎత్తు, 45 అంగుళాల చుట్టుకొలత కలిగిన పెద్ద చెట్లను సైతం పడేసినట్టు రికార్డులున్నాయి. వీటి పళ్లలో ఇనుము ఎక్కువగా ఉండటం వల్ల వీటికా రంగు వస్తుందట. ఆ తర్వాత అన్నీ కలిసి ఆ దుంగలను నీటి ప్రవాహం వైపు నెట్టుకొస్తాయి.
దుంగలు నిలబడటానికి తమ రెండు చేతులతో గుండ్రాళ్లు, మట్టిని పోగుచేసి ఒక దగ్గరికి తెస్తాయి. అవన్నీ కుదురుకుని నీటి ప్రవాహం నెమ్మదించాక చెట్ల కొమ్మలు, గులక రాళ్లు, ఇసుక, పుల్లలు, గడ్డి ఇలా అన్నింటినీ వేస్తూ ఒక ఆనకట్టను నిర్మిస్తాయి. దీంతో ఆ భాగం ఇండ్లు కట్టుకోవడానికి అనుకూలంగా మారుతుంది.
ఇందులో పుల్లలు, రాళ్లూ ఏరుకొచ్చి బోర్లించిన గూడులా తమ ఇండ్లను కట్టుకుంటాయి. తినడానికి, ఉండటానికి, చలికాలం ఆహారం నిల్వ చేసుకునేందుకు వీలుగా విడివిడి భాగాలుగా నిర్మించుకుంటాయి.
వీటి ద్వారాలు మాత్రం నీటిలోపలి నుంచి వెళ్లగలిగేలా మాత్రమే ఉంటాయి. అంటే నేల మీది వీటి శత్రువుల నుంచి తప్పించుకోవడానికన్నమాట. ఇక, ఇలా ఆనకట్ట కట్టి నీటి కొలను ఏర్పరచుకోవడం వల్ల నీటి మట్టం నియంత్రణలో ఉంటుంది. దాంతో గడ్డకట్టే చలిలోనూ అడుగున నీరు ఉండి వీటి రాకపోకలకు ఇబ్బంది ఉండదు. ఇవి ఇలా ఆనకట్ట కట్టడం వల్ల ఆ ప్రాంతంలో చేపలు, కప్పలు, పురుగులతో చక్కటి జీవావరణ వ్యవస్థ కూడా ఏర్పడుతుందట. చలికాలం ముందు డ్యామ్ మెయింటెనెన్స్ పనులను చేసుకుంటాయట బీవర్లు. ప్రకృతిలో ఎన్ని వింతలో కదూ!



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
8 | హైదరాబాద్
సోమవారం
16 । డిసెంబర్ । 2024

# ఒక్కటైన శ్రీ సింహా-రాగ మాగంటి.. డెస్టినేషన్ వెడ్డింగ్ ఎక్కడో తెలుసా..?



మత్తు వదరలా సినిమాతో హీరోగా ఎంట్రీ ఇంట్రీ ఇచ్చాడు లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి రెండో కుమారుడు శ్రీసింహా కోడూరి ఈ యువ నటుడు డిఫరెంట్ పాత్రలతో ప్రొఫెషనల్‌గా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్నాడు. కాగా శ్రీసింహా వ్యక్తిగత జీవితంలో కీలక ముందడుగు వేశాడు.శ్రీసింహా ప్రముఖ సీనియర్ నటుడు మురళీ మోహన్ మనవరాలు రాగ మాగంటితో వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. వీరిది డెస్టినేషన్ వెడ్డింగ్ కాగా.. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో డిసెంబర్ 14న రాత్రి పెళ్లివేడుక గ్రాండ్‌గా జరిగింది. వెడ్డింగ్‌కు స్నేహితులు, కుటుంబసభ్యులు, ఇండస్ట్రీ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.యమదొంగ, మర్యాద రామన్న సినిమాలతో చైల్డ్ ఆర్టిస్టుగా కెరీర్ మొదలుపెట్టిన శ్రీసింహా.. ఆ తర్వాత సోలో హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నంలో ఉన్నాడు. చివరగా ఈ ఏడాది మత్తువదలరా 2తో మరోసారి హిట్టందుకున్నాడు. కొత్త సినిమా ప్రకటించాల్సి ఉంది. వెడ్డింగ్‌కు ముందు స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. పెళ్లి ఫొటోలు బయటకు రావాల్సి ఉంది.





రష్మిక

# పుష్పలాంటి వాళ్ళు బయట ఉంటారు : రష్మిక

అల్లు అర్జున్, రష్మిక మందన్న నటించిన పుష్ప 2 సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పటికే సినిమా రూ.1100 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన విషయం తెల్సిందే. బాక్సాఫీస్ వద్ద రికార్డ్ స్థాయి ఓపెనింగ్స్‌ను రాబట్టిన సినిమాగా పుష్ప 2 నిలిచింది. లాంగ్ రన్‌లో ఆర్ఆర్ఆర్, బాహుబలి రికార్డులను పుష్ప 2 బ్రేక్ చేయాల్సి ఉంది. ఈ వీకెండ్‌లో పుష్ప 2 కి నమోదు అవుతున్న వసూళ్లపై అందరి దృష్టి ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా పుష్ప 2 సినిమా సాధించిన వసూళ్లు ప్రస్తుతం చర్చనీయాంశంగా ఉన్నాయి. ఈ సమయంలో హీరోయిన్ రష్మిక మందన్న ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆ ఇంటర్వ్యూలో రష్మిక మందన్న మాట్లాడుతూ... హీరోను దృష్టిలో పెట్టుకుని కథ రాస్తే అతడి పాత్రకు ఎక్కువ ప్రాముఖ్యత దక్కుతుంది, హీరోయిన్ కోసం కథ రాస్తే హీరోయిన్ పాత్రకు ఎక్కువ ప్రాముఖ్యత ఉంటుంది. పాత్రల స్వభావం అనేది కథను బట్టి ఉంటుంది. మనుషులు అందరిలోనూ మంచి, చెడు ఉంటాయి. ఆయా సమయాల్లో, సందర్భాల్లో మంచి, చెడు బయటకు వస్తూ ఉంటుంది. ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యత్యాసం అనేది వారి ఈగోలు ప్రదర్శించే దాన్ని బట్టి ఉంటుంది. అంతే తప్ప ప్రత్యేకంగా మంచి, చెడు అంటూ ఉండరు అంటూ రష్మిక చెప్పుకొచ్చింది. శనివారం కుమ్మేసింది పుష్ప సినిమాలో పుష్ప రాజ్ పాత్ర స్వభావాన్ని కాకుండా కుటుంబం కోసం అతడు చేసిన మంచిని చూస్తే బాగుంటుంది. కుటుంబం కోసం ఎంత దూరం అయినా వెళ్లేందుకు కొందరు సిద్ధంగా ఉంటారు. అలాంటి వారు నిజ జీవితంలోనూ ఉంటారు. అలాంటి వారిని ప్రేరణగా తీసుకుని పుష్ప సినిమాను రూపొందించారు అన్నట్లుగా రష్మిక మందన్న చెప్పుకొచ్చారు. తన అనుకున్న వారి కోసం ఏం చేసేందుకు అయినా సిద్ధపడే వ్యక్తిగా పుష్పరాజ్‌ను చూపించారు. నిజ జీవితంలో మరో పద్దతిలో అయినా తన కుటుంబం కోసం చాలా దూరం వెళ్లి ఎంతటి వారిని అయినా ఎదిరించేందుకు సిద్ధంగా ఉండే వారు ఉన్నారు అంది. ౨ పుష్ప 2 సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో మరో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న రష్మిక మందన్న త్వరలో గర్ల్ ఫ్రెండ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇటీవల విజయ్ దేవరకొండ చేతుల మీదుగా ఆ సినిమా టీజర్ విడుదల అయ్యింది. ఆ టీజర్ కోసం విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్ సైతం ఇవ్వడం జరిగింది. సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించారు. రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించిన ఈ లేడీ ఓరియంటెడ్ సినిమాను వచ్చే ఏడాది ఆరంభంలోనే విడుదల చేసే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో ఆ సినిమాను విడుదల చేయాలని భావిస్తున్నారు.

# విడుదల తేదీ ప్రకటించిన అనుష్క ‘ఘాటి’.. రిలీజ్ ఎప్పుడంటే.?



అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలా వుంటే తాజాగా మూవీ నుంచి విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ మూవీని సమ్మర్ కానుకగా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా స్పెషల్ వీడియోను వదిలింది. ఈ సినిమాలో అనుష్క ట్రైబల్ అమ్మాయి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది.

భారతదేశంలోని కొండ లోయలలో నివసించే జీవితాల ఆధారంగా ఈ సినిమా రానుంది. ఇందులో అనుష్క ఒక బాధితురాలి నుంచి క్రిమినల్‌గా, అనంతరం లెజెండ్‌గా ఎలా మారింది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే అంటూ మేకర్స్ తెలిపారు. ఇక కొండపోలం వంటి భారీ డిజాస్టర్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది. ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

# నయనతార గురించిన బ్రహ్మరహస్యం?



అగ్ర కథానాయిక నయనతార గురించి ఒక బ్రహ్మరహస్యం తెలిసింది. నయన్ పుట్టి పెరిగింది ఓ మలయాళ కుటుంబంలో అయినా కానీ, తాను మలయాళం పూర్తిగా అర్థం చేసుకోలేదు. తనకు తమిళం వచ్చినంతగా మరో భాష కూడా రాదు. తనకు ఉన్న భాష సమస్య కారణంగా ఓసారి సెట్లో చాలా ఇబ్బంది పడింది. ఓవైపు సీన్ చేస్తుంటే, సరిగా రావడం లేదు. తనకు దర్శకుడు మాట్లాడుతున్న మలయాళ భాష అస్సలు అర్థం కావడం లేదు. ఆమెకు భాష బాగా తెలియదు కాబట్టి నిజమైన భావోద్వేగాలను సృష్టించలేకపోయింది. ఓవైపు ఇంకా పర్ఫెక్షన్ కావాలని దర్శకుడు, హీరో మోహన్ లాల్ అడుగుతూనే ఉన్నారు. కానీ ఎందుకనో ఆ సీన్ చేయలేకపోయింది. తీవ్ర ఒత్తిడికి గురైంది. చివరకు అదుపుతప్పి మోహన్‌లాల్‌పై విరుచుకుపడింది.. భాష అర్థం కానప్పుడు దానిని ఎక్స్ ప్రెషన్ లో ఎలా చూపించాలి? అంటూ ఎదురు ప్రశ్నించింది. చివరకు తన ముఖంలో నిరాశకు మోహన్‌లాల్ సహా ఇతరులు నవ్వుకున్నారు. ఆ సమయంలో నయనతార చాలా భయపడ్డానని తెలిపింది. చివరకు రెస్ట్ తీస్కో అమ్మా అని దర్శకుడు ప్యాకప్ చెప్పారట. నిజానికి నయనతార బెంగుళూరులో స్థిరపడిన ఒక సాధారణ మలయాళం మాట్లాడే ఇంట్లో మలయాళీ తల్లిదండ్రులకు జన్మించింది. నయన్ నస్రానీ క్రిస్టియన్‌గా పెరిగారు. 7 ఆగస్టు 2011న చెన్నైలోని ఆర్యసమాజ్ ఆలయంలో నయనతార హిందూమతాన్ని స్వీకరించారు. ఆ తర్వాత తనకు హిందూ మతంలోకి మారినట్లు సర్టిఫికెట్ జారీ అయింది. ఆమె స్టేజ్ పేరు, నయనతార అధికారిక పేరుగా మారింది.దర్శకుడు విఘ్నేష్ శివన్‌తో నయన్ 2015లో నానుమ్ రౌడీ ధాన్‌లో కలిసి పనిచేసినప్పటి నుండి రిలేషన్‌షిప్‌లో ఉన్నారు. ఈ జంట 9 జూన్ 2022న మహాబలిపురంలో వివాహం చేసుకున్నారు. కొద్దిమంది కుటుంబ సభ్యులు, స్నేహితులు మాత్రమే హాజరయ్యారు. అక్టోబరు 2022లో ఈ జంట సరోగసీ ద్వారా ఉయిర్ – ఉలగం అనే కవల పిల్లలు పుట్టినట్లు ప్రకటించారు. వారి కవల అబ్బాయిల పూర్తి పేరు ఉయిర్ రుద్రోనీల్ ఎన్ శివన్ – ఉలాగ్ దైవిక్

# పుష్ప 1 కన్నా పుష్ప-2 లాభాలు తక్కువేనా..?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కిన పుష్ప 2: ది రూల్ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో కొత్త రికార్డులు క్రియేట్ చేస్తూ అదరగొడుతోంది. ఆరు రోజుల్లోనే రూ.1000 కోట్లకుపైగా గ్రాస్ వసూళ్లు రాబట్టి దూసుకుపోతోంది. ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబోలో వచ్చిన కల్కి 2898 ఏడీ మూవీ రికార్డును బ్రేక్ చేసి అలరిస్తోంది. 2024లో భారతీయ చిత్ర పరిశ్రమలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచిన పుష్ప-2.. రిలీజ్ అయిన అన్ని సెంటర్స్ లో రాణిస్తోంది. ముఖ్యంగా నార్త్ లో నెవ్వర్ బిఫోర్ అనేలా దూసుకుపోతోంది. త్వరలో ఓ క్రేజీ రికార్డును బద్దలు కొట్టనుంది. ఇప్పటి వరకు నార్త్ లో బాహుబలి-2 రూ.511 కోట్ల వసూళు రాబట్టగా.. పుష్ప-2ను ఆ రికార్డును ఆదివారం బ్రేక్ చేయనుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. శనివారం కుమ్మేసింది అయితే పుష్ప ఫస్ట్ పార్ట్ కూడా నార్త్ లో వేరే లెవెల్ హిట్ అయిన విషయం తెలిసిందే. మేకర్స్ కు లాభాల పంట పండించింది. 2021లో రిలీజ్ అయిన ఫస్ట్ పార్ట్ హిందీ వెర్షన్ కోసం అప్పట్లో మేకర్స్ రూ.20 కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. హిందీ ప్రియులను ఓ రేంజ్ లో అలరించిన పుష్ప-1.. రూ.106 కోట్లను వసూలు చేసింది. అంటే రూ.86 కోట్ల లాభాలను తెచ్చిపెట్టింది. అంటే ఖర్చు తక్కువగానే పెట్టినా.. లాభాలు ఓ రేంజ్ లో వచ్చాయని చెప్పాలి. దాదాపు 430 శాతం ప్రాఫిట్స్ ను మేకర్స్ కు అందించింది పుష్ప-1. అదే సమయంలో ఇప్పుడు నార్త్ లో పుష్ప సీక్వెల్ వసూళ్ల గురించి అంతా మాట్లాడుకుంటున్నారు. సీక్వెల్ హిందీ వెర్షన్ కోసం మేకర్స్ దాదాపు రూ.200 కోట్లను ఖర్చు పెట్టారని టాక్ వినిపిస్తోంది. ఇప్పటి వరకు హిందీ బెల్ట్ లో రూ.250 కోట్లకుపైగా రాబట్టింది పుష్ప 2. ఉచిత ఎమర్జెన్సీ సేవలు ప్రస్తుతానికి లాభాల శాతం 120%గా ఉందనే చెప్పాలి. ఇది చాలా పెద్ద విషయమే. కానీ ఫస్ట్ పార్ట్ కన్నా మాత్రం లాభాల శాతం తగ్గింది. పార్ట్-1లాగా లాభాలు రావాలంటే బాక్సాఫీస్ వద్ద రూ.1060 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. ప్రస్తుతం మంచి రెస్పాన్స్ వస్తున్నా.. కేవలం హిందీలో రూ.1000 కోట్ల మార్క్ ను పుష్ప-2 టచ్ చేయడం కష్టమే. మరి చివరకు ఎంతటి వసూళ్లు సాధిస్తుందో వేచి చూడాలి. ఇక సినిమా విషయానికొస్తే.. భారీ బడ్జెట్ తో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై రవిశంకర్, నవీన్ నిర్మించారు. అల్లు అర్జున్ సరసన నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటించారు. యంగ్ హీరోయిన్ శ్రీలీల ఐటెం సాంగ్ లో మెరిశారు. ఫహాద్ ఫాజిల్, జగపతి బాబు, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# ముగిసిన రెండో రోజు ఆట..



**న్యూఢిల్లీ- నవభూమి:**బోర్డర్ - గవస్కర్ ట్రోఫీలో భాగంగా.. బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న ఆస్ట్రేలియా, భారత జట్ల మధ్య మూడో టెస్టు రెండో రోజు ఆట ముగిసింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 101 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 405 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో అలెక్స్ కారీ 45, మిచెల్ స్టార్క్ 07 ఉన్నారు. భారత్ బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 5 వికెట్లు తీయగా.. నితీశ్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్ చెరో వికెట్ తీశారు. ఆస్ట్రేలియా బ్యాటర్‌లలో ట్రావిస్ హెడ్ (152), స్టీవ్ స్మిత్ (101) సెంచరీలతో రాణించారు.

# పాట్ కమిన్స్ ఔట్.. 385 పరుగుల వద్ద ఏడో వికెట్‌ను కోల్పోయిన ఆసీస్



**న్యూఢిల్లీ- నవభూమి:** బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న ఆస్ట్రేలియా, భారత జట్ల మధ్య మూడో టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 385 పరుగుల వద్ద ఏడో వికెట్‌ను కోల్పోయింది. ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ 33 బంతుల్లో 23 పరుగులు చేసి మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో కీపర్ రిషభ్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. ప్రస్తుతం ఆసీస్ 100 ఓవర్లకు 403 పరుగులు చేసింది. ప్రస్తుతం అలెక్స్ కారీ 45, మిచెల్ స్టార్క్ 05 క్రీజులో ఉన్నారు. అంతకుముందు శనివారం మొదలైన టెస్టు తొలి రోజు ఆటకు వరుణుడు ఆటంకం కల్గించాడు. టాస్ గెలిచిన టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్‌శర్మ మరో ఆలోచన లేకుండా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. మబ్బులు కమ్ముకున్న వాతావరణాన్ని అంచనా వేస్తూ ఆసీస్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. తేమతో కూడిన పిచ్‌పై టీమ్ఇండియా బౌలర్లను ఆసీస్ ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజ(19 నాటౌట్), నాథన్ మెక్‌స్వీని(4 నాటౌట్) చాకచక్యంగా ఎదుర్కొన్నారు. ముఖ్యంగా స్టార్ పేసర్ బుమ్రా స్పెల్‌ను జాగ్రత్తగా ఆడారు. ఏ మాత్రం తొందరపాటు కనబర్చకుండా క్రీజులో నిలదొక్కు కునేందుకు ప్రయత్నిం చారు.

# తెలంగాణ, రాజస్థాన్ పోరు డ్రా



**హైదరాబాద్-నవభూమి:** ప్రతిష్ఠాత్మక సంతోశ్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నీలో ఆతిథ్య తెలంగాణకు డ్రా ఎదురైంది. శనివారం స్థానిక శ్రీనిధి దక్కన్ ఎరీనాలో తెలంగాణ, రాజస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్ 1-1తో డ్రాగా ముగిసింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు చెరో గోల్ చేశాయి.అంతకుముందు జరిగిన మరో మ్యాచ్‌లో మణిపూర్ 1-0తో సర్వీసెస్‌పై గెలిచి బోణీ కొట్టింది. తెలంగాణ, రాజస్థాన్ మ్యాచ్‌ను సాట్స్ చైర్మన్ శివాసేనారెడ్డి అధికారికంగా ప్రారంభించారు. 57 ఏండ్ల తర్వాత సంతోశ్ ట్రోఫీకి తెలంగాణ ఆతిథ్యమిస్తున్నది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**